ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital

చవితి వేడుకల్లో అపశ్రుతి
డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి! 2

భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం 9

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 215 పేజీలు: 12 వెల: 6.50

# ప్రజలందరికి ఆరోగ్య బీమా



## ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యసేవలు

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం

**మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం**

**రాష్ట్రంలో కొత్తగా 10 వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం**

**గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీలకు గ్రీన్‌సిగ్నల్**

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలందరికి ఆరోగ్య బీమాను ఏపీ ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు ఏపీ మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో సుమారు 30 అంశాలకుపైగా ఎజెండాగా కేబినెట్ చర్చించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించే పలు బిల్లులు, చట్ట సవరణలకు ఆమోదం తెలపింది. ఈ క్రమంలోనే ఆయుష్మాన్ భారత్- ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యూన్సివరల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం. ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరక ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్రవేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికి హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. 2,493 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20లక్షల మంది ఇతర కుటుంబాలకు వర్తించేలా నూతన విధానాన్ని తీసుకుని వస్తున్నారు. ఇందుకు మంత్రివర్గ ఆమోదం తెలిపింది, ఆతిథ్య హోటళ్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై చర్చించింది, ఆ దిశలో కీలక నిర్ణయం తీసుకుంది. వాహన పన్ను చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీపై చర్చించి తీర్మానం చేసింది.. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో పలు సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ >>2

# 80 పోస్టుల భర్తీకి ఏపిపిఎస్సీ సన్నాహాలు

**నెలాఖరులోగా నోటిఫికేషన్లు జారీ**

**గ్రూప్1, 2 ఫలితాల జాప్యంపై స్పష్టత ఇచ్చిన ఎపిపిఎస్సీ**

**స్పోర్ట్స్ కోటా జాబితా అందకపోవడమే ఆలస్యానికి కారణమని వెల్లడి**

**7న అటవీ శాఖ ఉద్యోగాలకు స్క్రీనింగ్ టెస్ట్**

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ ఉద్యో గాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ శుభవార్త అందించింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 80 పోస్టుల భర్తీకి త్వరలోనే 20 నోటిఫికేషన్లు జారీ చేయ నున్నట్లు ప్రకటించింది. ఇదే సమయంలో వేలాది మంది అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రూప్1, గ్రూప్2 ఫలితాల జాప్యంపైనా స్పష్ట త ఇచ్చింది. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెలాఖరు నాటికి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నందున, ఈ ప్రకటనలన్నింటికీ కలిపి ఒకే ఉమ్మడి పరీక్ష నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు.


గ్రూప్1, గ్రూప్2 తుది ఫలితాల జాప్యంపై రాజాబాబు మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) నుంచి స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల తుది జాబితా ఇంకా అందకపోవడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆ జాబితా అందిన వెంటనే ఫలితాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా మినహా మిగిలిన ప్రక్రియ మొత్తం పూర్తయిందని >>2

**పురపాలక, పంచాయతిరాజ్ కమిషనర్లకు ఎస్ఇసి లేఖలు**




# 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలు మూడు నెలల ముందుగా 2026 జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని పంచాయితీరాజ్,పురపాలక శాఖల కమీషనర్లకు బుధవారం లేఖలు రాశారు. ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో...నగరపాలక,పురపాలక సంస్థలు,నగర పంచాయితీల్లో కార్పొరేటర్లు,కౌన్సిలర్ల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చితో ముగియనుంది. ఆలోగానే జనవరిలో ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ ప్రకారం ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు ఇలా ఉండవచ్చునంటున్నారు.2025 అక్టోబరు 15 లోగా వార్డుల పునర్విభజన,రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి.అక్టోబరు 16 నుంచి నవంబరు 15 లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేసి,ప్రచురించాలి.నవంబరు 1 నుంచి 15 లోగా ఎన్నికల >>2



# శ్రీశైలం నుంచి భారీగా లీకేజి

## 3,10 గేట్ల నుంచి దిగువకు వృధాగా పోతున్న నీరు

**హైదరాబాద్,సెప్టెంబరు4,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు కు చెందిన 3,10నంబరు గేట్లులీక్ కావడంతో దిగువకు వృధాగా నీరు పోతున్నది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న శ్రీశైలం డ్యామ్‌కు వర్షాకాలం ఆరంభంలో మరమ్మతులు చేశారు. గేట్లకు లక్షల రూపాయలు వ్యయంచేసి రబ్బరు సీళ్ళు బిగించారు. రెండునెలలుకూడా కాకముందే లీకేజి అరికట్టాల్సిన రబ్బరు సీళ్ళు విఫలమైనాయి. ఇంజనీర్ల పర్యవేక్షణ లేకవడంతో తూతూ మంత్రంగా ఆపరేషన్ అండ్ మేంటనెన్స్‌పనులు చేయడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైంది. శ్రీశైలం డ్యామ్ ఉనికి ప్రమాదంగా లీకేజి మారింది. ఈ సంవత్సరం శ్రీశైలం జలాశయం త్వరగా నిండింది. కానీ ఆ నీటిని నిలుపుకోలేని పరిస్థితి నెలకొంది.శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి ఈ ఏడాది జూన్ 1 నుంచి, సుంకేసుల నుంచి జులై 5 నుంచి వరద ప్రవాహం ప్రారంభమైంది. బుధవారం నాటికి 1133.57 టీంఎంసీల వరద నీరు వచ్చి చేరింది. 43 రోజుల పాటు శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తారు. వరద >>2

## నేడు విశాఖ, విజయవాడలో సిఎం పర్యటన

**విజయవాడ, సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం విశాఖ, విజయవాడల్లో పర్యటించనున్నారు. విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు క్యాంపు కార్యాల యం నుంచి హెలికాప్టర్ లో సీఎం విశాఖ బయల్దేరి వెళ్లనున్నారు. విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్ లో ఉదయం 10 గంటలకు జరిగే ఏసీఐఎం ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ జస్టిస్ లో భాగంగా ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఏడీఆర్) పై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి న్యాయ నిపుణులు పాల్గొంటారు. సమావేశం అనంతరం ఆయన అమరావతికి తిరిగి రానున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొననున్నారు. ఉత్తమ పని తీరు కనబరిచిన 175 మంది టీచర్లకు అవార్డులు ప్రదానం చేయనున్నారు.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

## మరణాలకు దారితీసిన అంశాల నమోదుకు చర్యలు

**రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడి**

**గ్రామంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితోపాటు అధికార యంత్రాంగం పర్యటన**



గురువారం మీడియాతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తదితరులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలలో 20 మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మితో కలసి గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను, పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ మీడియా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాఖల నుండి మెకానిజంను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇది ఒకే గ్రామంలో జరగడం వలన దినపత్రికలల్లో, టీవీ న్యూస్ ఛానెల్స్‌లో ప్రసారం అవుతున్నందున ఇందుకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణుల బృందాన్ని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, బృందం ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక ప్రకారం నిర్ణయానికి రావడం సాధ్యపడదని, మెలైడియోసిస్ అని, ఆల్కహాల్ అని చెపుతున్నారని, రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం కారణాలను విశ్లేషించడం జరుగుతుందన్నారు. త్రాగుడు అలవాటు ఉన్నవారు 9 మంది చనిపోయారని చెపుతున్నారని, కేవలం త్రాగుడు వలనే చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. గ్రామం గురించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రసారం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పరిస్తితి అదుపులోనే వుందని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదన్నారు. 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి బ్లడ్, యూరిన్‌శాంపిల్స్ తీసుకుని 45 పారామీటర్స్ క్రింద టెస్ట్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎవరికైనా జ్వరం వుంటే బ్లడ్ కల్చర్ చేస్తున్నామని, ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్ కి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. జ్వరం వున్నవారు మెడికల్ క్యాంపుకు వచ్చి రక్తనమూనాలు అందించాలని, రాలేని వారు తెలియజేస్తే వైద్య బృందం ఇంటికి వెళ్ళి రక్త సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్‌తో బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. కల్చర్ టెస్ట్‌రిపోర్ట్‌కు 72 గంటలు పడుతుందన్నారు. రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎటువంటి యాక్షన్ ప్లాన్ రూపొందించాలో నిర్ణయం తీసుకొని పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్రతి నెల సాధారణ డెత్‌రేట్ వుందన్నారు. జూలై, ఆగష్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయినందున అందుకు గలకారణాలను విశ్లేషించడం జరుగుతున్నదన్నారు. రెండు మూడు రోజులలో కారణాలు >>2

## 'సుప్రీం'లో పిన్నెల్లి సోదరులకు ఊరట

**విజయవాడ,సెప్టెంబరు4ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. టిడిపి నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే, గతంలో టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావు హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ(గురువారం) విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది.

## ఏడుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ జిఓఆర్‌టి నెంబరు 1628ను విడుదల చేసింది. గతరాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రోణంకి కూర్మనాథ్ ను సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సు డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. అదనపు బాధ్యతలు నిర్వహస్తున్న ఎన్ ప్రభాకర్‌రెడ్డిని ఆ బాధ్యతల నుంచి తప్పించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న వై మేఘస్వరూప్‌ను తూ.గో జిల్లా జాయింట్ కలెక్టరుగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న అధుతోష్ శ్రీవాస్తవను గుంటూరు జాయింట్ కలెక్టరుగా, సి యశ్వంత్ కుమార్‌రెడ్డిని పార్వతీపురం జాయింట్ కలెక్టరుగా నియమించారు. అక్కడ ఉన్న జెసి శోభికను పార్వతీపురం ఐటిడిఎ పిఒగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న శ్రీపూజను పాడేరు ఐటిడిఎ పిఒగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కెఆర్ కల్పశ్రీని సిసిఎల్ఎ లో విజిలెన్స్ జాయింట్ సెక్రటరీగా పోస్టింగ్ ఇచ్చారు. బచ్చు స్మరణ్‌రాజ్‌ను రంపచోడవరం ఐటిడిఎ పిఒగా పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ పనిచేస్తున్న కట్టా సింహాచలానికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.



ఢిల్లీ శివార్లలో యుమునా నది ఉధృతికి నీటమునిగిన కాలనీలు

# వరద వణుకులో ఉత్తరాది

**ఢిల్లీ, రాజస్థాన్, కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌లో భారీ వర్షాలు**

**ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్న యమున, సరయు**

**పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఉత్తరాది రాష్ట్రాలను జోరు వానలు వణికిస్తున్నాయి. దిల్లీ, జమ్మూకశ్మీర్, పంజాబ్‌లలో వరద ప్రభావం తీవ్రంగా ఉంది. దిల్లీలో యమునా నది ప్రమాద స్థాయి 205.33 మీటర్లు దాటి ప్రవహిస్తోంది. పాత రైల్వే వంతెన వద్ద యమునా నది ప్రవాహం 207 మీటర్లకు చేరుకుంది. దీనివల్ల నిగమ్‌బోధ్ ఘాట్, యమునా బజార్ ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. కాళిందికుంజ్‌లోని పలు ప్రాంతాలు, విశ్వకర్మ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వదరలు అతలాకుతలంచేస్తుండటంతో లోతట్టు ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఓల్డ్‌ఉస్మాన్‌పుర్, ఓల్డ్ గడీ మాండూ గ్రామాల్లోకి వరద చేరడంతో 2500 మందిని, వారి పెంపుడు జంతువులను సురక్షితప్రాంతాలకు తరలించారు.లోతట్టు ప్రాంతాలప్రజల్ని నాలుగు బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. మరో 18 బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యమునా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నోయిడా సెక్టార్ 167 సమీపంలోని ప్రాంతాలు జలమయమయ్యాయి. సరయూ నది కూడా ఉద్ధృతంగా ప్రవహిస్తుండగా పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అటు రాజస్థాన్‌లోనూ జోరు వానలు కురుస్తున్నాయి. జైపుర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. టోంక్ రోడ్ సమీపంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. పంజాబ్, హరియాణాల్లోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పడవల ద్వారా చేరవేస్తున్నారు. జిరాక్‌పుర్‌లో భారీ వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంజాబ్‌లో వరదల కారణంగా మృతుల సంఖ్య 30కి చేరింది. హరియాణాలోని ఘగ్గర్ నదిలో నీటిమట్టం భారీగాపెరిగింది. చండీగఢ్‌లో >>2



# జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్

**ప్రజలకు దీపావళి కానుక కూడా ఇస్తాం**

**చిన్నపిల్లల మిఠాయిలపైనా సుంకాలు వేసిన చరిత్ర కాంగ్రెస్‌దే!**

**విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జిఎస్టీలో తెచ్చిన తాజా సంస్కరణలపై స్పందించిన మోడీ విపక్షాలపై ధ్వజమెత్తారు. ప్రతి ఉత్పత్తి, వస్తువుపైనా కాంగ్రెస్ విపక్షాలు పన్నులువేసాయని, చిన్నపిల్లల వస్తువులు, చాక్లెట్లు మిఠాయిలను కూడా వదల్లేదని ఆయన ఆరోపించారు. నిత్యావసరాలు ఆహారం, వైద్యరంగంలోని మందులపైనా అత్యధిక పన్నులు వేసారని ఆరోపించారు. 2014లో తాను అధికారంలోకి రాకముందు కిచెన్‌లో వాడుకునే సామగ్రి, వ్యవసాయ ఉత్పత్తులు, మందులు, జీవితబీమా వంటి అన్నింటిపైనా పన్నులు ఎలాంటి మినహాయింపులేకుండా విధించారని ఆరోపించారు. టూత్‌పేస్ట్, సబ్బులు, హెయిరాయిల్‌లను 27శాతం పన్నులువేసారని, 18 నుంచి 28శాతం ఆహారం తినడానికి వాడే ప్లేట్లు, కప్‌ప్లేట్లు, స్పూన్లు, చివరకు పండ్లపొడిమీదకూడా 17శాతం పన్నువేసారన్నారు. ఇక చిన్నపిల్లలు తినుబండారాలపైనా కాంగ్రెస్ ప్రభుత్వం 21శాతం పన్నులువేసిందని దుయ్యబట్టారు. కోట్లాదిమంది ప్రజలు విభిన్న రంగాల నిపుణులు 17శాతానికి పన్ను తగ్గించాలనికోరారు. లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు స్వయం ఉపాధికి 16శాతం సుంకాలు వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇళ్లనిర్మాణమే కష్టంగా మారిందని, 29శాతం సిమెంట్‌పై పన్నులువేసారన్నారు. అలాగే >>2

కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 2

05-09pg2exHMNWJQEKBVT GNT_05-09pg2exHMNWJQEKBVT.qxd 9/5/2025 12:18 AM Page 1





అనంతనాగ్‌లో గురువారం నీట మునిగిన పలు కాలనీలు

## శ్రీశైలం నుంచి భారీగా లీకేజి

>> తగ్గడంతో గేట్లు మూసివేశారు. ప్రస్తుతం జలాశయంలో 883.20 అడుగులు, నీటినిల్వ 205.6627 టీఎంసీలుగా నమోదైంది. ఎగువ నుంచి( జూరాల, సుంకేసుల) 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది. విద్యుదుత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## 80 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సీ సన్నాహాలు

>> తెలిపారు. అలాగే గ్రూప్2కు సంబంధించి 1,634 మంది అభ్యర్థుల కంటిచూపు, 24 మంది వినికిడి సామర్థ్యానికి సంబంధించిన వైద్య నివేదికలు కూడా రావాల్సి ఉందని వివరించారు. ఫలితాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని అభ్యర్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక అటవీ శాఖ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి మాట్లాడుతూ.. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు ఈ నెల 7వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు రాజాబాబు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 287 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై వివరాలను జాగ్రత్తగా నింపాలని, వైట్‌నర్ వాడినా లేదా సమాధానాలు చెరిపివేసినా ఆ పత్రాలను పరిగణనలోకి తీసుకోబోమని హెచ్చరించారు. ప్రతి మూడు తప్పు సమాధానాలకు ఒక నెగటివ్ మార్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

>> అధికారుల నియామకం పూర్తి చేయాలి.నవంబరు 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు,ఈవీఎంలు సిద్ధం చేయడం,సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబరు 15 లోపు రిజర్వేషన్ల ఖరారు చేయాలి.డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి.2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి,అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

## నేడు మదగడ గిరిజన గ్రామానికి డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ మండలం, మదగడ గిరిజన గ్రామాన్ని సందర్శిస్తారు. మదగడ గ్రామస్తులు నిర్వహించుకునే ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం బలి పొరోబ్ లో పాల్గొంటారు. మదగడ గ్రామ పంచాయతీ పరిధిలో మాత్రమే 12 రోజులపాటు నిర్వహించే బలి పొరోబ్ ఉత్సవాలు గత నెల 25వ తేదీన ప్రారంభమయ్యాయి. అల్లూరి జిల్లాతోపాటు మన్యం జిల్లా, ఒడిశా రాష్ట్ర ఆదివాసీలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గిరిపుత్రుల ఆహ్వానం మేరకు చివరి రోజు ఉత్సవాలకు ప్రవన్ కళ్యాణ్ గారు హాజరవుతారు.

## మద్యం కుంభకోణంలో సజ్జల భార్గవ్‌రెడ్డి పాత్ర కీలకం!

### 12 కంపెనీల్లో సిట్ సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న భీమ్ స్పేసెస్ ఎల్‌ఎల్‌పీ సంస్థ చిరునామాకు వెళ్లి తనిఖీలు చేయగా అక్కడ ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట మరో కంపెనీ కూడా ఉన్నట్లు తేలింది. భీమ్ స్పేసెస్ ఎల్‌ఎల్‌పీలో సజ్జల భార్గవరెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చంద్రపతి ప్రద్యుమ్న డైరెక్టర్లుగా ఉన్నారు. ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లోనూ ప్రద్యుమ్న డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం ముడుపుల సొమ్మును ఈ కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సిట్ అనుమానిస్తోంది. ఎర్రచందనం స్మగ్లర్, చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి, ఆ పార్టీ తరఫున గత ఎన్నికల్లో పోటీచేసిన విజయానందరెడ్డికి చెందిన నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లో సిట్ బృందాలు బుధవారం సోదాలు చేశాయి. అపార్ట్‌మెంట్ పైభాగంలో ఆయన ఇల్లు, కింద కార్యాలయం ఉన్నాయి. సోదాలు చేసినప్పుడు ఆయన కార్యాలయంలో లేరు. సీఎంఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ చిత్తూరు నలందానగర్ బీవీరెడ్డి కాలనీలోని నిఖిలానంద అపార్ట్‌మెంట్, డోర్ నంబర్ 2-1251-4 చిరునామాతో రిజిస్టర్ కావడంతో సిట్ బృందాలు అక్కడికి వెళ్లి తనిఖీలు చేశాయి. అయితే అక్కడ సీఎంఆర్ ప్రాజెక్ట్స్‌కు బదులుగా వెల్‌టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బోర్డు ఉంది. ఆర్‌ఓసీలోకి వెళ్లి వివరాలు పరిశీలిస్తే అసలు ఆ పేరుతో కంపెనీయే లేదని తేలింది. ఆ బోర్డులో పేర్కొన్న కంపెనీ ఐడెంటిఫికేషన్ నంబర్ కూడా బోగసేనని వెల్లడైంది. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని విచారించి పత్రాలు, కంప్యూటర్లలోని సమాచారాన్ని విశ్లేషించగా అక్కడి నుంచి దాదాపు పదికి పైగా కంపెనీలు, సంస్థలు నడిపిస్తున్నట్లు సిట్ బృందాలు గుర్తించాయి.

ఇక సీఎంఆర్ ప్రాజెక్ట్స్, ముక్కోటి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిఖిలానంద లాజిస్టిక్స్, ఎంపీసీ గ్రానైట్స్, సోను గ్రానైట్స్, రాజ్ గ్రానైట్స్, ఎంఎస్‌జే ఎక్స్‌పోర్ట్స్, నిఖిలానంద డెవలపర్స్, శ్రీసాయి కన్వెన్షన్ సెంటర్, గౌతమిసాయి ఫైనాన్స్ కంపెనీలు ఆ కార్యాలయం నుంచి నడుస్తున్నాయి. ఇవన్నీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మోహిత్‌రెడ్డి, విజయానంద రెడ్డివే. నిఖిలానంద అపార్ట్‌మెంట్ కూడా విజయానందరెడ్డిదే. ఈ సంస్థల ద్వారా మద్యం ముడుపుల సొమ్ము రూటింగ్ చేసినట్లు సిట్ భావిస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు మద్యం రవాణా కాంట్రాక్టును నిఖిలానంద లాజిస్టిక్స్ నిర్వహించింది. ఈ కంపెనీ విజయానందరెడ్డిదే. ఈ కంపెనీ ముసుగులో భారీగా దోచుకున్నట్లు సిట్ వివరాలు సేకరించి ఆ సొత్తు ఎవరెవరికి, ఎలా చేరిందనేదానిపై ఆరా తీస్తోంది. మద్యం కుంభకోణం కేసులో ఎప్పుడైనా తనిఖీలు, సోదాలు చేసినా సరే సీఎంఆర్ ప్రాజెక్ట్స్, నిఖిలానంద లాజిస్టిక్స్ వంటివాటి గుట్టు బయటకు రాకుండా ఉండేందుకు అసలు లేని సంస్థ పేరుతో బోర్డు పెట్టినట్లు సిట్ అధికారులు దర్యాప్తులో తేలింది.ఏపీ లిక్కర్ స్కాం కేసు రాజ్ కెసిరెడ్డి ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి. చెవిరెడ్డి భాస్కరరెడ్డి స్వగ్రామమైన తుమ్మలగుంట చిరునామాతో ఉన్న ఇల్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేయడానికి సిట్ బృందాలు ప్రయత్నించగా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో మోహిత్‌రెడ్డిని దర్యాప్తు బృందాలు సంప్రదించాయి. ఆ కంపెనీలన్నీ ఎన్నికల తర్వాత మూసేశామని వాటి రికార్డులు కావాలంటే తాను ఇస్తానని, ప్రస్తుతం తాను విజయవాడలో ఉన్నానని మోహిత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## పక్షి ఢీకొని నిలిచిపోయిన ఎయిరిండియా విమానం

**గన్నవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గన్నవరం విమానాశ్రయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విమానం టేకాఫ్ అయ్యే సమయంలో పక్షి ఢీకొట్టడంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి విమానాన్ని నిలిపివేయటంతో ప్రమాదం తప్పింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగుళూరు నుండి గురువారం ఉదయం 7.45 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. తిరుగు ప్రయాణంలో 100 ప్రయాణికులతో బయలుదేరిన విమానం గన్నవరం విమానాశ్రయంలో టేకాఫ్ కు రన్‌వేపై స్పీడ్ అందుకునే క్రమంలో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించి అప్రమత్తమైన పైలట్ విమానానికి అత్యవసర బ్రేక్‌లు వేసి నిలిపివేసారు. వేగం అందుకుంటున్న క్రమంలో బ్రేక్‌లు వేయటంతో విమానం కుదుపులకు గురయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందగా విమానం నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన పైలట్ విమానాన్ని టాక్సీ వేలోకి తీసుకువచ్చి నిలిపివేసారు.విమానంలోని ప్రయాణికులందరినీ టెర్మినల్ భవనంలోకి తరలించారు.కొంతమంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకోగా మిగిలిని వారిని వేరే విమానంలో హైదరాబాద్ మీదుగా బెంగుళూరుపంపించారు. దెబ్బతిన్న విమానానికి మరమత్తులు చేపట్టారు.

## చవితి వేడుకల్లో అపశ్రుతి డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి!

**విజయనగరం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న చవితి వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా చెవులు దద్దరిల్లేలా వినిపిస్తున్న డీజే సౌండ్ మరో ప్రాణాన్ని బలిగొంది. అది కూడా నిండా పాతికేళ్ళు కూడా నిండని యువకుడిని బలి తీసుకుంది. జిల్లా కేంద్రంలోని బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్ బాక్సుల ముందు డాన్స్ చేస్తూ బొబ్బాది హరీశ్ (22) అనే యువకుడు ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే అతడి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆస్పత్రికి వచ్చేటప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అతడు ఇటీవల క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం కూడా సాధించాడు. సంబరాల సంగతి ఎలా ఉన్నా డీజేలో వచ్చే భారీ శబ్దాల ధ్వని గుండెపై ఎఫెక్ట్ చూపిస్తుందని వైద్యులు పదే పదే హెచ్చరిస్తున్నారు.

## వారం - వర్జ్యం

05-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.3.11
శ్రవణ రా.11.34
వర్జ్యం : రా.3.27-తె.5.00
దు.ఉ.8.25-9.15, 2) మ.12.32-మ.1.22
శుభసమయం : ఉ.6.30-7.15,సా.7.30-8.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీకు సానుకూల పడని వ్యవహారాలు అనూహ్యంగా సానుకూలపడతాయి.

**వృషభం:** సమాజంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించడానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకొంటారు.

**మిథునం:** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులకు సైతం సహాయ సహకారాలు అందించగలుగుతారు. వస్తు సేకరణ.

**సింహం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కన్య :** వీసా పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది. జాగ్రత్త వహించండి.

**తుల :** స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. పంచాయితీలు మధ్యవర్తిత్వము రాణించరు.

**వృశ్చికం:**వ్యతిరేక వాతా వరణంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** నష్టం రావలసిన చోట నష్టం రాదు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురి చేసినా, ఆచరణలో చెడుఫలితాలను మాత్రం ఇవ్వదు.

**కుంభం:** విదేశాలలోని మీ బంధుమిత్ర వర్గ సహాయసహకారాలు అందుతుంటారు.

**మీనం :** ముఖ్యమైన జఠిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజలందరికి ఆరోగ్య బీమా

>> పీఎం జేఏవై డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ స్కీమ్ హైబ్రెడ్ మోడ్‌లో యూనివర్షియల్ హెల్త్ పాలసీ తయారీ అమలుకు మంత్రిమండలిలో ఆమోదం తెలిపింది టెండర్ కమిటీలో స్వల్ప మార్పులు చేసి ప్రీబిడ్‌కు ఆమోదం తెలిపింది. జనవరి 1, 2025 తర్వాత చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకోంది. ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965, ఏపీసీఆర్డీఏ యాక్ట్ 2014, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 2016లను సవరణ చేయడంతోపాటు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ జారీ ద్వారా యూఎల్బీ, యూడీఏ, ఏపీసీఆర్డీఏ రాజధాని ప్రాంతం మినహాయించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు ఫీనలైజేషన్ చేస్తూ రెగ్యూలరైజ్‌కు అవకాశం కల్పించింది ఆగస్టు 28వ తేదీన నిర్వహించిన ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా మదర్ డెయిరీ ఫ్రూట్ అండ్ వెజిటేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది.

ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా చూసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అధాని విల్మర్ లిమిటెడ్, ధైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సై బయో ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్, పట్టాడి ఆగ్రోఫుడ్స్‌లకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహం అందజేయడంపై చర్చించి నిర్ణయం తీసుకుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గ్రౌండింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా వరాహ ఆక్వా ఫామ్స్ , అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియా, జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల ద్వారా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలపింది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఇఫ్కో కిషాన్ సెజ్ లిమిటెడ్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు**

కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్దతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు.

ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సిపట్నం, బాపట్ల , పార్వతీపురంలో నూతనంగా పది మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు పీపీపీ మోడ్‌లో కేబినెట్ ఆమోదించింది. వీటిలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందులలో ఫేజ్1లో పీపీపీ మోడ్‌లో చేపట్టాలని నిర్ణయం తీసుకోంది మిగిలిన ఆరు మెడికల్ కళాశాలలకు ఫీజిబిలిటీ రిపోర్ట్, డ్రాఫ్ట్ ఆర్‌పీఎఫ్, కనెక్షన్ అగ్రిమెంట్ ఆమోదం తెలిపింది. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టు నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు.

భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది.

తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు.

**కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్**

జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అత్యంత ప్రయోజనకరమన్నారు.

**ఎరువుల లభ్యత అంశంలో అప్రమత్తంగా వ్యవహరించండి**

మంత్రి వర్గ సమావేశం ముగిసిన సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులతో మాట్లాడుతూ మనం రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల లభ్యతను కల్పించామన్నారు.ఈ విషయంలో మంత్రులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఎరువులు రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్, ప్రధాని మోడీ సమక్షంలో ఇరు దేశాల మధ్య జరిగిన ఎంఒయులు మార్చుకుంటున్న విదేశాంగ మంత్రులు

## నేడు ప్రధానితో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈరోజు రాత్రికి ఢిల్లీ చేరుకోనున్న ఆయన రాత్రి అక్కడే బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రధాని మోడీతో సమావేశమై ఏపీలో జరిగిన యోగాంధ్ర నిర్వహణపై మోడీకి వివరించనున్నారని సమాచారం. యోగాంధ్ర పై తయారు చేసిన బుక్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోడీకి లోకేష్ అందజేయనున్నారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయాలపై కూడా ఆయన మోడీతో చర్చించే అవకాశం ఉంది. ప్రధాని మోడీతో సమావేశం తర్వాత.. తిరిగి వచ్చి అమరావతిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో లోకేష్ పాల్గొననున్నారు.

## వరద వణుకులో ఉత్తరాది

>> జకీర్ హుస్సేన్ రోస్ గార్డెన్ వద్ద వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. పంచ్‌కులలో పాఠశాల విద్యార్థులు వెళ్తున్న వాహనంపై చెట్టు విరిగిపడి, పలువురికి గాయాలయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎగువప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. అఖ్నూర్‌లో చీనాబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సమీపంలోని గర్ఖాల్ గ్రామంలోకి భారీగా వరద చేరగా పెద్ద సంఖ్యలో ఇళ్లు నీట మునిగాయి. సుమారు 50 మంది వరదల్లో చిక్కుకోగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. ఉధంపూర్‌లోని థార్డ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఛత్తీస్‌గఢ్ బలరాంపుర్ జిల్లా ధనేష్‌పుర్ గ్రామంలో ఓ చిన్న డ్యామ్ కూలి ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు గల్లంతయ్యారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని.. అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా మంగళవారం రాత్రి లుత్తీ డ్యామ్‌కు వరద పోటెత్తి కొంత భాగం దెబ్బతిందని అధికారులు తెలిపారు. ఈ కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి ప్రాణ నష్టం వాటిల్లినట్టు చెప్పారు. లుత్తీ డ్యామ్‌ను 1980వ దశకం ప్రారంభంలో నిర్మించారని, ఆకస్మిక వరదల వల్ల డ్యామ్‌కు సమీపంలోని ఇళ్లు, పంటపొలాలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. వరదలతో అతలాకుతలం అవుతున్న జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు వెంటనే ప్రత్యేక సహాయక ప్యాకేజీ ప్రకటించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. ఇళ్లను, తమ కుటుంబాలను రక్షించుకునేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధగా ఉందని ఓ వీడియో విడుదల చేశారు. ప్రజలను రక్షించటం ప్రభుత్వ బాధ్యత కాదా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంజాబ్‌లో వరదలు భారీ నష్టాన్ని కలిగించాయని రాహుల్ అన్నారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కూడా పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సాయం రాష్ట్రాలకు అత్యంత అవసరమని చెప్పారు.

## కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. తీవ్ర అల్పపీడనం...పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ గురువారం నాటికి ఉత్తర ఒడిశా,ఝార్ఖండ్,చత్తీస్‌గఢ్ మీదుగా పయనించే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. వీటి ప్రభావంతో గురువారం రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు,మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని అమరావతి వాతావరణ కేంద్రం,విపత్తుల నిర్వహణ సంస్థలు పేర్కొన్నాయి. అనకాపల్లి,విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, పార్వతీపురం,మన్యం,ఏలూరు తదితర జిల్లాలలో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. అత్యధికంగా సాయంత్రం ఆరుగంటల వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్

>>ప్రయాణాలుచేయడం కూడా మధ్యతరగతికి భారంగా ఉండేదని, హోటల్ గదులపై 14శాతం సుంకాలు వేసారన్నారు. ఎయిర్‌కండిషనర్లు, టెలివిజన్, ఫాన్ ఇలా అన్ని అవసరమైన ఉత్పత్తులపైనా 31శాతం పన్నులు వేసిన అంశాన్ని గుర్తుచేసారు. 2014కి ముందు రైతుల వ్యవసాయం చేయడమే కష్టంగా ఉండేదని, వారికి లాభాలు చాలా తక్కువగా వచ్చేవన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులనుంచి భారీ మొత్తం పన్నులు, సుంకాలు వసూలుచేసిందన్నారు. ఇపుడు హేతుబద్ధీకరణ ద్వారా జిఎస్టీ కేవలం రెండే రెండు శ్లాబులు తెచ్చామని, అవి ఐదుశాతం, 18శాతంగా ఉంచినట్లు చెప్పారు. సామాన్యులు వాడుకునే 90శాతం ఉత్పత్తులన్నీ ఐదుశాతంలోనే ఉన్నాయని, మిగిలిన ఉత్పత్తులను 18శాతంలో ఉంచినట్లు ఆయన గుర్తుచేసారు. ప్రాణాధారమందులు, జీవితబీమా, ఆరోగ్యబీమా, ప్రాణాధార మందులు, ఆహార ఉత్పత్తులు, డెయిరీ ఉత్పత్తులు బ్రెడ్ వంటి వాటినికూడా పన్నురహితంచేసినట్లు చెప్పారు. ఈ దీపావళి ప్రజలకు డబుల్ బొనాంజా తెచ్చిందని అన్నారు. నవరాత్రి మొదటిరోజునుంచే ప్రజలు కొత్తజీఎస్టీ ప్రయోజనాలు పొందుతారన్నారు. వచ్చే ధన్‌తేరస్ కూడా ప్రజలకు గుడ్‌న్యూస్‌చెపుతుందని స్వతంత్ర భారతావనిలో ఇది అత్యంత పెద్ద ఎత్తున చేపట్టిన సంస్కరణ అనిమోడీ చెపుతూ విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టారు. ఎనిమిదేళ్ల తర్వాత ఇపుడు తగ్గించాలని జ్ఞానోదయం అయిందని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, ఎనిమిదేళ్ల తర్వాత గుర్తుకువచ్చిందా అంటూ కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం వంటినేతలు చేసిన విమర్శలకు మోడీ చెక్‌పెట్టారు. హఠాత్తుగాచేపట్టిన నిర్ణయాల వెనుక ఆంతర్యం ఏమిటని దేశంలో అనేక సమస్యలు చుట్టుముడుతుండగా అర్జంటుగా జిఎస్టీ సంస్కరణలపైనే ఎందుకు ఫోకస్‌పెంచారన్నారు. కేవలం బీహార్ ఎన్నికలకోసమే ఇలాంటి నిర్ణయాలు అమలుచేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధించిన 50శాతం సుంకాలను భర్తీచేసుకోడానికే ఈ చర్యలు అంటూ విమర్శించిన సంగతి తెలిసిందే.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

>> తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ బదులిస్తూ ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా మరణాలు ఎక్కువగా వున్నాయని , ప్రభుత్వం మెడికల్ టీం ను పంపి గ్రామంలో ఎంత మంది చనిపోయారు , ఏ వ్యాధి కారణంతో చనిపోయారు , ఏఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు తదితర అంశాలపై నివేదిక తీసుకోవడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన సంభవించే సహజ మరణాల కన్నా జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మరణాలు సంభవించినందున ఇందుకు గల కారణాల అన్వేషణ కోసం జీజీహెచ్ , గుంటూరు మెడికల్ కళాశాల నుండి డాక్టర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 టీములను జనరల్ మెడిసిన్ , బయోకెమిస్ట్రీ , పాథాలజీ , మైక్రో బయోలాజీ , తదితర ఆరు విభాగాల నుండి బృందాలను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు రెగ్యులర్ మెడికల్ స్టాఫ్ , ఆశా వర్కర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టీములన్ని ఈ నెల రెండవ తేదీ నుండి గ్రామంలో ఇంటింటికి మరియు మెడికల్ క్యాంప్ వద్ద సర్వే చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో 870 గృహాలు వున్నాయని , ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని , మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మరణాలు ఇక్కడే ఎక్కువగా ఎందుకు జరుగుతున్నాయో మల్టీ డిపార్ట్మెంట్ ఎనాలసిస్ చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాటర్ శాంప్లిల్స్ టెస్టింగ్ కు ఇవ్వడం జరిగిందని , కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్ సాధారణంగానే వుందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందవలసి వుందన్నారు. సాయిల్ టెస్ట్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. మరణాలకు గల కారణాలు తెలియాలంటే మూడు రోజులు సమయం పడుతుందన్నారు. గ్రామంలో ఎవరికైతే జ్వరం వుంటుందో వారికి బ్లడ్ కల్చర్ , యూరిన్ కల్చర్ పరీక్షలు నిర్వహించడం జారుగుతుందన్నారు. గ్రామంలో శానిటేషన్ పై యంపీడీఓలు, డీపీఓ సిబ్బందితో ఏర్పాటు చేసిన టీములు గ్రామస్తులతో కలసి గ్రామంలోని డ్రైన్స్ , ఖాళీ స్థలాలను శుభ్రం చేసేలా అవగాహన కల్పిస్తున్నాయన్నారు. గ్రామంలోని మహిళలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని , వారు కోరిన విధంగానే బోరు వాటర్ బయటకు పంపకుండా గ్రామంలోనే వినియోగించేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్ , పోలీసు శాఖ వారిని అప్రమత్తం చేయడం జరుగుతుందని , నిబంధనలకు విరుద్ధంగా వ్యహరించే వారిపై కేసులు నమోదు చేయడం జారుగుతుందన్నారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో వున్న భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుండి ఏర్పడే పొల్యూషన్ ను అధ్యయనం చేయడానికి టీమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారికి సంబంధించి మెడికల్ బిల్స్ చెల్లింపుకు సీయంఆర్ఎఫ్ కు పంపడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా , పత్రికలలో ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా నిరాధార వార్తలు వ్యాప్తి చేయకుండా వుండాలని కోరుతున్నానన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు , జెడ్ పీ సీఈఓ జ్యోతిబసు , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , డిపిఓ నాగసాయి కుమార్ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు గ్రౌండ్ వాటర్ , మెడికల్ , పంచాయితీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి-మంత్రి శ్రీ సత్యకుమార్**

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలుసర్వైలెన్స్‌ఖ వ్యవస్థను పటిష్ఠం చేయాలి,తురకపాలెం మరణాలపై మంత్రి సమీక్ష.. గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

MN 3 ONGa_05-09Pg3 ONG.qxd 9/5/2025 1:11 AM Page 1



## ప్రభుత్వ న్యాయవాదుల పారితోషికంపై స్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసుల్లో అధికారుల తరపున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాదులకు జీపీకి చెల్లించే పారితోషికం రెమ్యూనరేషన్ విషయంలో స్పష్టతనిస్తూ ప్రభుత్వం బుధవారం జిఒ జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఎంత మంది ప్రతివాదులు,అధికారులు ఉంటే అంతమంది తరపునా జీపీలు వేర్వేరుగా వకాలత్‌లు దాఖలు చేసినట్లు,ఒక్కో అధికారికి రూ.5వేల చొప్పున రెమ్యూనరేషన్ చెల్లించాలంటూ కొన్ని శాఖల నుంచి క్లెయిలు వస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఆయా కేసుల్లో ముఖ్య శాఖకు సంబంధించిన అధికారి విషయంలోనే జిపి పారితోషికం చెల్లిస్తారని, ఎంతమంది ప్రతివాదులు ఉంటే వారందరికీ కాదని స్పష్టం చేసింది. బహుళ చెల్లింపులను నిలువరించేందుకు,చెల్లింపుల్లో ఒకే విధానాన్ని అనుసరించేందుకు...కోర్టు ధిక్కరణ కేసులలో సంబంధిత శాఖ...క్రియాశీలక మైనది,ముఖ్య మైనది అని తెలుపుతూ మిడిల్ లెవల్ ఆఫీసర్ హోదాకు తగ్గని అధికారి సర్టిఫికేషన్ ఇవ్వాలని పేర్కొంది. ఈ విధానాన్ని అన్ని శాఖలూ పాటించాలని స్పష్టం చేసింది.



## జీఎస్టీ శ్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయంపై సిఎంచంద్రబాబు హర్షం

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు ట్వీట్ లో సీఎం సెప్కన్నారు. నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్యరంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వస్నులు గణనీయంగా తగ్గుతాయన్న సీఎం ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకం. సమాజంలోని వేర్వేరు వర్గాలకు ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందనీ పేర్కొన్న ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి అభినందనలు తెలియచేస్తున్నాననీ ట్వీట్ లో పేర్కొన్న ముఖ్యమంత్రి పౌరులకు ఉపకరించేలా తీసుకున్న ఈ నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు పన్నుల వ్యవస్థను వ్యూహాత్మకంగా మార్చడంతో పాటు ప్రతీ భారతీయుడి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయనీ స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వస్నులు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కళ్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటుందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కళ్యాణ్.

జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు (బిళీగి ళ్జీ౧ఖ్ఖ) కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయని కొనియాడారు. ప్రజల సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో ఈ సంస్కరణలను తీసుకు వచ్చినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి : జిఎం ఎస్‌కె శ్రీవాత్సవ



రైల్వే జోనల్ వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి దక్షిణ మధ్య రైల్వే అహర్నిషలు కృషి చేస్తుందని జనరల్ మేనేజర్,జెడ్‌ఆర్‌యూసిసి చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ,డిప్యూటీ జనరల్ మేనేజర్,కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు అన్నారు. రైల్ నిలయంలో నిర్వహించిన 76వ జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఏపి రాష్ట్రానికి చెందిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అమలాపురం ఎంపి జీఎం హరీష్ బాలయోగి,సభ్యులు రవి అగర్వాల్,కె నాగేశ్వర్ రావు, ఎ వెంకట రంగయ్య తో పాటు మరో 17మంది సభ్యులు,దక్షిణ మధ్య రైల్వేకి చెందిన వివిధ విభాగాల ప్రధాన అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రైల్వే జోన్ సాధించిన విశేష పనితీరును వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే తొలి ఐదు మాసాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒరిజినేటింగ్ రెవెన్యూను రూ.8,593కోట్ల స్థూల ఆదాయాన్ని ఆర్జించామని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60.4మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న నూతన రైలు మార్గాలు మినహా వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసామని,దక్షిణ మధ్య రైల్వే మీదుగా మొత్తం 6532రూట్ కి.మీలలో 4655రూట్ కి.మీలకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ తాజావర్షన్ 4.0మంజూరు చేయబడిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన,అనుసంధానం పెంపు గురించి వివరిస్తూ ప్రత్యేక శ్రద్దతో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేశామని కాజీపేట-బల్హార్షా, కాజీపేట-విజయవాడ, విజయవాడ- గూడూరుల మధ్య ట్రిప్లింగ్ రైలు మార్గాలు చివరి దశలో ఉన్నాయన్నారు. జోన్‌లో 78స్టేషన్లలో సిసిటివి నిఘా వ్యవస్థ ఏర్పాటు, మరో 453స్టేషన్లకు ప్రతిపాదనలు జరుగుతున్నాయి. స్టేషన్ పునరాభివృద్ధి,ప్రయాణికుల సౌకర్యాలు, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ బేగంపేట, కరీంనగర్,వరంగల్లు స్టేషన్లను మే 2025లో ప్రారంభించారని తెలిపారు. ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలను అందించడంలో భాగంగా 208లిఫ్టులు, 92ఎస్కలేటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయని, ఈ ఏడాది మరో 7లిఫ్టులు,4 ఎస్కలేటర్లను ప్రారంభించామని భద్రతా వేగవంతం చేశామని చెబుతున్నారు.

## పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:**ఎటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ (సిఇడిఎం) ఆధ్వర్యాన ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డిఎస్సిలో సిఇడిఎం ఆధ్వర్యాన శిక్షణ పొందిన 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమశాఖ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే వివిధ ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే మైనార్టీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో నైపుణ్యం కలిగిన సిబ్బందితో శిక్షణ ఇస్తున్నామన్నారు. మెగా డిఎస్సి పరీక్షలకు సిఇడిఎం పర్యవేక్షణలో 1,780 మంది మైనార్టీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో 1,200 మంది అభ్యర్థులు అర్హత కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన 152 మందిని ఆయన అభినందించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు ఆన్‌లైన్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## నిమజ్జనోత్సవానికి కదిలిన వినాయకులు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం గురువారం వినాయక నిమజ్జనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని సుమారు 400 ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఐదవ రోజు సుమారు 250 వినాయక ప్రతిమలను తెలుగుగంగ కాలవలో నిమజ్జనం చేసారు. గురువారం 9వ రోజు నిమజ్జనోత్సవానికి భారీ ఎత్తున ప్రధాన వినాయకులను నిమజ్జనానికి తరలింపు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ముఖ్యంగా బేరివారి మండపం వద్ద వినాయకుని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఏర్పాటు చేసారు. ఇక్కడ లోక కళ్యాణార్థం సోమవారం గణపతి హోమాలను, నవగ్రహశాంతి హోమాలను భారీ ఎత్తున నిర్వహించారు.గురువారం సాయంత్రం నుంచి పట్టణంలో కోలా హాలంగా మారింది. బేరివారి మండపం వద్ద ప్రతిష్ఠించిన హంసవాహనంపై వినాయకుని అలాగే ఎపెండ్డి మండపం వద్ద ఏర్పాటు చేసిన పంచముఖ వినాయకుడు, ముత్యాలమ్మ గుడివీధిలోని కుమ్మరమిట్ట, సంతమైదానం, అలాగే మరి నాలుగుచోట్ల ఏర్పాటు చేసిన వినాయకులను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలు చేపట్టారు. ఇదో సందడిగా మారింది. మరి కొన్ని చోట్ల వినాయకులను 11వ రోజు నిర్వహించుటకు నిర్ణ యించారు. వినాయక నిమజ్జ నోత్సవం సందర్భంగా యువకులు తలలకు కాషాయం రిబ్బన్లు ధరించి డిజె సౌండ్స్‌కు అనుకూలంగా నాట్యాలు చేస్తే స్టేప్‌లు వేసు కుంటూ ముందుకు సాగారు.జైబోలో గణపతి, గణపతి బొప్పా అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో యువకులతో పాటు సంప్రదాయ నృత్యాలను వినాయక ప్రతిమల ముందు ఏర్పాటు చేసారు. ఇక డిజెలో గాయకులతో హుషారు కల్పించే సినిమా పాటలతో సాగించారు. ఓవైపు సంప్రదాయ కోలాటాలు, భజనలతో శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడావీధులు దద్దరిల్లి పోయాయి. ఇక ప్రతి వినాయకుని ఎదురుగా ప్రసాదాల వితరణ అందించారు. బేరివారి మండపం వద్ద వినాయకుని రాష్ట్రబిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఉదయం నుంచి అక్కడే ఉండి వినాయక ప్రతిమను కదిలించే ముందు పూజలు నిర్వహింపజేసారు.

ఆయనతో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి డివైయస్‌పి నరసింహా మూర్తి వన్‌టౌన్ సిఐ డి.గోపి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారధి,మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్,రామిశెట్టి సాయి, ఢిల్లి,రాజు రెడ్డి మురళి,సుబ్రమణ్యం ఉన్నారు.

## పాణ్యం-నంద్యాల మధ్య రైళ్ల నిర్వహణకు సిఆర్ఎస్ గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గంలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాణ్యం-నంద్యాల మధ్య పూర్తి చేసిన 14.53కి.మీల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ద్వారా రైళ్ల రాకపోకల నిర్వహణకు రైల్వే భద్రతా కమిషనర్ మాధవి పచ్చజెండా ఊపారు. తొమ్మిది దశల్లో చేపట్టిన ఈప్రాజెక్టును భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టంగా సమర్థవంతంగా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి దక్షిణ మధ్యరైల్వే నిర్మాణాల విభాగం సరికొత్త రికార్డును నెలకొల్పింది. దీంతో కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి బృందం ఈ నెల 1న పాణ్యం-నంద్యాల మధ్య కొత్తగా నిర్మించిన డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గాలను విస్తృత తనిఖీలు నిర్వహించి పలు సలహా, సూచనలతో అంచెలంచెలుగా నిర్ణీత వేగంతో రైళ్లు నడిపేందుకు అనుమతించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## అశ్వవాహనంపై విహరించిన గణనాథుడు



స్వామివారి తిరుకళ్యాణంకు టీటీడీ తరపున నూతన పట్టువస్త్రసాలను తీసుకువస్తున్న చైర్మన్ దంపతులు

**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఉభయదేవేరులతో కలసి అశ్వవాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమానికి బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాదుల గోనుగుంట బలిజవంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయదారులచే ఉదయం స్వామివారికి అష్టోత్తర శతకలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి సిద్ధి బుద్ధి సమేత గణనాథుడు సర్వాలంకృతులై అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకస్వాముల పూజలందుకున్న అనంతరం రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన అశ్వవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. అసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు. కమనీయం వరసిద్దుని కళ్యాణం కాణిపాకం బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామివారికి తిరుకళ్యాణం కమనీయంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె వణిగ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు స్వామివారి తిరుకళ్యాణం నిర్వహించడానికి తల్లిదండ్రులైన శివపార్వతులు పగలు కాణిపాకం పురవీధుల్లో భిక్షాటన చేశారు. ఈసందర్భంగా అలంకృతులైన శివపార్వతులు మణికంఠేశ్వరాలయంలో అర్చకసా ్వముల పూజలందుకున్న అనంతరం కాణిపాకం,కాకర్లవారిపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ తమ పుత్రుడు వరసిద్ధుని తిరుకళ్యాణానికి భిక్షాటన చేశారు. అనంతరం రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసి, దేదీప్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సిద్ధి, బుద్ధి, సమేత గణనాధుని ఉత్సవమూర్తులను వుంచి ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే నూతన వధూవరులైన సిద్ధి, బుద్ధి గణనాధులకు పుణ్యాహావాచనం, కంకణదారణ, యజ్ఞోపవీతం గావించి స్వామివారికి పాదపూజ చేశారు.

అనంతరం అశేష భక్తజనం నడుమ స్వామివారిచే ఉభయదేవేరులకు మాంగల్యాదారణ చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లు తలంబ్రాలు పోసుకునే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## పోలవరం పునరావాస కాలనీల మౌలిక వసతులకు రూ.739 కోట్లతో టెండర్లు

### - మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాత వార్తప్రతినిధి:** పోలవరం పునరావాస కాలనీల ఇళ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన కోసం రూ.739 కోట్లతో టెండర్లు పిలిచామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోలవరం నిర్మాణంతోపాటు భూసేకరణ, పునరావాసం పనులకు సమ ప్రాధాన్యమివ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ, పోలవరం పునరావాస పనులపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. వర్షాకాలం, భారీ వరదల్లో సైతం డివాటరింగ్ చేస్తూ పోలవరం పనులు జరుగుతుండటంపై విదేశీ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. బట్రస్ డ్యామ్‌తో ఎగువ కాఫర్ డ్యామ్ సీపేజ్‌ను కంట్రోల్ చేసి పనులు చేయగలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్యాప్‌రాక్‌పిల్ పనులపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు, అదే సమయంలో మోడల్ డ్యామ్‌ను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏజెన్సీతోపాటు స్వయంగా ఇరిగేషన్‌శాఖ ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ లేబరేటరీ, నాణ్యత పరికరాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం ఎడమ, కుడి కాల్వల కనెక్టవిటీస్‌కు గ్యాంట్రీస్ సంఖ్యను పెంచి 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాల్వ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జాతీయ రహదారుల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి సాయిప్రసాద్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనరు రామ్‌సుందర్‌రెడ్డి, అడ్వైజరు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహమూర్తి, ఎస్ఇ, ఇఇలు, ఏజెన్సీ ప్రతినిధులు హాజరయ్యారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1కోటి విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఒకటైన ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు ఏకంగా ఓ దాత కోటిరూపాయలుపైగా విరాళం అందించాడు. తూర్పుగోదావరిజిల్లా వెలివెన్నుకు చెందిన శశి విద్యాసంస్థల అధినేత రవికుమార్ బురుగుపల్లి సంస్థ తరపున గురువారం ఉదయం ఈ భారీ మొత్తాన్ని అందజేశాడు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలసిన శశివిద్యాసంస్థల అధినేత రవికుమార్ దంపతులు 1,01,11,111 రూపాయలు విరాళాల డిడిని అందజేశాడు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

## శ్రీవారి చెంత తెలంగాణ సిఎస్ రామకృష్ణరావు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణరాష్ట్రంనూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణరావు గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడ పద్మావతి అతిదిగృహాల సముదాయంలో ఆయనకు టిటిడి వసతికల్పన విభాగం సాదర స్వాగతం పలికింది శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనం చేసుకుంటారు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జాస్తి చలమేశ్వర్



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని గురూవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు: ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు సినీనటులు తెలిపారు. గురువారం ఉదయం సినీనటుడు వరుణ్‌సందేశ్ కుటుంబంతో కలసి, సినీనటి శ్వేతపరాశర్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు

### - రాజకీయవ్యాఖ్యలు, రీల్స్ నిషేధమంటూ టిటిడి సూచన




**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో భాగంగా ఆలయం ముందు పరిసరాల్లోగానీ తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేయడం,అభ్యంతరకరమైన రీల్స్‌చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేయడం నిషేధిస్తూ టిటిడి హెచ్చరించింది. అంతేగాక ఏకంగా ఈ నిబంధనలు పాటించాలని భక్తులకు,ప్రముఖులకు, రాజకీయనేతలకు విజ్ఞప్తి చేస్తూ ఆలయం ముందు ఏకంగా సూచనలతో రూపొందించిన బోర్డులను ఏర్పాటు చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరిక చేశారు. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. అంతేగాక కొండపైభగవన్నామస్మరణ తప్ప మరెలాంటి పదం వినిపించకూడదని సిఎం చంద్రబాబు తనదైన శైలిలో తెలిపారు. ఈ నేపథ్యంలో గతనెలలో వైసిపికి చెందిన కడపజిల్లా నేత,వైఎస్ జగన్ మేనమామ రవీంద్రనాథరెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేయడం పెద్ద దుమారం రేపింది. దీనిపై టిటిడి కూడా తీవ్రంగానే పరిగణించింది. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చిన రాజకీయప్రముఖులు, నాయకులు, ఇతరులు ఎవరూ కూడా రాజకీయంగా వ్యాఖ్యలు చేయరాదని, మరీ సామాజిక మాధ్యమాల్లో రీల్స్ కూడా నిషేధించినట్లు టిటిడి తెలిపింది. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తిరుమల పవిత్రతను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్లుండి శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణచంద్రగ్రహణం కారణంగా 7వతేదీ ఆదివారం 12గంటలు పాటు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 7వతేదీ సాయంత్రం 3.30గంటల నుండి 8వతేదీ వేకువజామున 3గంటల వరకు ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సెప్టెంబర్ 7వతేదీ రాత్రి 9.50గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8వతేదీ వేకువజామున 1.31గంటల వరకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 3గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా జరుపుతారు. ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమవుతుంది. ఆదివారం ఆలయంలో ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## అక్టోబరు నుంచి సిబిటిలో రైల్వే కారుణ్య నియామకాల పరీక్షలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న కారుణ్య నియామకాలకు సంబంధించిన వ్రాతపరీక్షల నిర్వహణపై వస్తున్న ఆరోపణలను చెక్ పెట్టేందుకు అక్టోబరు నుంచి దక్షిణ మధ్య రైల్వే సిబిటి(ఆన్‌లైన్)పద్దతిలో వ్రాత పరీక్షలను నిర్వహించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. కారుణ్య నియామకాలకు సంబంధించి సమగ్ర సమా చారం వివరాలను ఆయా వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు తాము సేకరించిన తాజా సమాచారాన్ని వాటికి సంబంధించిన పత్రాలను అప్‌లోడ్ చేసి డివిజన్,జోన్‌కు సంబంధించిన పిసిపిఓ/జనరల్ మేనేజర్‌లకు ఈ ఆఫీస్ ద్వారా పంపాల్సి ఉంటుంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 664కారుణ్య నియామకాలకు సంబంధి ంచిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. డివిజన్‌లలో వివిధ కారణాలతో తిర స్కరించిన దరఖాస్తులకు సంబంధించిన వాటిని మూసి వేయాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసు కున్నట్లు సమాచారం. జోన్ మొత్తంలో 101కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
షార్ట్ కాల్ టెండర్ నిట్ నెం.33/టిఓ/2025-26, తేది: 01.09.2025
ప్రకాశం జిల్లా, ర&భ శాఖ, మార్కాపురం డివిజన్‌లో 1 పనికి అంచనా వ్యయం: రూ.14.50 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ www.tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు సమర్పించు చివరి తేది: 15.09.2025, ఫోన్: 9440818993.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, రహదారులు & భవనముల శాఖ, మార్కాపురం
DIPR.No.17442/CL/Advt/1/1/2022-23, తేది: 04.09.2025

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమౌతాయి.

-టాల్‌స్టాయ్

# ధర్నాలతో సామాన్యులు విలవిల!

ఎం కిపెల్లి సుబ్బిచావుకు వచ్చిన్నట్లుంది ఎందరో నాయకులు ఆత్మబలిదానంతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తా రోకో, ధర్నాలు వంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా తమ సమస్య పరిష్కారం కోసం ఒక నిర్ధిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థముంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం ఉంది. అదికూడా చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు, మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగాఇలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్యలు వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింప చేస్తున్నారు. గంటల తరబడి రోడ్ల మీదనే గడపడం ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. ఆస్పత్రిలో సరైన చికిత్స అందలేదనో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయనో ఇక రకరకాల కారణాలతో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా పది, ఇరవై మంది గుమ్మిగూడి రాకపోకలు స్తంభింప చేయడం మామూలైపోయింది. నగరాల్లోనే కాదు పట్టణాల్లోనూ కాదు, చివరకు పల్లెల్లో కూడా రోడ్డుకు అడ్డంగా వస్తున్నారు. పోలీసు స్టేషన్‌లో దౌర్జన్యం జరిగిందని, ఆ పోలీసు అధికారిపై చర్య తీసుకోవాలని ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడుగంటలసేపు గ్రామస్తులు వాహనాలకు అంతరాయం కలిగించారు. ఇలా దేశవ్యాప్తంగా రాస్తారోకోలకు అంతేలేకుండాపోతున్నది. ఇందువల్ల ప్రయాణికులు ఎంత బాధపడుతున్నారో వారు గ్రహించడం లేదు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోడ్డు సకాలంలో చేరుకోలేక వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రతి సమస్యకు సమ్మె రాస్తారోకోలు చేస్తే తప్ప ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అసలు ప్రభుత్వాలు సకాలంలో చర్యలు తీసుకొని సమస్య పరిష్కారంవైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలుండవు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యూరియా అవసరం ఉందనే విషయం పాలకులకు తెలియందికాదు. కొరత లేకుండా చూసుకుంటామని హామీ కూడాఇచ్చారు. కానీ తీరా వరినాట్లు అన్నీ పూర్తయి యూరియా వేయాల్సిన తరుణంలో అధికారులు చేతులెత్తేశారు. దీంతో పలు రాష్ట్రాల్లోనూ ముఖ్యంగా తెలంగాణలో రైతులు రాత్రింబవళ్లు వేచిచూసి చివరకు ఎక్కడికక్కడ రాస్తారోకోలకు దిగారు. అన్నదాతలు ఎలాంటి సమస్యలు వచ్చినా తమలోతాము బాధపడడం తప్ప ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు సహజంగా చేపట్టరు. కానీ వారు కూడా ఇప్పుడు ధర్నాలకు దిగారు. ఇలా రాస్తారోకోలు, ధర్నాలు చేస్తే తప్ప తమ సమస్యలవైపు పాలకపెద్దలు దృష్టి సారించరనే నమ్మకం వారిలో కూడా ఏర్పడింది. ఏదిఏమైనా ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపోతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల్లో వీటిపట్ల అసహనం కూడా పెల్లుబుకుతున్నది. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. ఎన్నో పోరాటాల అనంతరం మరెందరో మహానుభావుల అవిరామకృషి, తాగ్యాలతో ఈ సమ్మె, నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు, నిరసన కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉండేది. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకునేవారు. కొందరు ఈ హక్కులను సద్వినియోగం చేసుకోవడం లేదేమోననిపిస్తున్నది. ఇక పార్టీల గురించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకతీరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక తీరుగా వ్యవహరిస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలతో కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది గ్రామాలకు కూడా పాకింది. గ్రామాల్లో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు శుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరడానికి ఎంత సమయం పడుతుందో ఏ రాస్తారోకోలో ఇరుక్కుపోతారో, ఆ తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితుల్లో హైదరాబాద్ నగరవాసులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపనపడుతున్నవారు. విమానప్రయాణికులు, కార్యలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు అన్నింటికంటే ముఖ్యంగా పరీక్షల కాలంలో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. ఒకరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు. కాని దానికో పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎక్కువ తక్కువలు, కుల, మత భేదాలు ఉండటం మానవ జాతికి అవమానకరం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### జాగ్రత్తే రక్షణ

ఇటీవలి కాలంలో పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన కొన్నికేసులు డిజిటల్ ప్రపంచంలో మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో గుర్తు చేస్తున్నాయి. మోసగాళ్లు ప్రముఖ ఆర్థిక సంస్థల పేర్లు వాడి సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనలు పెడుతున్నారు. ఆకర్షణీయమైన లింకుల ద్వారా వాట్సాప్ గ్రూపులకు చేర్చి, పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాలు వెనక్కి ఇవ్వడం ద్వారా నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. ఈ విధంగా అనేక మంది తమ కష్టార్జిత సొమ్మును కోల్పోతున్నారు. అధికారుల ప్రకారం అసలు ఆర్థిక సంస్థలు ఎప్పుడూ మూడో వ్యక్తుల ఖాతాలకు డబ్బు పంపమని అడగవు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడే దేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్యవిద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకువారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్నసదుపాయాలు అక్కడ ఉండవు. కావున ఆ విధి నిర్వ హణ ఒక అవకాశంగా తీసుకొని, యవ్వనంలో ఆ ప్రజలకు సేవచేసే భాగంగా వారు తమ సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి. సదుపాయాలను సరిబెట్టుకోవటం మన అవగాహన,ఓపికమీదే ఉంటుంది.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వంఇలాంటివారిని డిస్మిస్ చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### అమెరికా వాగుడుకి ఎస్.సి.ఓ. విరుగుడు

ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెనుసవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వంప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవని, మనదేశంసంయమనంతో వ్యవహరిస్తున్నా, అంతర్గత వ్యవహారాల్లోతలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీ అందుకు విరుద్ధంగాఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరైనదికాదు. ఎక్కువ సమయం పాఠశాలలో ఉండాలని, యూట్యూబ్లో వెబినియార్లు చూపించాలని చెబుతూ ఉన్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### మూర్ఛ అనేది వైకల్యం కాదు

మూర్ఛ అనేది వైకల్యంకాదు అని కేంద్రప్రభుత్వం స్పష్టం చేయడం సంతోషకరం. తెలంగాణ రాష్ట్రంలో మూర్ఛ పేరుతో వైకల్యం పేరుతోఆసరా పెన్షన్‌లను రద్దుచేయాలి. ప్రభుత్వం నుండి పొందిన రుణాలను వారి వ్యక్తిగత రుణాలుగా పరిగణించి వాయిదా పద్ధతిలో చెల్లించేవిధంగా ప్రభుత్వం చూడాలి. మూర్ఛ వ్యాధి పేరుతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నేర్పించాలంటే నేర్చుకోవాల్సిందే!

తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీ కరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణనళంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత. బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి.



పరిమి శ్యామలా రాధాకృష్ణ

స్వయంకృషితో గురువై, ఉత్తమ గురువై, అంచెలంచెలుగా ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ప్రథమ పౌరుని స్థానానికి ఎదిగి అందలాలు అందుకున్న కీర్తి శిఖరాయమానుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబరు 5న జన్మించారు. ప్రతి ఏటా ఇదే రోజు ఆయన స్ఫూర్తిగా తన జీవిత కాలంలో సాధించిన సమున్నతఅధ్యాపక వృత్తికి, అభ్యున్నతికి ఆలంబనగా 'ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ. అదే గురుపూజోత్సవం వేడుక. ఆయన ప్రపంచానికే గురుతుల్యులు. సామాన్య కుటుంబంలోపుట్టిన ఆయన విద్యావేత్త, వేదాంతి కూడా. మానవ జీవితంలో సదాలోచనకు పునాదులు వేసేది తల్లితండ్రులైతే, వాటికి విజ్ఞాన పరిమళలందించి సదవగాహన కల్పించేది గురువే! ప్రతి విద్యార్థి మీద ఉపాధ్యాయుని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీకరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణనళంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత. బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి. ఇప్పుడు కృత్రిమ మేధ వంటి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాం. బోధన ప్రమాణాల పెంపునకు ముందడుగు వేయాలి. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి విధానాల ద్వారా విద్యాబోధనలో మౌలిక మార్పులు తీసుకురావడం అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా బాధ్యత తీసుకోవాలి. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల్లోనూ మార్పు రావాలి. మారిన, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు బోధించేవారు కూడా నేర్చుకోవాలి. పరిణామం ఎంత సహజమో, అంతలా శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో బాటు నేడుఅందరినోట, అన్నిరంగాల్లో వేగంతో దూసుకుపోతుండగా, మరి మన ఉపాధ్యాయులు కూడా అందుకు సాటిగా తాము విద్యార్థులకు తమ బోధనా సరళిలో విస్తృత మార్పులు, కూర్పులు చేయడంలో తర్ఫీదు పొందాలి. ఒకప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ముందుడుగువేయని గురువులు నేడు కాలరీత్యా ప్రావీణ్యులవుతున్నారు. పవర్పాయింట్ ప్రెసెంటేషన్‌తో చిన్నారులకు నేర్పే డిజిటల్ యుగమిది. మనం కూడా భాగస్థులం కావడం బోధనా ప్రమాణాలకు ముందుస్థానమే కాకుండా, ప్రభుత్వాలు చేయూతనిస్తే అంకిత భావంతో పనిచేయగలమని, 'తగ్గేదేలే' అని విద్యార్థుల్లో వ్యక్తిత్వం, గుణశీల లక్షణాయుత రేపటి పౌరులుగా నాయకత్వ లక్షణాలను రంగరించి పోషించగలమని, ఎవరికి వారు ప్రతిన పూనుకుంటే, మానవ యత్నానికి దైవకృపా కటాక్షాలు ఉంటాయి. పరిశోధనలో ఏఐ వినియోగాన్ని నైతికంగా అనుసరించాలి. ఇదొక నూతన ప్రక్రియ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చేరడానికి, ప్రాశస్తంలోకి రావడానికి సమయం పడుతుంది. ఉపాధ్యాయులు విచక్షణతో ఆలోచించి, తమ స్వీయ మేధనుపయోగించి విద్యార్థి అవగాహనను బట్టి అత్యంత జాగురూకులై ఉండాలి. ఏదిఏమైనా నేటి విద్య విధానంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. ఎందుకంటే గురువు శిష్యుల జీవితాలను, భవిష్యత్తును తీర్చి దిద్దడంలో నైపుణ్యాలు, విలువల సంక్రమణలో, నిరంతర అభ్యసన ప్రక్రియలో మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. మారుతున్న ప్రపంచంలో, అందులోనూ, నేటి అస్తవ్యస్త జీవన విధానం, కౌమారంలో శారీరక మార్పులు, హార్మోన్ల ప్రభావంతో యువత మానసిక ఆందోళనల, అలజడులు, స్థిమితత్వానికి బ్రేకులు పడేస్తుంటే, తల్లితండ్రులకు, గురు వులకు, చెప్పుకోలేని పరిస్థితిలో ప్రతికూల దారులు త్రొక్కి, వాళ్ళ మాదకద్రవ్యాలకులోనై, పర్యవసానంగా సంఘ విద్రోహక చర్యలకు వెనుకంజ వేయని మాయలో తమ జీవిత గమ్యం ఇది అని స్పష్టత లేక, జన్మనిచ్చినవారు, తోబుట్టువులు, తాము చదివే విద్యాలయాలు, గురువులను ప్రక్కకు పెట్టి, భవితను కోల్పోతున్న నేటి మన దేశమే కాదు విశ్వమంతా యువత వనరులకు చెద చేరిందా, యువతను తొలిచివేస్తున్నదా? అన్నట్లుంది సమాజం. దీనికి ఎవరు బాధ్యులు? పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతుల పిల్లలకు ప్రధాన ఉపాధ్యాయులు, వైద్యుని, మనస్తత్వశాస్త్రజ్ఞుని సహాయంతో కౌన్సిలింగ్, తల్లితండ్రులకు కూడా ఇప్పించాల్సిన బాధ్యత ముమ్మాటికీ గురువుదే. రాజ్యాంగబద్ధమైన స్ఫూర్తిని పెంపొందించి, ఆధునిక సాంకేతికతను (ఐసిటి) బోధనలో ఉపయోగించుకుని, అభ్యసనాన్ని సులభతరం చేయడం గురువు చేతుల్లోనే వుంది, కాకపోతే అంకితభావం తో వృత్తికి న్యాయం చేస్తున్నామా అన్న ఆత్మావలోకనం గురువులకు అవసరం! విద్యార్థుల పురోగతికి గురువు ఆలంబన, మద్దతు, ఆధారం, పునాది, ప్రాధమికత. అందుకు గురువుకు తనపై తనకు విశ్వాసమే ఆలంబన! వారికి పుర స్కారాలు, పారితోషికాలు నిష్పక్షపాతంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానించడం ఆనవాయితీ. యోగ, ధ్యాన సాధన, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లి, సదాలోచనలు, చుట్టూ ఉన్న వారి, అక్కడి పరిస్థితులపై సదవగాహన, నిజాయితీ వైఖరిగల జీవనశైలి, దయ, ఇచ్చిపుచ్చుకోవడం, స్త్రీపట్ల గౌరవం, సహనం, స్వామీ వివేకానంద ఆశలు, ఆశయాలన్నీ మన యువతపైనే ఉండేలా చూడాలి. 'మనదేశ సంస్కృతి విశిష్టత అది అత్యున్నతమైన జీవిత ఆదర్శాలను సాధిం చడానికి, ప్రతీఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకూ తగిన విధానాలను అందిస్తుంది. అంతర్గత ప్రశాంతతకు, శారీరక మానసిక ఆరోగ్యాలకు ఏవిద్య అయినా గురు సమ్ముఖంలో రాణిస్తుంది. కాబట్టి పాఠశాలల్లో, విశ్వవిద్యా లయాల్లో ధారణాశక్తికి, ఏకాగ్రతకు 'ధ్యానం'అన్నప్రక్రియ బోధనా సరళిలో ఒక భాగమైపోవాలి. వయస్సు మళ్ళిన వారికి కాదు, చిన్నతనం నుండే ప్రార్థన ప్రాముఖ్యత తల్లి దండ్రులతో ఆరంభం కావాలి ! ప్రభుత్వాలు కూడా గురువు స్థాయి, స్థితి, శిష్యుని స్థితిని పరిఢవిల్లేలా చేయడం బాధ్యత ,కర్తవ్యం. తరగతులకన్నా పారిశుధ్యం, నిఘా, పర్యవేక్షణలు సర్వదా ఆవశ్యకం, విద్యాలయాలను గురువులను కర్తవ్య బద్ధులై నిర్వహణ లోపం లేకుండా మంచిప్రభుత్వాలుగా భారతమాత ముద్దుబిడ్డలను భావి నాయకులను చేయండి ! విద్యార్థుల్లో దేశం పట్లగౌరవం, అంకితభావం పెంచడం, దీనికి గురువే ఆలంబన, మూలస్తంభం, అని జాతీయ విద్యావిధానం 2020 ఆకాంక్షిస్తున్నది! గురుభ్యోన్నమః! గురువులకు పదవీచ్యుతి లేదు, స్థాన భ్రంశం లేదు, ఎన్ని నూతన పరిజ్ఞాన తెన్నులు విస్తరించినా, ఆచంద్రార్కము గురువులు నక్షత్రాలు, అజ్ఞాన తిమిరాన్ని తుడిచివేసే దివ్వెలు గురుబ్రహ్మలే. ●



నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

# ఎఐ విప్లవం కొత్త యుగానికి నాంది

సాయికృష్ణ గుమ్మడిదారి

ఒకప్పటి కలలు ఇప్పుడు వాస్తవాలు అవుతున్నాయి. మనం ఊహించిన భవిష్యత్తు ఇప్పుడు మన కళ్లముందే రూపుదిద్దుకుంటుంది. మానవ చరిత్రలో ఎన్నో మార్పులు చూసాం. ఆదిమానవుడు నిప్పు కనుగొన్నటువంటి సమయం నుండి నేటి మానవుడు రూపొందించిన కృత్రిమ మేధస్సు వరకు ఎవరు ఊహించని మార్పులు చూసాం. ఈ కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం మానవ బుద్ధిని అనుకరిస్తూ నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకుంటూ అనేక రంగాల్లో అసాధారమైన వేగంతో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ కాదు ఇది మన జీవన విధానాన్ని ఆలోచనలను నిర్ణయాలను అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి. ఇప్పుడు అన్ని రంగాలలో కృత్రిమ మేధస్సు విప్లవాలని సృష్టిస్తుంది. సాఫ్ట్‌వేర్ రంగం అనేది గత రెండు దశాబ్దాలుగా భారత దేశం వంటి దేశాలకు అభివృద్ధికి ప్రధాన నడిపిన శక్తి. కోడింగ్, డేటా ప్రాసెసింగ్, బాక్స్ ఫిక్సింగ్, డేటా ఎంట్రీ, క్లైంట్ సపోర్టింగ్ ఫోన్‌కాల్స్ అంటే విభిన్న పనులుపై ఆధారపడిన రంగం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఈ మార్పు ఎంతో ఉన్నప్పటికీ ఉద్యోగాల భద్రతపై గంభీరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తుతుంది. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ డెవలపర్ కావాలంటే అనేక భాషలు నైపుణ్యం అవసరం కానీ ఇప్పుడు పైలెట్ టూల్స్‌ని ఉపయోగించి ఏఐ కోడ్స్ సృష్టించడం మాత్రం చాలా సులభం. కొన్ని సందర్భాల్లో చిన్న మొబైల్ యాప్ పూర్తిగా ఏఐ సహాయంతో తయారవుతున్నాయి. వైద్యరంగంలో కూడా ఏఐ పాత్ర కీలకంగా మారింది. మానవాళి భద్రతకు కేంద్ర బిందువుగా మారింది. ఒకప్పుడు డాక్టర్ల కృషి, పరీక్ష పద్ధతులు, రోగి పరిచర్యలే వైద్యవ్యవస్థ నడిపించేది. కానీ ఇప్పుడు కృత్రిమ మేధస్సు ఈ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఇది ఆరోగ్య పరిరక్షణకు కొత్తదారులను తీసుకొస్తూ ప్రతి దశలో వేగాన్ని కచ్చితత్వాన్ని నమ్మకాన్ని పెంచుతుంది. మానవ తప్పిదాలను తగ్గించడంతోపాటు గ్రామీణ ప్రాంతంలో సైతం వైద్య సేవలను విస్తరించినందుకు ఈ సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తుంది. వైద్యుల పరిరక్షణలో పరీక్షల ద్వారా తెలియని అంశాలను ఏఐ ఆధారిత డయాగ్నెటిక్ స్టూల్స్ ఉచితంగా విశ్లేషించగలుగుతుంది. ఉత్పత్తి రంగంలో కూడా ఏఐ పాత్ర ఎక్కువగానే ఉంది. సమకాలిన పరిశ్రమలు ప్రొడక్షన్ రంగం సాఫీగా సమర్థవంతంగా నడవడానికి కృత్రిమ మేధస్సు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. మానవ శ్రమను తగ్గించడమే కాక, ప్రతి దశలో ఖచ్చితమైన వేగవంతమైన సమాచారం అందించడం ద్వారా సంస్థల ఉత్పాదకత పెంచుతుంది. ప్రొడక్షన్ నుంచి లాజిస్టిక్స్ వరకు ఆర్థిక నిర్వహణ నుండి డేటా విశ్లేషణ వరకు ఏఐ ఆధారిత సాంకేతికత సంస్థల మరింత ఆధునికతవైపు దారితీస్తుంది. గతంలో మనుషులు చేతితో తయారు చేసిన స్టాక్ లెక్కింపు తప్పుడు గణనకు దారితీసేది. అయితే ఏఐ ఆధారిత సెన్సార్లు డివైజ్ల ద్వారా నిల్వ ఉత్పత్తుల సంఖ్యను, వాటి వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చు. ఇది నిల్వ తగ్గించడం అధికంగా నిలువ పెట్టడం వంటి పొరపాట్లు నివారించి ఖర్చులను తగ్గిస్తుంది. ఉత్పత్తి దశలో ప్రగతి ఎటువంటి స్థాయిలో ఉందో ఏ ఆధారంగా సేకరించి తక్షణమే తెలుసుకోవచ్చు. సినిమా రంగంలో చలన చిత్రరంగంలో ఏఐ తెచ్చిన విప్లమాత్మక మార్పులు ప్రస్తుతం టెక్నాలజీ సామర్థ్యాలు పూర్తిగా తిరగరాస్తున్నాయి. సినిమాల రూపకల్పన నిర్మాణం ఎడిటింగ్, గ్రాఫిక్స్, డబ్బింగ్, నటీనటుల ముఖరూప సృష్టి మొదలైన విభాగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం విపరీతంగా పెరిగింది. సినిమాల్లో గ్రాఫిక్స్ ఒక ముఖ్యమైన భాగం అయింది. వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న స్టార్ట్ అప్స్ నుండి భారీ మల్టీనేషన్ కంపెనీ వరకు ఏఐఆధారిత టూల్స్ వాడి వ్యాపారాలమరింత సమర్థవంతంగా, ఖర్చు తగ్గిస్తూ మార్కెట్లో ముందంజలో నిలబడుతున్నారు. ●

# సూడాన్ విపత్తుకు బాధ్యులెవరు?

డి జయరాం

రెండువేల ఇరవైఐదు ఆగస్టు 31న సూడాన్‌లోని మారుమూల గ్రామం తరాసిన్‌లో జరిగిన ఘోర కొండచరియల విపత్తు, కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు. ఇది వాతావరణ మార్పు, అంతర్యుద్ధం, ప్రభుత్వాల నిస్సహాయ వైఖరివల్ల సంభవించిన ఒక విషాదపరిణామం. ఒకవారం పాటు కురిసిన భారీ వర్షాలు ఈ విపత్తుకు కారణమైనప్పటికీ, దాని తీవ్రత, దానిపై వచ్చిన స్పందనలు అంతర్జాతీయ, స్థానిక రాజకీయాల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇలాంటి సంక్షోభాలను మనం ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విపత్తుకు కారణాలు వర్షం, అంతర్యుద్ధం, నిస్సహాయత. తరాసిన్ గ్రామం విపత్తుకు గురికావడానికి శాస్త్రీయ కారణం స్పష్టంగా ఉంది. జెబెల్ మర్రా పర్వతంలోని తూర్పు వాలులలో ఒక వారం పాటు కురిసిన భారీవర్షాలు, అక్కడి నేలను, రాతి పొరలను పూర్తిగా తడిపివేసి, భారీగా కూలిపోవడానికి దారితీశాయి. ఇలాంటి ఘటనలువాతావరణ మార్పుల వల్ల ఇప్పుడు సాధారణం అవుతున్నాయి. అయితే, తరాసిన్ విషాదాన్ని ఇతర విపత్తుల నుండి వేరు చేసే ఒక ముఖ్యమైన అంశం ఉంది. అదే సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం. మర్రా పర్వతాలు ఒక తిరుగుబాటు గ్రూపు ఆధీనంలో ఉన్నాయి. ఈ రాజకీయ వాస్తవం సహాయక చర్యలకు పెద్ద ఆటంకంగా మారింది. ఈ ప్రాంతంలోని భద్రతా సమస్యలు ఐక్యరాజ్యసమితి, డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి అంతర్జాతీయ సహాయ సంస్థలు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కష్టతరం చేశాయి. ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు, రాజకీయ నాయకులుత్వరగా ప్రకటనలు చేసి ఇతరులపై నిందలు వేయడం సహజం. తరాసిన్ విషయంలో, ప్రాంతాన్ని పాలించే తిరుగుబాటు గ్రూపు మొదట విపత్తును వెల్లడించింది. వారి తక్షణ స్పందన, సహాయం కోసం పిలుపు అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాయి. మరోవైపు, దార్ఫర్ సైన్యంఅనుసంధాన గవర్నర్, ఈ సంఘటనను 'మానవతా విషాదం'గా అభివర్ణించారు. కానీ ఈ ప్రకటనలు, సమస్యకు మూల కారణమైన రాజకీయ, భద్రతా అంశాలను పరిష్కరించలేకపోయాయి. తరాసిన్ విషాదం రాజకీయ మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న లోతైన అంతరాన్ని బయటపెట్టింది. తిరుగుబాటు గ్రూపులు లేదా ప్రభుత్వ అధికారులు తరచుగా విపత్తు స్పందనలను వారి సొంత అజెండాల కోసం ఉపయోగిస్తారు. ఈ తిరుగుబాటు గ్రూపు తమ పాలనకు చట్టబద్ధతను, అంతర్జాతీయ మద్దతును పొందాలని ప్రయత్నిస్తే, సూడాన్ ప్రభుత్వం తమ అంతర్యుద్ధ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందించే అవకాశం ఉంది. ఈ రాజకీయ ఆటలో బాధితులైన తరాసిన్ ప్రజలు కేవలం పావులుగా మిగిలిపోయారు. ఇలాంటి విపత్తుల నుండి బయటపడాలంటే, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలి. కేవలం లక్షణాలను మాత్రమే కాకుండా, సమస్యలకు మూల కారణాలను పరి



ష్కరించే సమగ్ర విధానాలు అవసరం. తరాసిన్ విషాదం నుండి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు కావాలంటే, కేవలం తాత్కాలిక సహాయక చర్యలు సరిపోవు. సూడాన్ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రాజకీయ అస్థిరత, అంతర్యుద్ధం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఒకేసారి పరిష్కరించే వ్యూహాలు అవసరం. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం, అత్యవసర సహాయక చర్యలకు అతి పెద్ద ఆటంకం. తరాసిన్ వంటి ప్రాంతాలకు చేరుకోవడానికి అంతర్జాతీయ సంస్థలకు సాధ్యం కావడం లేదు. ఇది ఒక తీవ్రమైన మానవతా వైఫల్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఐక్యరాజ్యసమితి, ఆఫ్రికన్ యూనియన్ వంటి సంస్థలు సూడాన్ సాయుధ దళాలు, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ తో చర్చించి, విపత్తు ప్రభావిత ప్రాంతాలలో సహాయం అందించడానికి తాత్కాలికంగా కాల్పుల విరమణను ఏర్పాటుచేయాలి. మానవతా సహాయం సురక్షితంగా ప్రజలకు చేరేలా ఒక తటస్థ, మూడవ పక్షం పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఇది తిరుగుబాటు గ్రూపులు, ప్రభుత్వ దళాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు తోడ్పడుతుంది. అలాగే, మర్రా పర్వతాల వంటి తిరుగుబాటు గ్రూపుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలకు సహాయం అందించడానికి, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. సూడాన్ తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలకు గురవుతోంది. కరువులు, వరదలు, ఇప్పుడు కొండచరియల వంటి విపత్తులు సర్వ సాధారణమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, జెబెల్ మర్రా వంటి పర్వత ప్రాంతాలలో అడవుల నరికివేతను ఆపడానికి, నేల క్షీణతను నివారించడానికి పెద్దఎత్తున అటవీకరణ కార్యక్రమాలను చేపట్టాలి. స్థానిక మొక్కలను నాటడం ద్వారా నేల స్థిరీకరణను పెంచవచ్చు. అనూహ్యంగా కురుస్తున్న భారీ వర్షాల నుండి వచ్చే వరదలను నివారించడానికి, మెరుగైన జల నిర్వహణ వ్యవస్థలను, డ్రెయినేజీ నిర్మాణాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా, వాతావరణ మార్పుల వల్ల సంభవించే విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే హెచ్చరించడానికి, గ్రామీణ ప్రాంతాలకు చేరువయ్యేలా సరళమైన, సమర్థవంతమైన సమాచార, హెచ్చరికవ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సూడాన్ వంటి దేశాలలో ప్రభుత్వ, తిరుగుబాటు గ్రూపుల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల విపత్తు నిర్వహణ చాలా బలహీనంగా ఉంది. దీనిని మెరుగుపరచడానికి, తిరుగుబాటు గ్రూపుల వంటి స్థానిక పాలక సంస్థలకు విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై శిక్షణఇవ్వడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం అందించాలి. ఇది ప్రజ లకు తక్షణ సహాయం అందించడానికి వీలుకల్పిస్తుంది. శిథిలాల నుండి మృతదేహాలను, ప్రాణాలతో ఉన్నవారిని వెలికితీయడానికి అవసరమైన భారీ యంత్రాలు, శోధన, రక్షణ పరికరాలను అందించాలి. చివరిగా ఐక్యరాజ్యసమితి వంటిసంస్థలు, సూడాన్‌కు ప్రత్యేకంగా విపత్తు నిర్వహణకు నిధులు సమీకరించాలి. ఈ నిధులను అవినీతికి తావు లేకుండా, నేరుగా సహాయక చర్యలకు ఉపయోగించాలి. తరాసిన్ గ్రామం ఒక విషాదకరమైన ఉదాహరణ. కానీ అది సూడాన్ భవిష్యత్తుకు ఒక మేల్కొలుపు కావాలి. రాజకీయ నాయకులు, తిరుగుబాటు గ్రూపులు, అంతర్జాతీయ సమాజం స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల భద్రత, శ్రేయస్సును మొదటి ప్రాధాన్యతగా ఉంచినప్పుడు మాత్రమే ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఆపగలం. ●

Main tab page 111_Main tab page 111.qxd 9/4/2025 8:49 PM Page 1



## దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

ఒంగోలు, ప్రభాతవార్త



స్థానిక దామచర్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కళ్యాణి అధ్యక్షత వహించగా, స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ బి శ్రావణి ఆధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమము దిగ్విజయంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరుగగా, కుమారి బి. శ్రావణి, కుమారి. మహేశ్వరి బాయి ప్రార్థన గీతం ఆలపించారు. [illegible] ఆధ్యాపకులను వేదిక మీదకి ఆహ్వానించగా, విద్యార్థులు పుష్ప గుచ్ఛాలతో వారిని సత్కరించారు. డాక్టర్ డి.కళ్యాణి గురు పూజోత్సవ ప్రాధాన్యత గురించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం గురించి సందేశమిచ్చారు. అనంతరం ఆధ్యాపకులందరూ తమ తమ సందేశాలతో విద్యార్థులను దీవించారు. కుమారి నందన, కుమారి శ్రావణి గురుపూజోత్సవ గేయాలను వీనుల విందుగా ఆలపించారు. అనంతరం విద్యార్థులు ముందు రోజు అధ్యాపకులకు సరదాగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, కుసుమ కుమారి, డాక్టర్ ఇందిర, మంజుల భారతి తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్

- వరుసగా నాలుగోసారి చోటు - జాబితా విడుదల చేసిన మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్

ఒంగోలు, ప్రభాతవార్త



ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత విద్యాసంస్థల (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్ లో వరుసగా నాలుగోసారి సత్తాచాటింది. కేంద్ర విద్యాశాఖ గురువారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ జాబితాలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల జాతీయస్థాయిలో 201 300 బ్యాండ్ లో నిలిచినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. టీచింగ్, లెర్నింగ్, రిసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్ కమ్, క్వాలిటీ ఆఫ్ ఫ్యాకల్టీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర విద్యాశాఖ ఈ ర్యాంకులు కేటాయిస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రిసెర్చ్ లో కూడా అద్భుతమైన శిక్షణ క్విస్ కళాశాల ఇస్తుందని సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఎన్ ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో వరుసగా చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్విస్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ శిక్షణ, రిసెర్చ్ వర్క్ తదితర అంశాలకుగాను రాష్ట్ర స్థాయిలో సైతం ఎన్నో అవార్డులను పొంది, ఉత్తమ కళాశాలగా నిలిచిందని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు.

## కొత్తపట్నం తాసిల్దార్ సంతకం ఫోర్జరీ.? ..

కొత్తపట్నం. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



అదాని ప్రైవేట్ బ్యాంకులో హౌసింగ్ లోన్ ఇప్పించుట కొరకు కొత్తపట్నం మండల తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తాసిల్దార్ ఎండార్స్మెంట్ లెటర్ ఇచ్చినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే అల్లూరు గ్రామానికి చెందిన మేడికొండ పొట్టియ్య/ అంకయ్య లోను కోసం రహీం అనే వ్యక్తిని సంప్రదించగా అతను ఒంగోలు 60 అడుగుల రోడ్లో ఉన్న ఆదాని ఫైనాన్స్ నందు హౌసింగ్ లోన్ తీసుకోవడం కోసం అదాని ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన ఎంప్లాయ్ స్టీఫెన్ ను రహీం అనే వ్యక్తి సంప్రదించగా లోను కొరకు కావలసిన డాక్యుమెంట్ల కొరకు స్టీఫెన్ అనే వ్యక్తి భాష అనే వ్యక్తిని సంప్రదించినట్లు, భాష అనే వ్యక్తి ఫోర్జరీ చేసి స్టీఫెన్ కు ఇచ్చినట్లు సమాచారం. రహీం, స్టీఫెన్ అనే వ్యక్తి అధిక మొత్తం లో వసూలు చేసి భాషని కలవగా సంబంధిత డాక్యుమెంట్స్ కొత్తపట్నం తహసిల్దార్ కే శాంతి సంతకాన్ని ఫోర్జరీ చేసి స్టాంపును ఫోటోషాప్ ద్వారా తయారుచేసి ఎండార్స్మెంట్ లెటర్ సిద్ధం చేసి అదాని ఫైనాన్సు కు పంపినట్లు తెలిసింది. అయితే ఫైనాన్స్ కంపెనీ సహజంగా లోన్ ఇవ్వడానికి బెన్ఫిషర్ ఇంటికి వెళ్లి ఇంటిని , డాక్యుమెంట్లు పరిశీలన చేసి మంజూరు చేయడం జరుగుతుంది. ఈసారి అలా కాకుండా ఇచ్చిన డాక్యుమెంట్ సరైనదా, కాదా అని తెలుసుకోవడం కోసం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం కొత్తపట్నం మండల తహసిల్దార్ ను సంప్రదించి సంబంధిత లెటర్ ను చూపించారు. ఆ లెటర్ పై సంతకం తనది కాదని యాజమాన్యానికి తెలిపి కొత్తపట్నం పోలీస్ స్టేషన్ లో తాసిల్దార్ ఫిర్యాదు చేయడానికి ఎస్ఐ సుధాకర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వాస్తవాలు తెలుసుకోవలసిందిగా ఎస్సై సుధాకర్ ను ఆదేశించినట్లు సమాచారం. తాసిల్దార్ ఈ విషయంపై రెండు రోజులు పాటు తన కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇంటి డాక్యుమెంట్ నెంబర్ 2916 /2023 నెంబర్ గల సర్వే నంబర్ 364 లోని 123 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఇంటికి ఆదాని ఫైనాన్స్ నందు లోన్ ఇప్పించడానికి మధ్యవర్తులైన రహీం, స్టీఫెన్, భాష,అనే వ్యక్తులు ముందుకొచ్చి ఇలా దొంగ డాక్యుమెంట్ సృష్టించారని తెలిసింది. దీనిపై తహసిల్దార్ కే శాంతిని వివరణ కోరగా బ్యాంక్ యాజమాన్యం ను పోలీసులకు ఫిర్యాదు చేయమని తెలిపారు. అయితే సంతకం ఫోర్జరీ అయినది. తాసిల్దార్ది కావున వాస్తవానికి తహసిల్దార్ ఫిర్యాదు చేయాలి అలా కాకుండా బ్యాంకు యాజమాన్యం ను పోలీసులకు ఫిర్యాదు చేయమనడంలో అర్థం లేదని పలువురు అంటున్నారు. ఈ డాక్యుమెంట్ ఆగస్టు నెలలో తయారు చేసినట్లు తెలిసింది. ఈ ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న నేటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలకు దారితీస్తున్నది.

## హెల్త్ క్లినిక్ సెంటర్ సేవలు జాతీయస్థాయిలో గుర్తింపు

కొత్తపట్నం సెప్టెంబర్ 4. ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన హెల్త్ క్లినిక్ సెంటర్ లోని సిబ్బంది సేవలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వివరాల్లోకి వెళితే అల్లూరు ఒకటి అల్లూరు 2 రంగాయపాలెం హెల్త్ క్లిక్ లో పనిచేసే ఎంఎల్ హెచ్పి సి హెచ్ ఓ విధులు చక్కగా ఉన్నట్లు జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వే లో మంచి రాణింపు వచ్చాయి అందు నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. అల్లూరు 1 హెల్త్ క్లినిక్ సెంటర్ నందు సిహెచ్ఓ విధులు నిర్వహిస్తున్నాం బత్తల భారతి అల్లూరు 2 లో త్రినాథ్ రంగాయపాలెంలో ని సిహెచ్ఓ ఝాన్సీ పనిచేస్తున్నారు . వారు రాసిన 500 పేజీల తో కూడిన 100 రికార్డులు లను మూడు రోజులపాటు ఎన్కాస్ బృందం పరిశీలించారు. ఓపి శాతం ఎన్ సి పి ఏఎంసీ పిఎంసి క్యాన్సర్ మెరుగైన వైద్యం అందించడం కోసం ఈ సర్వీస్ ఉపయోగపడుతుందన్నారు. హెల్త్ క్లినిక్ సెంటర్ నందు దాదాపు 105 రకాల మందులు 80 రకాల సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వాణిశ్రీ జిల్లా క్వాలిటీ మేనేజర్ కృష్ణ ప్రసాద్, మురళీకృష్ణ ఎన్సీపీ కోఆర్డినేటర్ భగీరథ కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి శ్రావ్యా డాక్టర్ మహేష్ యూ డి సి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

ఒంగోలు, ప్రభాతవార్త




స్థానిక మంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీకళాకళాశాలలో గురువారం సైబర్‌నేరాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ వై సత్యనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టి హేమంత్, ఎస్‌కె రియాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంప్యూటర్లు నెట్‌వర్కలు, డిజిటల్ పరికరాలను ఉపయోగించి డబ్బు సంపాదిండం, వ్యక్తులతో, సంస్థలను సమాచారాన్ని దొంగిలించడం ప్రైవసీని ఉల్లఘించడం వంటి నేరాలు జరుగుతున్నాయన్నారు. వాటిపట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. కంప్యూటర్‌లో భద్రత సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్‌చేసుకోవాలన్నారు. మాకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చేలింకులను క్లిక్‌చేయకండి, ఆఫ్‌లైన్ ఆన్‌లైన్ రెండింటిలోనూ మా రక్షణ అవగాహన మొదటి అస్త్రమని గుర్తుంచికోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధ్యాపకులు టి రాజేంద్రబాబు, పి నీలిమ, పి రవితేజ, ఎస్‌కె నిరూపా, అధ్యాపకులు జోసఫ్, చంద్రరావు, చిరంజీవి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ మంత్రి శిద్దాకి ఆహ్వానం

ఒంగోలు, ప్రభాతవార్త



ఒంగోలు,ఈనెల 14వ తేదిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దర్శికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఆదివారం దర్శి పట్టణం శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావుని, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మావతిని ముఖ్యఅతిధులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవం చేయబోతున్న బొగ్గవరపు సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మల్లి, మల్లికార్జున తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# తవ్వేస్తాం దోచేస్తాం అడ్డొస్తే గుద్దేస్తం

- ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు
- రెవిన్యూ, మైనింగ్ అధికారుల అండదండలతోనే
- విచ్చలవిడిగా చీరాల నియోజకవర్గంలో ఇసుక దోపిడీ
- వాటలో నాకిం..? నీకింత..?
- సహజ సంపని దోచేస్తున్న ఇసుక దోపిడి దారులు







చీరాల టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

చీరాల నియోజకవర్గంలో రాత్రి, పగలు తేడా లేకుండా వందలాది ఇసుక ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇష్టాను సారంగా పంట పొలాలను తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల పరిధిలో సచివాలయాలు ముందు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే సచివాలయ ఉద్యోగులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం పట్ల ముడుపులు అందుతున్నా యన్న అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక ఎత్తైతే పోలీస్ స్టేషన్ ముందు నుంచే రోజువారి వందలాది ఇసుక ట్రాక్టర్లు ఎటు వంటి రసీదులు లేకుండా అక్రమంగా వందల ట్రాక్టర్లు ద్వారా అక్రమంగా ఇసుక తరలిపోతుంటే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ముడుపులు అందుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతర ప్రాంతాలకు తరలించడానికి ప్రభుత్వ సహజ సంపదను అక్రమంగా ఇసుకాసురులు యథేచ్ఛగా దోచేస్తున్నారు. వేటపాలెం,బోయినవారి పాలెం, ఈపురుపాలెం ఆటోనగర్ సమీపంలోని అసైన్డ్ భూములలో, పుల్లరి పాలెం, రామాపురం, ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల నుంచి ఇసుకను ఎటువంటి అనుమతులు లేకుండా యంత్రాలతో తవ్వి ట్రాక్టర్లు టిప్పర్లతో,చీరాల నుండి. బాపట్ల చీరాల చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తున్నారు. లారీకి రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకూ అమ్మి సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంత జరిగినా అధికారులకు చలనం లేకుండా పోయిందని చూసిన చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఈ వ్యవహారంలో ఆవుల అశోక్, ఆనంద్, వెంకటేష్ కనుసన్నల్లోనే..! జరుగుతుందని చీరాల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. వారి ట్రాక్టర్లతో పాటు ఆయా గ్రామాల ట్రాక్టర్ యజమానులతో మమేకమై సహజ సంపద ఇసుకను దోచేస్తున్నారు. వారి ట్రాక్టర్లు సీజ్ చేస్తే గాని ఈ ఇసుకఅక్రమరవాణా అరికట్టలేమని బహిరంగంగానే చెబుతున్నారు. ఎవరైనా అడ్డగించి ఆపి అడిగితే పోలీసులకు, రెవెన్యూ అధికారుల కు వారానికి డబ్బు కడుతున్నట్లు చెబుతూ దుర్భాషలాడి, ఏ అధికారులతో చెప్పుకుంటే ఏమీ పీకేది లేదని సమాధానం వస్తుందని స్థానికులు అంటున్నారు.అడిగే వారు లేరనే ఉద్దేశ్యంతో ఇష్టాను సారంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా విషయానికొస్తే అధికారుల అండదండలతోనే ఇసుక అక్రమరవాణా జరుగుతో గ్రామస్తులు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాలో కూడా స్థానిక నాయకుల హస్తం ఉందని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్ర మంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ట్రాక్టర్ యజ మానులు నాయకులకు ఫోన్లు చేసి ఆ నాయకులు అధికారులకు ఫోన్లు చేసి, కేసులు లేకుండా పంపించే దిశగా అధికారులు పనిచేస్తు న్నారు.ఒక వేల ఎక్కడో ఒకదగ్గర ఒకటిరెండు ట్రాక్టర్లను పట్టుకున్నా నాయకులు ఫోన్‌చేసి విడిపించడంతో తమకెందుకు అని అధికా రులు కూడా వదిలేసున్నట్లు తెలిస్తోంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చీరాలలో ఇసుక అక్రమరవాణాను అరికట్టాలని, ప్రభుత్వ సహజ సంపదను కాపాడి ఇసుకాసురులను గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, ప్రభాతవార్త



అవసరమైన వైద్యులను సిబ్బందిని నియమించు కొని మెరుగైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలని ఒంగోలు జీజీహెచ్ అధికారులను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పీడియాట్రిక్స్, గైనకాలజీ విభాగం ద్వారా అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సిబ్బంది ఖాళీలు, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఖాళీగా ఉన్న పోస్టులలోకి డిప్యూటేషన్ ప్రతిపాదికన వైద్యులను తీసుకోవాలని, ఈ దిశగా ఆసక్తి గల వారి నుంచి విల్లింగ్ లెటర్స్ తీసుకోవాలని చెప్పారు. వాటి ఆధారంగా జిల్లాలోని పరిస్థితిని తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. పోస్టుల ను భర్తీ చేయాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఔట్‌సోర్స్ ప్రాతిపదికన భర్తీ అయ్యి, ఎలాంటి ఆమోదం లేకుండా సెలవు పెట్టిన వారిని తొలగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దిష్ట విధుల్లోకి తీసుకున్న వారితో ఆ పనులే చేయించాలని చెప్పారు. ఐసీయూ, ఎంఎన్‌సీయు విభాగాలలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఫైర్ ఆడిట్, పారిశుధ్యం, సెక్యూరిటీ, తాగునీటి వసతులైనా ఆమె ఆరా తీశారు. ఈ సావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యాలరావు, ఆయా విభాగాల వైద్యులు, చీమకుర్తి, సీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పురమిత్రకు చెబుదాం..

ఒంగోలు, ప్రభాతవార్త

ఒంగోలు, ప్రభాతవార్త పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తెలుసుకుని వాటిని పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. యాప్ ద్వారా సమస్యలు తెలియజేస్తే సంబంధిత సిబ్బంది స్పందించి పరిష్కారానికి చర్యలు చేపడతారు. ప్రజారోగ్యం, పారిశుధ్యం, నీటి సరఫరా పట్టణ ప్రణాళిక, పరిపాలన, ఇంజనీరింగ్, వీధి దీపాలు, రెవెన్యూ, పైపులైన్ లీకేజీలు, అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములు ఇలా 8 విభాగాల్లో 119 పౌర సేవలు పొందవచ్చు. పట్టణాల్లోని సమస్యలను నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాల్సి పని లేకుండా సేవలను యాప్ ద్వారా పొందవచ్చు. యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అకౌంట్ నమోదు చేసుకుంటే గ్రీవెన్స్ అని వస్తుంది. ఫిర్యాదులు నగర, పురపాలక ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయి. సమస్యను చిత్ర రూపంలో అప్లోడ్ చేయవచ్చు. ఈ ఫిర్యాదులన్నీ ఏపీ పురపాలక ఎంప్లాయిస్ యాప్‌కు చేరుతాయి. ఈ సమస్యలకు వెంటనే పరిష్కారం ఆ ప్రాంతాలకు వచ్చి అధికారులు చర్యలు తీసుకుంటారు.

# రోడ్డెక్కినా వైసీపీ..మాస్టర్ ప్లాన్‌తో కూటమి జోరు

- మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి - మూడు నెలల ముందుగా ఎన్నికల కసరత్తు

ఒంగోలు, ప్రభాతవార్త



ఏపీలో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతుంది. కూటమి ప్రభుత్వం వైసీపీని పూర్తి స్థాయిలో రోడ్డున పడేయాలని పథకం వేసుకుంటుంది. ఇప్పటి వరకు ఆ పార్టీ క్యాడర్ ఆనందిస్తున్న చిన్న పెద్ద పదవులన్నింటిని ఊడగొట్టేందుకు సన్నాహాలు ముమ్మరం అయ్యాయి. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ముందుగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో వైసీపీకి దెబ్బపైదెబ్బ తగలబోతుంది. ఎన్నికల కమీషనర్ నీలం సాహ్నీ ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టారు. ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, ఇతర ఏర్పాట్లను డిసెంబర్ లోపు పూర్తి చేయమన్నారు. జనవరిలో షెడ్యూల్ ప్రకటించి పంచాయతీ, పరిషత్ ఎన్నికలను ముందుగా, తరువాత మున్సిపల్ ఎన్నికలను జరపనున్నారు. చట్టం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే నిర్వహించే వీలుంది. ఆ అవకాశాన్ని ఈసారి ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదంతా ఎందుకు అనేది ఇప్పుడు హాట్ టాపిక్. అసలు వైసీపీ ఈ మధ్య పులివెందులలో ఘోరపరాజయం చవిచూసింది. కేడర్ ధైర్యం కోల్పోయింది. ఏకంగా బలమైన కడపలోనే ఓటమి అంటే ఆ పార్టీ మానసికంగా చిత్తుగా మారిందని చెప్పవచ్చు. అప్పట్నించి వైసీపీ ఎక్కడా పోటీ చేయకపోవడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికలు సహా అన్ని చోట్ల బహిష్కరణకే ప్రాధాన్యమిస్తూ అధికార దుర్వినియోగం జరుగుతుంది అంటూ తప్పించుకుంటుంది. కానీ ఇక్కడే అసలు చిక్కు. స్థానిక సంస్థల ఎన్నికలు అన్ని సీటు సీటుగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం కూడా కేడర్‌కు పాజిటివ్ ఎనర్జీ ఇచ్చేలా ప్రజల్లో తమ బలాన్ని ప్రదర్శించేలా ముందుగానే ఎన్నికలను జరపాలని ఫిక్స్ అయింది. ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయకపోతే బలహీనతే కారణమే ట్యాగ్ పడుతుంది. పోటీ చేస్తే మరింత పరాభవం తప్పదన్న భయంతో ఉంది. ఇలా ఎటు పోతే అటు కష్టమనే స్థితిలో వైసీపీకి చిక్కుకుపోయింది. రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చి 17కు మున్సిపల్, స్థానిక సంస్థల పదవి కాలం ముగియనున్నందున ముందుగా ఎన్నికలకు సిద్ధం అవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్నీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి బుధవారం లేఖ రాశారు. ఎన్నికల సన్నాహాల షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు. ముందుగా పంచాయతీ అప్‌గ్రేడేషన్, సమీపంలో ఉన్న పంచాయతీలను మున్సిపల్, స్థానిక సంస్థల్లో విలీనం చేయడం తదితర కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. 123 పట్టణ, స్థానిక సంస్థలకు గాను గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 75మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఆ ఏడాది మార్చి 18న మొదలైన వారి పదవి కాలం వచ్చే ఏడాది మార్చి 17 నాటికి ముగియనుంది. రెండో విడతలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 12 మున్సిపాలిటీలు, నగర పంచాయతీ ఎన్నికలుల నవంబర్ 2021లో జరిగాయి. ఈ 13 స్థానిక సంస్థలకు వచ్చే ఏడాది నవంబర్ 21తో గడువు ముగుస్తుందని తెలిపారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు 2017 ఆగష్టు, సెప్టెంబర్‌లో ఎన్నికలు జరిగాయి. 2022 సెప్టెంబర్‌కు వాటి గడువు ముగిసింది. మిగిలిన శ్రీకాకుళం, రాజమండ్రి, మంగళగిరి, తాడేపల్లితో పాటు 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు న్యాయపరమైన సమస్యలు వల్ల ఎన్నికలు జరగలేదు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, 1955 ప్రకారం సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు సభ్యుల పదవీ కాలం పూర్తయి మూడు నెలల లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. డీలిమిటేషన్, రిజర్వేషన్లు, ఖరారు ప్రక్రియను అక్టోబర్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలి. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి. అక్టోబర్ 16 నుండి 15లోపు ఈ సన్నాహాలు పూర్తి చేయాలి. నవంబర్ 1 నుండి 15 దాక రిటర్నింగ్ అధికారులను నియమించాలి. నవంబర్ 16 నుంచి పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసుకుని తుది జాబితా సిద్ధం చేసుకోవాలి. నవంబర్ 30లోగా ఎన్నికల కసరత్తు పూర్తి చేయాల్సి ఉంది. జనవరి 2026 లోపు ఎన్నికలు నిర్వహించాలి. 2026 జనవరి నుంచి గ్రామ పంచాయతీలకు, జూలై నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ఎన్నికల కమీషన్ నీలంసాహ్నీ తెలిపారు. 2014 ముందుకు కూడా అసెంబ్లీ ఎన్నికలకు ముందే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఆ తరహాలోనే ఇప్పుడు కూడా ప్రభుత్వం ముందడుగు వేస్తుంది. కూటమి దృష్టిలో ఇది ఒక్క మాస్టర్ స్ట్రోక్ గ్రామాలు, పట్టణాలు అన్ని తమ ఆధీనంలోకి వస్తే 2029 వరకు వైసీపీ మళ్లీ రావడం కష్టమవుతుందని వ్యూహరచన చేశారు. మొత్తం మీద వైసీపీ ఇప్పుడు రోడ్డెక్కడం ఖాయమైనట్లు ఉంది. పోటీ చేస్తే పరాభావం, బహిష్కరిస్తే పరువు పోతుంది. రెండు వైపులా దెబ్బతినే పరిస్థితి. ఇలాగే కొనసాగితే వైసీపీకి స్థానిక ఎన్నికల్లో లెక్కలే ఉండవన్నది స్పష్టమే.

6_6.qxd 9/5/2025 12:56 AM Page 1



# బాలికల హక్కులను గుర్తుంచుకోండి

**- సాంకేతికతను సద్వినియోగం చేసుకోండి - సీడీపీఓ సుధా**




**బల్లికురవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

బాలికలు రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించే హక్కులను గుర్తించి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సంతమాగులూరు సీడీపీఓ సుధా అన్నారు. గురువారం మండలంలోని వి.కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన కిషోర వికాసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాల బాలికలను వేరు వేరు సమూహాలుగా ఏర్పరిచారు. పాఠశాలలో మొదటిసారిగా ఏర్పరిచిన కిషోర వికాస కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను, లక్ష్యాలను, ఆమె విద్యార్థులకు వివరించారు. బాల, బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యం, పోషణ, మానవ అక్రమ రవాణా, సాంకేతికతను దుర్వినియోగం చేసుకోవడం ద్వారా భావి జీతాలు ఎలా దుర్భరమవుతాయనేది వివరించారు. బాల్య వివాహాలు, నైపుణ్య అభివృద్ధి తదితర అంశాల గురించి నెలకి రెండు శనివారాలు బాల బాలికలకు వివరించడం జరుగుతుందన్నారు. గతంలో ప్రతి పాఠశాల, జూనియర్ కాలేజీ నుంచి ఒక నోడల్ ఉపాధ్యాయుడిని గుర్తించి వారికి తగు శిక్షణనివ్వడం జరిగిందని, ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ప్రతి పాఠశాలలో ఈ మోడల్ టీచర్ కన్వీనర్‌గా వ్యవహరించబడతారన్నారు. ఈ విధమైన కార్యక్రమాల నిర్వహణ ద్వారా బాలబాలికలు వారికి భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి అనే సామర్థ్యాలను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసు జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయనిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మీ, రోజా, చిన్నమ్మాయి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకి కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. అనంతరం గర్భవతులకు సీమంతం జరిపి, టేక్ హోమ్ రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**బల్లికురవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

గ్రామాలలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని,విధిగా ప్రజా సమస్యల పట్ల తక్షణం స్పందించాలని ఎంపీడీఓ కుసుమకుమారి అన్నారు. గురువారం ఆమెమండలంలోని అంబడిపూడి, గుంటుపల్లి సచివాలయం లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల పంచాయతీ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరును కూడా ఆమె ఆరా తీశారు. సమయపాలన పాటించకపోయిన, ప్రజలకు అందుబాటులో ఉండకపోయినా, శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 17న మండల సర్వసభ్య సమావేశం

**బల్లికురవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

ఈనెల 17వ తేదీ ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ కుసుమకుమారి తెలియజేశారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విధిగా ఈ సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన స్కీములు

**- 49 లిఫ్టు ఇరిగేషన్ స్కీములను పునరుద్దరించాలని వినతి**

**- 50 వేల ఎకరాలకు నీరందుతుందని వెల్లడి**

**- గతంలో సీఎం చంద్రబాబు దృష్టికి సమస్య - సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల**



**మార్టూరు, సెప్టెంబర్ 4 ,ప్రభాతవార్త**

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలోని లిఫ్టు ఇరిగేషన్ స్కీములన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన స్కీములు కనీస మరమ్మత్తులు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో మొత్తం 49 లిఫ్టు ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని, వీటిలో ఏపీ ఎస్ఐడీసీ ఆధ్వర్యంలో 37, ప్రైవేటుగా 12 లిఫ్టు ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 48,373 ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. గతంలో ఈ స్కీముల ద్వారా నిర్విరామంగా నీరు అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత ఐదేళ్ల ఈ స్కీములను పట్టించుకున్న నాథుడు లేడని, స్కీములు అన్ని శిథిలావస్థకు చేరి పని చేయడం లేదని సాగునీరు లేక రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత నిధులతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన స్కీముల పునరుద్దరణకు అంచనాలు రూపొందించినట్లు వెల్లడించారు. పర్చూరు నియోజకవర్గంలో లిఫ్టు ఇరిగేషన్ పథకాల పునరుద్దరణకు అవసరమైన నిధుల మంజూరుకు చేసి వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఏలూరి మంత్రిని కోరారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఈ లిఫ్టు ఇరిగేషన్ స్కీముల సమస్యను వెల్లడించినట్లు దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మొత్తం 49 స్కీముల పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ప్రధానంగా స్కీములకు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, పంప్ సెట్లు, పైపులైన్లు, ఎలక్ట్రికల్ సామాగ్రి దెబ్బతిన్న తక్షణమే మరమ్మత్తులు అవసరమని చెప్పారు. ఈ పనులు చేపడితే ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రైతులు, కౌలు రైతులు లబ్ధిపొందుతారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. దీనికి మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు.

## పార్టీ అభివృద్ధికై చిత్తశుద్ధితో కృషిచేసిన వ్యక్తి యోగానంద్

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**రాచర్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ అభివృద్ధికై చిత్తశుద్ధితో కృషిచేసిన వ్యక్తి రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కటిక యోగానంద్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గ్రీనింగ్‌అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన రాచర్ల టిడిపి అధ్యక్షులు కటిక యోగానంద్ గురువారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి యోగానంద్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం మనం కష్టపడి పనిచేసిన సేవలు పదవులు వచ్చేలా చేస్తాయని తెలిపారు. పార్టీ అభివృద్ధికోసం కష్టపడిన ఏ ఒక్కరిని కూడా పార్టీ మరచిపోదని అందుకు నిదర్శనం యోగానంద్ ఎంపిక అన్నారు. యోగానంద్ డైరెక్టర్ బాధ్యతతో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. కటిక యోగానంద్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పార్టీ అధినాయకత్వానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ దుత్త బాలీశ్వరయ్య, రాచర్ల సొసైటీ బ్యాంకు ఛైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, బత్తిని వెంకటేశ్వరరావు, శిరిగిరి వెంకటపతి, కాశిరెడ్డి, శంకర్ నాయుడు, శ్రీను, సనా, కళ్యాణ్, పాపిశెట్టి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద ఎస్సీ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ బోనేని



**కొమరోలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని తాటిచెర్ల పంచాయితీ హసనాపురం గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన నిరుపేద అయిన కూకుట్ల భూపాల్ కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు గురువారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కూకుట్ల భూపాల్, ఆయన సతీమణి ఇటీవల కూలిపనులకు వెళ్ళి తిరిగి ఇంటికి రోడ్డుమార్గంలో బైక్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో యాక్సిడెంట్ జరిగి కాలు పూర్తిగా విరిగి పోవడంతో స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు వైద్యపరీక్షలు చేసి ఒక కాలు పూర్తిగా తొలగించారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారగా గ్రామస్తుల ద్వారా సమాచారమందుకున్న అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భూపాల్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయమందించిన బోనేని వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంధ సేవాసంస్థ సభ్యులు, భూపాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు వి. రమేష్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని చింతగుంట్లహెచ్ డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వి.రమేష్‌కు ఆయన సేవలకు గుర్తుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. 15 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎఫ్ఎల్ఎన్, టీఏఆర్ఎల్ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా పని చేసి గుర్తింపు పొందారు. ఆంగ్ల శిక్షణ కోసం బెంగుళూరుకి, టీఎల్ఎం తయారీ శిక్షణకు మైసూర్ వెళ్లారు. 2023 సంవత్సరంలో స్పందన ఈథ అవార్డు, 2025 లో ఈఈఎంటీ అవార్డును పొందారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, వివిధ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన రమేష్‌ను జనవిజ్ఞాన జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురు స్వామి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# బేస్తవారిపేటలో దారుణ హత్యకు గురైన యువకుడు





**బేస్తవారిపేట, సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**

బేస్తవారిపేటలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడిచేసి తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించారు. స్థానికులు తెలిపిన సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి మృతుడు కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన గాలి చిన్న బ్రహ్మయ్య (24)గా పోలీసులు గుర్తించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ మల్లిఖార్జున తెలిపారు. ఎవరో కావాలని ఉద్దేశపూర్వకంగా యువకుడిని హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన

# విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దోర్నాలలోని ఆరు ఎరువుల షాపులను తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా షాపుల యొక్క లైసెన్స్‌లు, రికార్డ్స్, స్టాక్ ను పరిశీలించి 3 షాపులలో డీలర్స్ స్టాక్ నిల్వలను సరిగా నిర్వహించనందుకు 35.700 మెట్రిక్ టన్నుల ఎరువులు వాటి విలువ 9,84,415 అమ్మకాలు నిలుపుదల చేసి షాపు యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. షాపు డీలర్స్ రికార్డులు సరిగా నిర్వహించాలని, స్టాకు నిల్వలను సరైన వరుస క్రమంలో అమర్చుకోవాల్సిందిగా ఆదేశించారు. అలాగే రైతులకు ఎరువులను సక్రమంగా అందుబాటులో ఉంచాలని కోరారు. షాపులో ఎరువులను కొన్న రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని, రైతులు కూడా షాపు యాజమాన్యం నుండి రసీదు పొందాలని సూచించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎన్ఎస్ఎస్ అపర్ణ, తహసీల్దార్ వీఎస్ పాల్,మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్‌నాయక్,అసిస్టెంట్ జియాలజిస్టు ఎన్.అనిత, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## మంచి అలవాట్లను అలవరచుకుని భవిష్యత్తులో రాణించాలి

**- డివిజనల్ అటవీశాఖ అధికారి సందీప్ కృపాకర్**

**- జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం**



**మార్కాపురం రూరల్, సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**

స్థానికడాక్టర్‌శ్యామ్యూల్‌జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం డివిజన్ ఫారెస్ట్ అధికారి జి సందీప్ కృపాకర్ విచ్చేసి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సందీప్ సందేశంలో విద్యార్థులకు సమయపాలన, గోల్ సెట్టింగ్ అనే అంశాలతోపాటు ఇంజనీరింగ్ అంటే ఏమిటి, ప్రస్తుత సమాజం ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి ఎటువంటి పరిష్కారాలు కోరుతుందో విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థి లోకం ఇన్ఫర్మేషన్ ఓవర్‌లోడ్ స్థితిలో ఉందని మరి జీవితంలో రాణించాలంటే డిజిటల్ సన్యాసం మంచి మార్గమని, ఎవరైతే మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గిస్తారో వాళ్ళు భవిష్యత్తులో రాణించగలుగుతారని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు ఫిజికల్, మెంటల్ హెల్త్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు. అలవాట్లు అనేవి చాలా పవర్‌ఫుల్‌అని మంచి అలవాట్లను అలవరచుకొని విద్యార్థి దశలో రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు.ప్రస్తుతం విద్యార్థులకు చదువు ఒక్కటే ముఖ్యమని చెడు రిలేషన్‌షిప్ ద్వారా సమయాన్ని, డబ్బును,శక్తిని కూడా వృధా చేసుకుంటారని, విద్యార్థులు అటువంటి రిలేషన్‌షిప్‌లో ఉండకూడదని కోరారు. మొత్తం 300మంది నూతనంగా కళాశాలలో బిటెక్ చేరిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో మంచి ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డీన్ అకాడమిక్స్ వివిధ విభాగాధిపతులు, ఫస్ట్ బిటెక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మంచి ప్రేరణ పొందారు.

## ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

**- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తి.సుబ్బరాజు**

**అద్దంకి,సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ అద్దంకి సర్కిల్ ఇన్స్పెక్టర్ తి.సుబ్బరాజు..మిలాద్ ఉన్ నబీ" శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ జాతికి ఆదర్శమన్నారు. సామరస్యం, సోదరభావం , ఇతరుల పట్ల ప్రేమ ప్రవక్త చూపిన మార్గాలని, ఆ మార్గాలలో ప్రజలందరూ నడవాలన్నారు.మిలాద్‌ఉన్‌నబీ పండుగ ప్రజల్లో సోదరభావం,సహనం, కరుణ, ఐక్యతలను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.

# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి



**చీరాల టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

యువకుడు అనుమాన స్పద స్థితిలో మృతిచెంది చిల్లచెట్లలో కనిపించిన సంఘటన పట్టణంలోని హరీష్ పేటలో గురువారం వెలుగు చూసింది. అందిన వివరాల మేరకు.. పట్టణంలోని హరీష్ పేటలో నివాసం ఉంటున్న పేర్లి కోటేశ్వరరావు(40) పెయింట్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ అదే పేటలో చిల్లచెట్ల మధ్యలో శవమై స్థానికులకు కనిపించాడు.ఇక్కడ నాతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చుట్టు పక్కల వారిని విచారించారు. ఉద్దేశాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పర్చూరు. సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పర్చూరు నియోజక వర్గంలోని ఎద్దనపూడి మండలం జాగర్లమూడి గ్రామంలోని ఏఎస్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యద్దనపూడి ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ - 2 చిలుకూరి గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవంగా భావించే గురువులను పూజించడం విద్యార్థులకు ఎంతో మంచిది అని వారు చెప్పి మంచి మాటలను విద్యార్థులు తప్ప పాటించాలని, ఈ రోజు రోటరీ క్లబ్ వారు గురువులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్‌కు ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పది మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొల్లా విజయ్ కుమార్, రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగ భైరు శ్రీనివాసరావు, సభ్యులు కారుమూడి సుబ్బారెడ్డి, కొల్లా సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

**పొన్నలూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

పొన్నలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో గెస్ట్‌లెక్చరర్‌గా పనిచేయుటకు అర్హత కలిగిన వారుదరఖాస్తు చేసుకోవాలని పిన్సిపాల్ జి.రాజేంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించేందుకు 50 శాతం మార్కులతో గుర్తింపు పొందిన యూనివర్శిటి నుండి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. అర్హత,ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వతేది లోగా తమ పూర్తి బయోడేటాతో కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కరెన్సీ నోట్లతో గణేష్



**దొనకొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

గణేష్ మహోత్సవ కమిటీ స్టేట్ బ్యాంక్ రోడ్ అనగా ఈ సంవత్సరం నూతనంగా నిర్మాణం చేసినటువంటి ముఖద్వారా ఆర్సి స్టేట్ బ్యాంకు రోడ్డును నందమూరి తారక రామారావు రహదారిగా నామకరణ జరిగినది ఈ సంవత్సరం గణేష్‌ఉత్సవ కమిటీ వారు నిర్వహించేటు వంటి ఎనిమిదవ రోజు కార్యక్రమంగా స్వామివారికి ఘనంగా 60 లక్షల రూపాయలతో స్వామివారికి కరెన్సీ నోట్లతో అంగరంగవైభవంగా అలంకరించబడింది అలాగే భక్తులకు ఉల్లాసపరితంగా పూజ అనంతరం ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భక్తులందరినీ ఆనందింపజేశారు .

# నూతన బస్సును ఏర్పాటు చేయాలి

**దొనకొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

దొనకొండ నుండి ఒంగోలు ఉదయం 7 గంటల 45 నిమిషాలకువెళ్లే బస్సు దొనకొండలోనే 100 ఆక్యుఫెన్సీ తో మరియు స్టాండింగ్‌తో వెళుతున్నది. విద్యార్థుల,ఎంప్లాయిస్,వ్యాపారస్తుల కోసం ఉదయం ఏడుగంటల 30 నిమిషాలకు రూట్‌సర్వే చేసి నూతన బస్సును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము.బస్సు డ్రైవర్స్ మొబైల్స్‌ను డిపోలో డిపాజిట్ చేసేలా కృషి చేయాలని కోరుతున్నాం. దీని ద్వారా ప్రమాదాలు జరగకుండా నిరోధించవచ్చునని ఆశిస్తున్నాం. తిశిలో పొదిలి డిపో మేనేజర్ గారు మొట్టమొదటిగా పైలెట్ ప్రాజెక్టు కింద బస్సు డ్రైవర్ మొబైల్ ఫోన్స్‌ను డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**దొనకొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అలవల వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క కీర్తిని కొనియాడి విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క కీర్తిని కొనియాడి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సర్వేపల్లిరాధాకృష్ణన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనాథ పిల్లలకు శుభవార్త



**దొనకొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

తల్లిదండ్రులు ఇద్దరూ లేకపోయినా, విడాకులు తీసుకున్నా అలాంటి నిస్సహాయ 1 18 ఏళ్ల పిల్లలకు ఖిమిషన్ వాత్సల్య' పథకం భరోసా కల్పిస్తోంది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఈ పథకాన్ని పర్యవేక్షిస్తోంది. బాధిత పిల్లలకు నెలకు రూ.4 వేల ఆర్థిక సహాయం అందనుంది. ఈ పథకం లబ్ధి పొందాలంటే అంగన్వాడీ కేంద్రంలో అప్లై చేసుకోవాలి. పిల్లల జనన ధ్రువీకరణ పత్రం, తల్లి లేదా తండ్రి మరణిస్తే ఆ ధ్రువపత్రం సమర్పించాలి

## పలు రైళ్లు నిలపుదల



**దొనకొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో 76 వ జోనల్ రైల్వే (ZRUCC) మీటింగ్‌లో ZRUCC మెంబర్ సిద్ధ సూర్యకుమారి దొనకొండ మరియు కురిచేడు రైల్వేస్టేషన్‌లలో పలురైళ్లు ఆపవలసి నదిగా, ప్రయాణికులు దూర ప్రయాణాలకు ఇబ్బందులు పడుచున్నారని రైల్వే GM దృష్టికి తీసుకొని వెళ్ళినారు. ముఖ్యంగా 1. 17225 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను దొనకొండ మరియు కురిచేడు స్టేషన్‌లలో మరియు 1. 17211 17212 యశ్వంతపూర్ మచిలీపట్నం 2. 18047 18048 షాలిమార్ వాస్కోడి గామా (అమరావతి ఎక్స్‌ప్రెస్) 3. 18463 18464 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ లను మరో 23 రోజుల్లో దొనకొండ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేకంగా నిలుపదల చేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే GM శ్రీ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ హామీ ఇచ్చినట్లు. సిద్ధ సూర్య కుమారి తెలియజేశారు. దొనకొండ మండల ప్రజల తరఫున సిద్ధ సూర్య కుమారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

### నాగినేనికి పలువురు అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

ఎపి వ్యవసాయ మిషన్ డైరెక్టర్‌గా నియమితులైన నాగినేని రామకృష్ణను పలువురు టిడిపి నేతలు కలిసి, సత్కరించి, అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అందులో భాగంగా గురువారం నాగినేని రామకృష్ణను అద్దంకి పట్టణానికి చెందిన క్లస్టర్ ఇన్‌చార్జి కాకానిఆశోక్,పట్టణ తెలుగుయువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణ, పెంట్యాల రామాంజనేయులు, నరేంద్రతోపాటు పలువురు టిడిపి నాయకులు దుశ్శాలువాతో సత్కరించి, బోకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఇక చక్రాయ పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నాగినేని రామకృష్ణను సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్వేపల్లి జయంతి ఉత్సవ వేడుక



**వేటపాలెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

భారత తొలి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని వేటపాలెం స్థానిక బండ పాపయ్య హిందూ విద్యా సంస్థల నందు టీచర్స్ డే ను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఆయన దేశానికి సమాజానికి విద్యార్థి లోకానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు తొలి సందేశం ఇవ్వగా కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ సర్వేపల్లి మన దేశ తొలి భారతరత్న అని, ఆయన ఆచార్యునిగా ఉపాధ్యాయ వర్గానికి మార్గదర్శి అని,ప్రతి ఉపాధ్యాయుడు ఆయన ఆదర్శాలను పాటించి ఉత్తమ విద్యార్థులను సమాజానికి అందించాలన్నారు.తదుపరి కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు అందరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతరసిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే రూ.36 వేల నగదు బహుమతులు



**చీరాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

గత విద్యా సంవత్సరం 6వ తరగతి నుండి పదో తరగతి వరకు జరిగిన పరీక్షలలో ప్రతిభ చూపి ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గురువారం పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన 1965-66 ఎస్ఎస్ ఎల్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.36వేలు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్.సూర్య నారాయణ మాట్లాడుతూ చదువులో, సహపాఠ్య కార్యక్రమాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు పందిళ్ళపల్లి గ్రామంలోని పూర్వ విద్యార్థులు భాగా ప్రోత్సహిస్తున్నారని, కనుక ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఈ అవకాశాలను చక్కగా ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో నగదు బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్న 1965 - 66 ఎస్ఎస్ఎల్‌సీ మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తరుపున ఆర్‌వి బ్రహ్మయ్య, మాచర్ల బసవలింగం, కర్ణ వెంకట సుబ్బారావు, సజ్జా నటరాజ్, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు, కే.శ్రీనివాసరావు, లలితా పరమేశ్వరి, ప్రసన్నాంజనేయులు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7_7.qxd 9/5/2025 12:50 AM Page 1



## వాలంటీర్లు మహిళలను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలి

**- ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి**




**రాచర్ల, సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**

శిక్షణ కార్యక్రమంలో వాలంటీర్లు నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చేందుకు తమవంతు కృషిచేయాలని మండల ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో ఉల్లాస్ అక్షర ఆంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా గురువారం డ్వాక్రా మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలందరూ అక్షరాస్యులుగా కావాలని అప్పుడే నిరక్షరాస్యతను రూపుమాపవచ్చని అన్నారు. శిక్షణలో 15 నుండి 60సంవత్సరాలలోపు మహిళలు ఎవరైనా పాల్గొని అక్షరాస్యులు కావొచ్చని దీనికి వయసుతో సంబంధం లేదని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 180రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర సూపర్‌వైజర్ ఎస్ రవీంద్రారెడ్డి, ఎంఈఓ షేక్ మొయినుద్దీన్, వెలుగు ఏపిఎం కె నరేష్, ఉపాధిహామీ ఏపిఓ ఆర్ మహాలక్ష్మి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వారోత్సవాలపై అవగాహన

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



వేములపాడు సెక్టార్ పరిధిలోని మద్దులూరు, చిలకపాడు, గ్రామాల పంచాయతీలో గల అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం నాడు ఘనంగా పోషకాహార వారోత్సవాల వేడుకలను నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషఖ ఆహార పదార్ధాలు తయారీ పై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి బాయి తన ప్రసంగంలో వివరించారు. ఆకుకూరలు, కూరగాయాలుగర్భవతులు, బాలింతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## మైనంపాడు డైట్‌లో మెగా మెడికల్ క్యాంపు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**




సంతనూతలపాడు మండలం మైనంపాడు డైట్‌లో గురువారం నాడు గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు ప్రభుత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు ఈ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. సంతనూతలపాడు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగరాజు ఈ మెగా వైద్య శిబిరంలో డైట్ ఛాత్రోపాధ్యాయులకు వివిధ పరీక్షలు, చికిత్సలు చేశారు. 142 మందికి షుగర్, బీపీ, పరీక్షలతో పాటు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై మెడికల్ ఆఫీసర్ నాగరాజు తన ప్రసంగంలో వివరించారు. విద్య, ఆరోగ్యం తదితర వాటిపై డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు తన ప్రసంగంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనంపాడు సర్పంచ్ డి.రమణ, ఉప సర్పంచ్ జి.సుబ్బారావు, డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు, డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు , కొత్తకోట, అమ్మనబ్రోలు గ్రామాలలో పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజరు ఉష, ప్రమీల, అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసినఆహార పదార్థాలుతీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సంతమాగులూరు(ఇంకొల్లు) సెప్టెంబరు 4 ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహించారు దీనిలో భాగంగా కొమ్మలపాడుహెచ్‌ఎంపాఠశాల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయు లు మనసం శ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా మండల విద్యాధికారులు వేమవరం కోటేశ్వరరావు దినేష్‌కుమార్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ ఏటా జరుపుకుంటున్నాము సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిలో సేవలు దీనికి తోడు భారత రాష్ట్రపతిగా భారతరత్న అందుకున్న మహోన్నతమైనవ్యక్తి అని మాట్లాడుతూ అనంతరం ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు దరియావలి శాలువాలతో ఘనంగా సన్మానించారు వీరితోపాటు ఉపాధ్యాయులకు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాగంటి రాజేష్ అమీర్ భాష మహిళా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులతో జాగ్రత్త : సిఐ సురేష్

**గిద్దలూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త**



ఇటీవల ప్రకాశం జిల్లాలో గిద్దలూరులో కురుస్తున్న వర్షాల కారణంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు మరియు చుట్టుప్రక్కల వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో గిద్దలూరు సిఐ సురేష్ ప్రజలకు సూచనలు చేశారు. గిద్దలూరు టౌన్ సిఐ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గిద్దలూరు చుట్టుప్రక్కల వాగులు పొంగి పొర్లుతున్నాయని ఇంటిలోని పిల్లలు ఈత నేర్చుకోవడానికి మరియు కొట్టడానికి వాగులలోకి వెళ్ళరాదని అన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మేము పహారా కాస్తున్నామని ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని ఆయన ప్రజలను కోరారు.

## పొగాకు సాగు చేయకండి - డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ సుదర్శన్‌నాయక్

**సంతమాగులూరు(ఇంకొల్లు) సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలంలో వాణిజ్య పంటగా పొగాకు పైరు సాగు చేసే రైతులు పొగాకు పంట సాగు చేయవద్దని పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ సుదర్శన్‌నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని పతేపురం గ్రామంలో గురువారం పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో పొగాకు సాగు పూర్తిగా నిషేధించడం జరిగిందని ఏ ఒక్క రైతుకూడాపొగాకు సాగు చేయరాదన్నారు. పొగాకు బదులుగా అపరాలు , మొక్క జొన్న తదితర పంటలను సాగుచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్టూరేక ఈఓడీఏ సుదర్శన్‌రాజు వ్యవసాయాధికారులు డి.ఉల్లమందారెడ్డి, షేక్ సైదా,సహాయ సాంకేతిక నిర్వాహకాధికారి అక్షరాణి ,సచివాలయ వ్యవసాయ సహాయకులు ఏ.ప్రసన్న ఏ.రామాంజిగ్రామ సర్పంచ్ వనాల గొపి రైతులు పాల్గొన్నారు.

## సిఎల్ఆర్ కళాశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం

**కంభం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



స్థానిక సిఎల్ఆర్ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ షా అలీ భాష మాట్లాడుతూ ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి, సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. క్రమశిక్షణాయుతంగా నడుచుకుంటూ కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శిరిగి బ్రహ్మం, అధ్యాపక బృందం సిహెచ్ వి నారాయణ, గుండాల ముక్కేశ్వరరావు, ఏసురు రవికుమార్, షేక్ మౌలాలి, డి వెన్న రాయుడు, పాలిశెట్టి నవీన్, బూతపాటి అబ్రహం, టబ్రేజ్, భువనగిరి అరుణ, కె సాహితీ, ఎస్ జ్యోతి, ఎం శ్రీనివాసరెడ్డి, పివి ఆంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దర్శి సెంటర్లో సెల్‌ఫోన్ దొంగలు ఉన్నారు

**- ప్రయాణికులు జాగ్రత్త**

**దర్శి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

దర్శి గడియారస్తంభం సెంటర్లో పొదిలి రోడ్లో బస్సులు ఆగి ఉన్నప్పుడు ప్రయాణికులు బస్సులోకి ఎక్కే సమయంలో కొంత మంది సెల్‌ఫోన్ దొంగతనం చేసే దొంగలు ఉన్నారు. ఈ మధ్య కాలంలో దాదాపు ఇద్దరు ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో గమనించుకోకపోవడంతో వారి జేబుల్లో సెల్‌ఫోన్‌లను దొంగలు దొంగతనం చేశారు. దర్శి లోని సబ్ ట్రెజరీ ఆఫీసులో పని చేస్తున్న కొండలు అనే వ్యక్తి ఆయన డ్యూటీ ముగించుకుని వారి సొంత గ్రామమైన పొదిలి గ్రామానికి వెళ్ళటానికి దర్శి గడియారస్తంభం సెంటర్లో పొదిలి బస్సు ఎక్కే సమయంలో సెల్‌ఫోన్ దొంగలు ఆయన జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ని దొంగతనం చేశారు. ఆ విధంగా ఈ మధ్య కాలంలో వేరే వ్యక్తి దగ్గర నుండి ఇంకొక సెల్ ఫోన్ కూడా పోయింది. కాబట్టి దర్శిలోని బస్సులు ఎక్కే ప్రయాణికులు తమ జేబులో ఉన్నటువంటి నగదు కానీ సెల్‌ఫోన్లు గాని జాగ్రత్తగా ఉంచుకోవాలని వారు అన్నారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**- దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**

**దర్శి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



పార్టీ కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం దర్శి క్రిస్టియన్‌పాలెంలో హార్ట్ ఆపరేషన్ జరిగిన వ్యక్తి రావినూతల చిన్న కోటయ్య ని ఇటీవల మరణించిన గర్నెపూడి విద్యా సాగర్ కుటుంబాన్ని,కాల్ ఆపరేషన్ జరిగిన గర్నెపూడి జొంతాను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల కుటుంబాలకి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, కొడవటి జాన్, సామ్యూల్, గర్నెపూడి రాజేష్, ఎదురు నారాయణరెడ్డి, ఎదురు మణికంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఉయ్యాలవాడ గ్రామంలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

**దర్శి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



దర్శి మండలం పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో దర్శిమండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రెడ్డి, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మిల్లర్ బుజ్జి, 5వ వార్డు కౌన్సిలర్ తుళ్లూరి, నియోజకవర్గ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బాబురావు, విద్యార్ధి విభాగం జోనల్ ఇన్‌చార్జీ దుగ్గిరెడ్డి నారాయణ, కుందురు నరసింహారెడ్డి, సర్పంచ్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గిద్దలూరు, సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**




గిద్దలూరు పట్టణంలోని స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ముందస్తుగా నిర్వహించారు.తొలుత భారత మాజీరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ జేవినారాయణ మాట్లాడుతూ ప్రతి గురువు, శిష్యులు తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వకారణమని అన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో ఒక ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతా అనుబంధం ఉండాలని సూచించారు. భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయినీలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డైరెక్టర్ మణి చైతన్య గురువుల ప్రాముఖ్యతను వివరించి ప్రతి విద్యార్థి తన ఉన్నతికి కారణం అయిన గురువులను ఎప్పటికీ గుర్తుంచుకోవడం మంచిదని గురు శిష్యుల బంధం పవిత్రమైనదని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జాడిశ్వేత,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన రావూరి జనార్ధన్‌రావు, పాలకొలను జయరామిరెడ్డి

**కంభం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ కళాశాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి పురోహితులు గుండెపూడి శ్రీనుస్వామి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రావూరి కాశీ రంగ జనార్ధన్ రావు, డైరెక్టర్ డాక్టర్ పాలకొలను జయరామిరెడ్డి, ప్రిన్సిపల్ జంకె సాయిబాబా, రావూరి గుప్తాలు పాల్గొని ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు వారిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కంభం పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని కంభం చెరువు వరకు మేలతాళాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కమలా విద్యాసంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మార్కాపురం రూరల్, సెప్టెంబరు 4 ,ప్రభాతవార్త**




స్థానిక కమలా సిబిఎస్ఈ హైస్కూల్ కాన్సెప్ట్ స్కూల్ నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమలా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ పి భువన సింధూజ, విద్యాసంస్థల కరస్పాండెంట్ పెనుగొండ పవన్‌కుమార్, ముఖ్య అతిధులుగా హాజరై అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ పి భువన సింధుజ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ భవితనురూపుదిద్దే విధంగా,జాతి నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులుమంచి విద్యాబుద్ధులను అలవరచుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని తద్వారా సమాజ నిర్మాణంలో తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎంపి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడా తల్లి మొదటి గురువుగాను అదేవిధంగా ఉపాధ్యాయినీ యొక్క పాత్ర ఈ సమాజంలో ఎంతో ఉన్నతమైనదని ఉన్నత విలువలతో ఉపాధ్యాయులు అందరూ కూడా కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సిబిఎస్ఈ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్ మంచి చెప్పే ప్రతిఒక్కరు మనకు గురువు అని తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలా సిబిఎస్ఈ హైస్కూల్, కమలాకాన్సెప్ట్ స్కూల్ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అంబటి బ్రహ్మయ్య ఎంపిక

**సింగరాయకొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు సింగరాయకొండ మండలం బింగినపల్లి మండపరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2000 సంవత్సరం నుంచి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న అంబటి బ్రహ్మయ్య, దాదాపు 25 ఏళ్లుగా కందుకూరు, గుడ్లూరు, సింగరాయకొండ మండలాల్లో సేవలందించారు.మండల రిసోర్స్ పర్సన్ (MRP), జిల్లా రిసోర్స్ పర్సన్ (DRP), రాష్ట్ర స్థాయి శిక్షకులు (SRG)గా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక శిక్షణా కార్యక్రమాల్లో పాలుపంచుకొని విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచారు.సింగరాయకొండ సుందర్ నగరంలో మూతబడిన ప్రాధమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు సంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సహకారం అందించారు. ఆ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచిన అంబటి బ్రహ్మయ్యను మంత్రి అభినందించారు.

## విశ్వకర్మ కళా రత్న పురస్కారానికి ఎంపికైన ఏలూరి

**అద్దంకి , సెప్టెంబరు 4 ప్రభాతవార్త**



విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ సంవత్సరానికి ఈ పురస్కారరి బాపట్ల జిల్లా, అద్దంకి పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ ఏలూరి చారి, దారు శిల్పి విశ్వకర్మ కళారత్న జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ విషయాన్ని కార్యనిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో 14వ తేది, సెప్టెంబర్ 2025 ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీరాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలిపారు.

## గురువులు మార్గదర్శకులు



**అద్దంకి , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొమ్మనంపాడు నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థి గోరంట్ల పవన్ కళ్యాణ్ సభాహ్వానం పలుకగా, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తి సభాధ్యక్షత వహించారు. విద్యార్థులే ముందుకు వచ్చి ఈ గురుపూజోత్సవం నిర్వహించడం చాలా మంచి సాంప్రదాయమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులే నిర్వహించడం వల్ల మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, చదువు అబ్బుతాయని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.తదనంతరం పాఠశాల విద్యార్థులు గోరంట్ల ప్రహర్షిత, అమృతలూరి సుమలత, బత్తినీడి హరిప్రియ, ఈమని లోపాలని, కరణం అనూష, గోరంట్ల నాత్విక్ గౌతమ్ తదితరులు సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వివరించారు. ఉపాధ్యాయులు వారికి బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తిని, తెలుగు ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తిని, హిందీ ఉపాధ్యాయులు పొత్తూరి వెంకట్రావులను శాలువా, మెమెంటో, పూలమాలలతో సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ చాక్లెట్‌లు, బిస్కెట్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్‌హజ్రత్ అలీ,దామానాగేశ్వరరావు,కే.ఎన్.జె.శ్రీనివాస్,చాగంటి సుబ్బారావు, మేదరమెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఉపాధ్యాయులే నవ సమాజనిర్మాతలు - అబ్దుల్ ఖాదర్

**అద్దంకి , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుట్టంరాజు కళాక్షేత్రం, అద్దంకిలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డా. యు. దేవపాలన , ముఖ్య అతిథిగా అద్దంకి యస్.టి.వో షేక్ అబ్దుల్ ఖాదర్ , విశిష్ట అతిథులుగా బాపట్ల జిల్లా-2 అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి,కార్యదర్శి కరి కమలేశ్వరరావు పాల్గొన్నారు.సభా సమన్వయ కర్తగా వారణాసి రఘురామశర్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా ట్రస్టు తరఫున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజలు పురస్కార గ్రహీతలకు వెయ్యి రూపాయల నగదు,వస్త్రాలు, ప్రశంసాపత్రం మెమోంటోలను అందజేశారు.నూతన పురస్కారాలు అందుకున్నవారు ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత,గణితోపాధ్యాయుడు నారాయణం శ్రీనివాసాచార్యులు, సోషల్ ఉపాధ్యాయుడు కె.వి. పోలిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొడపాటి కృష్ణారావు,సెకండరీ గ్రేడ్ టీచర్ కోట రామలక్ష్మమ్మ తదితరులు వున్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలు అని, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ పురస్కారాలు ఉపాధ్యాయుల సేవలకు లభించే గౌరవానికి ప్రతీక అని అభినందించారు. ఎలాంటి దరఖాస్తులు, సిఫార్సులు లేకుండా, ఉపాధ్యాయుల ప్రతిభను,పనితీరును గుర్తించి ఈ పురస్కారాలు అందిస్తున్నామని ట్రస్టు ప్రతినిధి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో చుండూరి మురళీ సుధాకరరావు,నిమ్మరాజునాగేశ్వరరావు,అడుసుమల్లిఅనంత కోటేశ్వరరావు,నారాయణం బాల సుబ్రహ్మణ్యం,చప్పిడి వీరయ్య,కుందాసుబ్బారావు,కూరపాటి రామకోటేశ్వరరావు,కె.కుమార్, యు.రాజశేఖర్,మక్కెన వెంకటేశ్వర్లు,లక్ష్మీశ్రీనివాసరావు,యమ్.విష్ణు,సి.హెచ్ లక్ష్మీనారాయణ, జి.శ్రీనివాసులరెడ్డి,ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## పోలిపోగు పెద్దయ్య మృతి నివాళులర్పించిన తహశీల్దార్

**జె. పంగులూరు , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



మండలంలోని కొండమూరు గ్రామం వి.ఆర్.ఎ పోలిపోగు మస్తాన్ తండ్రి పెద్దయ్య (63) అనారోగ్య సమస్యతో బుధవారం మృతి చెందారు. కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. గురువారం మండల తాసిల్దార్ పి. సింగారావు పెద్దయ్య భౌతిక కాయానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.మృతిచెందిన పెద్దయ్య భార్యకు భూస్థాపన కార్యక్రమంనకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్వేత, వీఆర్వో రవి కుమార్,గ్రామ సహాయకులు నివాళులు అర్పించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని తాసిల్దార్ పి. సింగారావు తెలియజేశారు.

## చిన్నికి బంధుమిత్రులు అభినందనలు

**అద్దంకి , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణ టిడిపి అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైఎస్ చైర్మన్ చిన్ని లక్ష్మీశ్రీనివాసరావును స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నిమించారు. ఈ నేపద్యంలో ఆయనకు అటు పార్టీ , బంధుమిత్రులు, స్నేహితులు, అభినందిస్తున్నారు. అందులో భాగంగా గురువారం రాత్రి చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు స్వగృహంలో వారి బంధుమిత్రులు, దుశ్శాలువాతో సత్కరించి, బోకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## గోశాలలో అన్నదానం





**అద్దంకి , సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

అద్దంకి లోని గోశాలలో వినాయక స్వామి పందిరిలో గురువారం రాత్రి అన్నదానం జరిగింది, ఈకార్యక్రమం గార్లపాటి శ్రీనివాసరావు సోదరేమణులు లీలాకుమారి, విజయమ్మ లు నిర్వహించడం జరిగింది, ఈకార్యక్రమలో పలువురు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా సిద్ది బుద్ది వినాయకుని కళ్యాణ మహోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద గురువారం రాత్రి సిద్ది బుద్ది వినాయకుని కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకల తొమ్మిదో రోజులో భాగంగా సిద్ది, బుద్ది వినాయకుని కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు నేల బట్ల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు గూడ సాయిరాం పర్యవేక్షణలో పండితులు శ్రీధర్ రామ్మూర్తి శర్మ,వి.సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు సిద్దిబుద్ది సమేత వినాయకునికి కళ్యాణానికి ఘనంగా నిర్వహించారు.ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు శిఘాకొల్లి సత్యనారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, కమిటీ సభ్యులు ఈ వేడుకలను పర్యవేక్షించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహించారు.ఈ అన్నదాన వేడుకలకు దాతలుగా పారిశ్రామిక వేత్త మట్టా వెంకట మురళీకృష్ణ, మునగా మారుతీరావు తదితరులు వ్యవహరించారు. ఈ వేడుకలు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త

ANNOUNCEMENT

(Ro.No.21502)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

8_8.qxd 9/5/2025 12:53 AM Page 1



# అక్షర ఆంధ్రతో సంపూర్ణ అక్షరాస్యత

**దర్శి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయని మున్సిపల్ కమీషన్ మహేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి భాగస్వాములు కావాలని కోరారు. పై కార్యక్రమ నిర్వహణ కోసం వివిధ గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటరీ టీచర్లకు మండల స్థాయిలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం శివరాజ్ నగర్లోని వెలుగు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వయోజన విద్య శాఖ ద్వారా ప్రభుత్వం అందించిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఏపీఎం రజియా బేగం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రఘురామయ్య, రమాదేవి, మెప్మా సీఎంఎం రఘు వయోజన విద్య పర్యవేక్షకులు చౌడిరెడ్డి, పలువురు సీసీలు, ఆర్పీలు, దర్శి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన స్వచ్ఛంద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ మంత్రి శిద్దాకి ఆహ్వానం

**దర్శి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దర్శికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఆదివారం ఉదయం 10గంటలకు దర్శి పట్టణంలో శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపం నందు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావుని,ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతిని ముఖ్య అతిధులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ ఆహ్వాన పత్రికను గురువారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకట కృష్ణారావు, నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవం చేయబోతున్న బొగ్గవరపు సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మల్లి, మల్లిఖార్జున తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# సాయి నగర్ నందు పృటించిన చైర్మన్

**దర్శి ,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



దర్శి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ నందు పర్యటించి ఇళ్ల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్ తొలగించి స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. అలాగే స్థానికులు తాగునీటి సదుపాయం గురించి, చందలూరు సబ్ స్టేషన్ నుండి సాధారణ విద్యుత్ సప్లై ఉండగా దర్శి పట్టణం సబ్ స్టేషన్ నుండి సప్లై ఇవ్వాల్సిందిగా కోరగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. ఈ రోజు కార్యక్రమంలో కమీషనర్ మహేష్, నాయకులు బత్తుల రామగిరి, శ్రీనాథ్, వెంగళ రత్తయ్య, సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## డైరక్టర్ పదవిని తిరస్కరించిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

**దర్శి, ఆగష్టు 4, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన డైరక్టర్ పదవుల్లో రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరక్టర్‌గా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుని నియమించడం జరిగింది. ఈ డైరక్టర్ పదవిని నారపుశెట్టి పాపారావు గురువారం ఒక ప్రకటనలో తిరస్కరించారు. దీంతో టీడీపీ వర్గీయులు ఆగ్రహంగా ఉన్నాడు. ఇంత కాలం నుండి కూడాపార్టీలో ఉండి కూడా 2004లో కూడా బి ఫామ్ కూడా ఇచ్చి మళ్ళీ తిరస్కరించారు. అయినప్పటికి కూడా పార్టీ కోసం అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ కోసం నారపుశెట్టి పాపారావు పని చేస్తా ఉన్నారు. కాబట్టి మంచి పదవి ఇవ్వాలని టీడీపీ వర్గీయులు కోరుతున్నారు.

## ఎరువుల కొరత సృష్టించిన డీలర్లపై చర్యలు తీసుకుంటాం

**- ఎమ్మార్పీ రేట్లకే ఎరువుల్ని విక్రయించాలి - తహశీల్దార్, ఎస్సై, ఏవో**

**ముండ్లమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని ఎరువులు అమ్మే డీలర్లు రైతులకి ఎరువుల కొరత లేకుండా ఎరువులు అందించాలని ఎమ్మార్పీ రేట్లకే ఎరువుల్ని విక్రయించాలని లేని పక్షంలో అట్టి డీలర్లపై చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్ ఎల్.లక్ష్మీ నారాయణ, ఎస్సై కే.కమలాకర్, ఏవో ఏ.తిరుమలరావులు అన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం లో మండల ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు, వ్యవసాయ సొసైటీ, రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువుల వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. మండలంలో ఎరువుల కొరత సృష్టిస్తే అటువంటి డీలర్లపై చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## తడికమల్ల సుబ్బారావు మనవడి బారసాల వేడుకల్లో పాల్గొన్న హాజీగౌస్

**పామూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు తడికమల్ల వెంకట సుబ్బారావు నివాసం వద్ద మనవడి నాయకరణోత్సవం వేడుకల్లో పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో షేక్ హాజీ గౌస్, టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషు, సీనియర్ నాయకులు కోడిగుంపల నాయబ్ రసూల్, సలాం షేక్ ఖాజా మొద్దిన్ పాల్గొన్నారు.

# రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి


**కనిగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో రేషన్ మాఫియా దౌర్జన్యం కొనసాగుతూనే ఉందని ప్రజా సంఘాలు ఆరోపించాయి. ఈనెల రేషన్ పంపిణీ ప్రారంభమై వారం రోజులు కాకముందే, కనిగిరి రేషన్ షాపు నం.15 నుండి దాదాపు 300 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా మిల్లులకు తరలించదుతుండగా తమకు చిక్కిందని ప్రజా సంఘ నాయకులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆ బియ్యంతో 136 బస్తాలు పాఠశాలలకు కేటాయించినవే కావడం మరింత సిగ్గుచేటు విషయమని వారు పేర్కొన్నారు. పేదలకు, పాఠశాల పిల్లలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కూడా డీలర్లు తమ జేబులు నింపుకునేందుకు దోచుకోవడం అసహ్యకరమైన విషయం అని ప్రజా సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. ప్రజా సంఘ నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మేము లారీని అడ్డుకొని సమాచారం ఇచ్చినప్పటికి మొదట ఎవరూ స్పందించలేదు. ఆపై రెవెన్యూ అధికారులకు మళ్లీ ఫోన్ చేయడంతో చర్యలు ప్రారంభమయ్యాయి. ఇది బాధాకరం అన్నారు. ప్రజా సంఘాల పత్రికా ప్రకటనలో మరింతగా రేషన్ మాఫియాపై అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముదురుతాయి. డీలర్లు, వారికి మద్దతుగా నిలిచే అధికారులపై కఠినంగా వేటు వేయాలి. లేకపోతే ప్రజల కోసం అణిచివేయలేనిది అవుతుంది అని హెచ్చరించారు. ఈ ప్రకటనలో ఎస్ఎఫ్ఐ నాయకులు - పాండురంగారావు, చంటి, నవీన్; డీవైఎఫ్ఐ నాయకులు- నరేంద్ర, శ్రీను, నరేష్, నారాయణ, ధర్మయ్య, సీఐటీయు నాయకులు- ఏడుకొండలు, టోపివలి,వలి శ్రీను, చెన్నకేశవులు, ప్రభుదాసు, పిచ్చయ్య తదితరులు సంతకం చేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి

**కనిగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



పీసీపల్లి మండల కేంద్రం విజయనగర్ కాలనీ న్యూ ఆపోస్టో లిక్ చర్చి నందు గురువారం కోండ్రు కాంతారావు (లేటు) సువార్తమ్మ, జేష్ఠ పుత్రుడు కిరణ్- ఝాన్సీ రాణిల వివాహ మహోత్సవంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, కొండ్రు నరసింహ, పరిమి వెంకటేశ్వర్లు చౌదరి, ఎర్రారెడ్డి మోహన్‌రెడ్డి సేలం సుదర్శన్, పడుచూరి రమేష్ గౌడ్, గుంటగాని భాస్కర్, వెన్నం దివ్య, గాలి నాగేశ్వరరావు, పెరికల వెంకటేశ్వర్లు, నడికట్టు వెంకటరెడ్డి, బలసాని మోహన్‌రావు, కేతినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం నీటి వనరుల సంరక్షణ - శాఖల సమన్వయ తీర్మానం

**కనిగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని చెరువులు, వాగులు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్‌ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ డిపార్టుమెంట్ కోఆర్డినేషన్ సమావేశంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దచెరువు, ఆలుగు వాగు పరిసర ప్రాంతాల్లో జరిగిన ఆక్రమణలను గుర్తించి, వాటిని తక్షణమే తొలగించడమే కాకుండా ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. వాగుల ప్రవాహ మార్గాలు ఎక్కడా ఆపబడకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని అధికారులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ- చెరువులు, వాగులు భవిష్యత్ తరాలకు శాశ్వత నీటి వనరులు, వాటి రక్షణలో ప్రతి శాఖ సమన్వయం అత్యవసరం. ఆక్రమణలను కఠినంగా తొలగించి వాగుల ప్రవాహానికి ఎక్కడా అడ్డంకులు ఉండకుండా చూడాలి అని స్పష్టం చేశారు. ఆర్డీఓ- కేశవర్ధన్‌రెడ్డి రెవెన్యూ శాఖ రికార్డులు, మ్యాపుల ఆధారంగా చెరువులు, వాగుల అసలు, సరిహద్దులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవు. వాగుల సంరక్షణలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా పోలీసు శాఖ తక్షణం స్పందిస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి వాగు చుట్టుపక్కల అడ్డంకులను తొలగించి పునరుద్ధరణ చర్యలు చేపడతాం అని తెలిపారు. తహసీల్దార్ రవికుమార్- మండల సర్వేయర్‌తో కలిసి వాగుల ప్రవాహ మార్గాలను స్పష్టంగా మ్యాపింగ్ చేసి, ప్రవాహానికి అడ్డుగా ఉన్న అన్ని ఆక్రమణలను తొలగిస్తాం అని హామీ ఇచ్చారు.

# మితికేల వరుణ్‌కుమార్, రమ్య నూతన గృహప్రవేశం

**- దద్దాల నారాయణ యాదవ్ శుభాకాంక్షలు**

**కనిగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



చెన్నై నవలూరులో మితికేల వరుణ్ కుమార్, రమ్య దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మీ కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో జీవించాలని, ఎల్లప్పుడూ ఆనందం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ దంపతులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మేకల శ్రీనివాస్ యాదవ్, మితికేల గురవయ్య, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి,ఆవుల భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్‌రెడ్డి, అద్దంకి రమణయ్య, పులి మాల్యాద్రిరెడ్డి, షేక్ గౌస్ భాషా, బోరాజు రమణయ్య, పెరుగు సుబ్బరామయ్య, రేగలగడ్డ నరసింహులు, మితికాల రామకృష్ణ, మితికాల బాల గురవయ్య, కందుల కిషోర్‌రెడ్డి, కొప్పాళ నరేంద్రరెడ్డి, మితికాల నరేంద్ర, మితికాల రామతీర్థం, మితికాల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాలపర్తి వెంకటేశ్వర్లు

**పామూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి తెలుగు యువత అధ్యక్షుడు తడికమల్ల వెంకట సుబ్బారావు మనువడి నామకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, స్థానిక సుబ్బారావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన మనువడినామకరణ మహోత్సవం, సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంటా నరసింహారావు, పామూరు పట్టణ మాజీ అధ్యక్షుడు కాజా రహమతుల్లా, సీనియర్ నాయకులు కోడిగుంపల నాయబ్ రసూల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామాలయం వినాయకుడు వద్ద పూజలు చేసిన దేవకి, రాచపూడి

**కనిగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని రామాలయం వద్ద వెలిసిన భారీ వినాయకుడికి బుధవారం రాత్రి ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ఉపాధ్యక్షులు రాచపూటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడి ఆశీర్వచనాలు పొందారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం భక్తులకు అల్పాహార విందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్యవైశ్యులు కారంశెట్టి సుబ్రహ్మణ్యం, రాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీకి ఆధార్ సెంటర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**పామూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



పామూరులో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. స్థానిక గుజ్జుల యల్లమందరెడ్డి భవన్‌లో గురువారం విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ పామూరులో దాదాపు 30 వేలకు పైగా జనాభా ఉన్న తరుణంలో ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవాలన్న కొత్త కార్డు తీయాలన్న పామూరులో ఆధార్ సెంటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని సీపీఐ మండల కార్యదర్శి పి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆధార్ కార్డు కోసం సీఎస్‌పురం వెళ్లాల్సి వస్తుందని ఆయన అన్నారు. పామూరులో ఇంత జనాభా ఉన్నా కూడా ఆధార్ సెంటర్ కోసం అధికారులకు అనేక సార్లు విన్నవించినా కూడా పామూరులో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పామూరులో గతంలో ఉన్న పోస్టాఫీసు కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను పుర ప్రారంభించాలని ఆయన కోరారు.

# రైతులకు డ్రోన్ల పంపిణీ కార్యక్రమం

**పామూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



పామూరు మండలం దూబగుంట్ల పంచాయతీ రైతు సేవా కేంద్ర పరిధిలో కాటంవారిపల్లి గ్రామంలో డ్రోన్ జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్రహాంలింకన్ మాట్లాడుతూ రైతులు డ్రోన్ సాయం ద్వారా ఎరువుల పిచికారి, వ్యవసాయ యాంత్రికరణ మెరుగు చేసుకోవచ్చని వ్యవసాయాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి అబ్రహం లింకన్. యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బిన్ సిలా, కన్వీనర్ అల్లూరయ్య, బిగోవర్ధన్ రెడ్డి, గ్రూపు సభ్యులు గ్రామ వ్యవసాయాధికారి పీవీ అనూష, పశుసంవర్ధకశాఖ సహాయకురాలు, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు

**యర్రగొండపాలెం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్లస్తంబలవీధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార వారోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎ.పద్మజ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా ఐసీసీఎస్ సిడిపివో టి.హేమలతభాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు గల ఆహార పదార్థాలు,చిరుధాన్యాలు తీసుకోవాలని అమె సూచించారు.గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రలకు చిన్నారులను చెర్పించాలని అమె వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతంచేసేందుకు గ్రామస్తులు సహకరించాలని అమె తెలిపారు.ఈ కార్యక్రమంలోగర్భవతులు, బాలింతలుఅంగన్‌వాడీకార్యకర్తలుమల్లేశ్వరి, రామసుబ్బమ్మ, పద్మ, షేక్.షంషాద్, రూత్‌మేరి, రామకూమారి, తిరుపాలమ్మ, శివపార్వతి, నసిమా, విజయలక్ష్మి, రేణుక, కోటేశ్వరి, బేబిరాణి, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై మహిళా పోలీసులకు అవగాహన

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామ మహిళా పోలీసులతో సమావేశాన్ని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్నటువంటి మహిళల లో భద్రత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రతిమహిళకు తెలియజేయాలని, అదే విధంగా పిల్లల యెడల ఎవరన్నా సతాయిస్తూ ఉంటే,వారి దృష్టికి తీసుకురావాలని, అదే విధంగా గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా శ్రీ అల్లూరి పోలేరమ్మ గుడి తాత్కాలికంగా మూసివేత

**మార్కాపురం రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



భాద్రపద శుద్ధ పౌర్ణమి రోజైన ఆదివారం 2025 సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం సందర్భంగా మార్కాపురం గ్రామ దేవత అయిన శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవీ ఆలయం తాత్కాలికంగా మూసివేయబడనున్నదని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రహణం అదే రోజున రాత్రి 9.56 గంటలకు ప్రారంభమవుతున్నందున ఆలయంలో ఆదివారం ఉదయం 11గంటల నుంచి భక్తుల దర్శనాలు నిలిపివేయబడతాయని తెలిపారు. తదుపరి రోజు సోమవారం (సెప్టెంబర్8) ఉదయం 6.30గంటలకు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయం మళ్ళీ భక్తులకు దర్శనార్థం తెరవబడుతుందన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ నియమ నిబంధనలను గౌరవించి సహకరించవలసిందిగా దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జీఎస్టీ స్లాబ్స్‌లో చారిత్రాత్మక మార్పులు..

**- దేశప్రజలకు దీపావళి కానుకగా పన్ను తగ్గింపులు బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి..**

**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టి నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో జీఎస్టీ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ టైర్లు, ట్రాక్టర్లు, బయోపెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 18!! లేదా 12 నుంచి 5కితగ్గింపు. వ్యవసాయ రంగానికి ఊరట అన్నారు. అలాగేహెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లు, షేవింగ్ క్రీమ్‌లపై జీఎస్టీ 18నుంచి 5కి.వెన్న, నెయ్యి, చీజ్, ప్రీప్యాక్డ్ నమ్కీన్స్, బేబీ ఫీడింగ్ బాటిల్స్, కుట్టు యంత్రాలపై 12 నుండి 5కి తగ్గింపు నిత్యవసర వస్తువులపై తగ్గించారని,ఆరోగ్య రంగంలో థర్మామీటర్, మెడికల్ ఆక్సిజన్, గ్లూకోమీటర్, డయాగ్నస్టిక్ కిట్స్ వంటి మెడికల్ పరికరాలపై జీఎస్టీ 12 నుండి 5కి తగ్గింపు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ పూర్తిగా తొలగింపు జరుగుతుందని. విద్య రంగానికి మద్దతుగావిద్యా అవసరాలపై పన్ను తగ్గింపులు విద్యారంగ అభివృద్ధికి తోడ్పడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. వాహనాలపై జీఎస్టీ తగ్గింపు ద్వారాపెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, మూడు చక్రాల వాహనాలు, 350 సీసీ లోపు బైకులు, సరుకు రవాణా వాహనాలపై పన్ను 28నుండి 18కి తగ్గింపు ఉంటుందని అన్నారు. ఈ మార్పులతో వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు లభ్యత పెరగడంతోపాటు, చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి దోహదం చేస్తాయని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇది ఒక మంచి ప్రారంభం అని అభిప్రాయపడ్డారు.

# ఎరువుల కొరతకు తావుండదు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్లపై కఠిన చర్యలు**

**- సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ హెచ్చరించారు**

**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**




రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎరువుల కొరత సృష్టించాలనే ప్రయత్నాలు చేసిన డీలర్లపై కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట్ త్రివినాగ్ హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, "రైతులకు ఎరువులు సమయానికి, న్యాయమైన ధరకు అందాలి. చట్ట నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై అవసరమైతే డీలర్‌షిప్ రద్దు కూడా చేస్తాం," అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, తహశీల్దార్ చిరంజీవి, పట్టణ ఎస్ఐ సైదుబాబు, వ్యవసాయ అధికారి బుజ్జి భాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం, తర్లుపాడు మండలాలకు చెందిన ఎరువుల డీలర్లు, వ్యవసాయ సహాయకులు ఈ అవగాహన సదస్సులో పాల్గొని చట్టనిబంధనలపై వివరాలు తెలుసుకున్నారు. మన డివిజన్‌లో ఎరువుల కొరత ఎక్కడా లేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అధికారులు స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా లడ్డూ వేలంపాట

**- వేలంపాటలో రూ.3 లక్షల 15 వేలకు కైవసం చేసుకున్న పమ్మి రమణారెడ్డి**



**టంగుటూరు ,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**

టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వేలంపాట గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేలం పాటలో పలువురు పోటీ పడగా గ్రామానికి చెందిన పమ్మి రమణారెడ్డి ,వారి కుటుంబ సభ్యులు లడ్డూ వేలంపాటను రూ. 3 లక్షల 15 వేలకు కైవసం కైవసం చేసుకున్నారు. దీంతో వినాయకుని కమిటీ సభ్యులు రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులను దుశ్శాలువతో సన్మానించి లడ్డూను కమిటీ సభ్యులు వారికి అందజేశారు. మేళతాళాలతో అంగరంగ వైభవంగా వారి ఇంటికి లడ్డూను సాగనంపారు. ఈ కార్యక్రమంలో కొణిజేడు గ్రామ వినాయక కమిటీ సభ్యులు,పెద్దలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం

**- పొదిలి సీఐ వెంకటేశ్వర్లు**

**కొనకనమిట్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



పొదిలి పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో అక్రమంగా యూరియాతో పాటు వివిధ రకాల ఎరువులు నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సర్కిల్ కార్యాలయంలో ఎరువుల దుకాణదారులకు గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని,లేకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులకు సకాలంలో ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు విక్రయించాలని వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.వేమన,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మితికేల వారి నూతన గృహప్రవేశం వేడుకలలో పాల్గొన్న దద్దాల

**సీఎస్‌పురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**




వైఎస్సార్ టియూసీ జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య కుమారుడు మితికేల వరుణ్‌కుమార్, రమ్యలు చెన్నైలోని నావులూరులో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్, జడ్పీటీసీ మేకల శ్రీనివాస్ యాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మితికేల గురవయ్య, పులి రామచంద్రారెడ్డి,పులి మాల్యాద్రిరెడ్డి, పులి చంద్రశేఖర్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, మారెళ్ళ రవినాయుడు, గొబ్బిళ్ళ శ్రీనివాసులు యాదవ్, అద్దంకి రమణయ్య, షేక్ గౌస్ భాషా, బోరాజు రమణయ్య, పెరుగు సుబ్బరామయ్య, రేగలగడ్డ నరసింహులు, మితికాల రామకృష్ణ, మితికాల బాల గురవయ్య, కందుల కిషోర్‌రెడ్డి, కొప్పాళ్ల నరేంద్ర రెడ్డి, మితికాల నరేంద్ర, మితికాల రామతీర్థం, లాకా శ్రీను, మితికాల గురునాథం, బసిరెడ్డి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

05-9Pg5 9_05-9Pg5.qxd 9/4/2025 10:56 PM Page 1



# భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం




ప్రధాని మోడీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ

ఆధునిక సాంకేతికత దిశగా ఉభయదేశాల పయనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీస్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోడీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్ళ పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ, 'భారత్ యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం "కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దు తామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐపేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షిం చాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

# టారిఫ్‌ల కేసు విచారణ తక్షణమే జరపండి



## 'సుప్రీం'ను ఆశ్రయించిన అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా పన్నులు విధించేందుకు బ్రేకులు పడుతుండటంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని పేర్కొంటూ ఈ కేసును అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. ఎమర్జెన్సీ అధికార చట్టం ప్రకారం ట్రంప్ సుంకాలు విధించారని ఇటీవల అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ సుంకాలు చట్ట విరుద్ధమని పేర్కొనడంతో ట్రంప్ యంత్రాంగం తాజాగా సుప్రీం తలుపుతట్టింది. దీనిపై గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నవంబరు ప్రారంభంలోనే ఈ కేసుపై వాదనలు వినాలని సొలిసిటర్ జనరల్ డి.జాన్ సావర్ న్యాయమూర్తిని కోరారు. 'అప్పీల్స్ కోర్టు నిర్ణయం అధ్యక్షుడిని ఐదు నెలలుగా విదేశాలతో కొనసాగిస్తున్న చర్చలను అనిశ్చితిలోకి నెడుతుంది. ఇప్పటికే పూర్తయిన చర్చలు, జరగబోయే చర్చలను ప్రమాదంలో పడేస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వాదనను లిబర్టీ జస్టిస్ సెంటర్ వ్యాజ్య డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ ష్వాబ్ తోసిపుచ్చారు. 'చట్టవిరుద్ధమైన సుంకాలు చిన్న వ్యాపారాలకు తీవ్ర హానీ కలిగిస్తున్నాయి. వాటి మనుగడ ప్రమాదంలో పడుతోంది. ఈ కేసులో మా క్లయింట్లకు సత్వరం పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై వ్యాపారవర్గాలు ఇప్పటికే రెండు న్యాయస్థానాల్లో పైచేయి సాధించాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించడంతో ప్రపంచ మార్కెట్లు వణికిపోయాయి. అమెరికాతో దూరం పాటిస్తున్న దేశాలు, మిత్ర దేశాలు ధరలు పెరుగుతాయని, ఆర్థికవృద్ధి మందగిస్తుందని భయాందోళనకు గురయ్యాయి. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా పన్నులతో బెదిరిస్తూ యనేపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ఇంకా పూర్తి స్థాయిలో ఆంక్షల మోత మోగించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సెకండరీ సుంకాలను విధించానని, రెండు, మూడు విడతలను చేపట్టలేదని స్పష్టం చేశారు. సుంకాలతో అమెరికాను భారత్ చంపేస్తోందని ఆరోపించారు.



# సిసికెమెరాల పనితీరుపై సుప్రీం సుమోటో పిల్ విచారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా వెలువడిన వార్తా కథనాలపై సుప్రీంకోర్టు స్పందించింది. వెలువడింది. ఇందుకోసం సుమోటోగా పిల్‌ను స్వీకరించి సుమోటో పిల్ విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్తాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు. 2020లోనే కీలక ఆదేశాలు జారీచేసిన సుప్రీం కోర్టు వాటి అమలును పునఃపరిశీలనచేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలలపాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణాలకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెల్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్నికల్ సమస్యలు దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఏజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

# పౌరసత్వం రాకముందే సోనియాకు భారత్‌లో ఓటు హక్కు

## ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కేసు దాఖలు


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. సోనియా గాంధీ పేరును 1980లో ఓటర్ల జాబితాలో చేర్చారని, 1983లో ఆమె భారత పౌరసత్వం పొందారని పిటిషనర్ పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందే ముందు ఓటరు హోదాను పొందేందుకు నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. గురువారం అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా పిటిషన్‌పై వాదనలు ఆలకించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 10న తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ పిటిషన్‌ను న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా భారత పౌరురాలు కావడానికి ముందే ఆమె ఓటు ఎలా వేయగలిగారనే దానిపై విచారణ చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు అనిల్ సోని, పవన్ నారంగ్ ఫిర్యాదుదారుడి తరపున హాజరయ్యారు. మొదట ఇటాలియన్ పౌరురాలు అయిన సోనియా గాంధీ



1983 ఏప్రిల్ 30న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 5 కింద భారతీయ పౌరురాలు అయ్యారు. అయితే ఆమె పేరు 1981-82 నాటికే న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో కనిపించింది. ఆ సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల గురించి ప్రశ్నలు తలెత్తాయి. 1982లో సోనియాతోపాటు ఆమె దివంగత మరిది సంజయ్ గాంధీ పేరును ఎన్నికల జాబితా నుంచి తొలగించారని న్యాయవాది నారంగ్ ఎత్తి చూపారు. అలాంటి తొలగింపు ఆమె మునుపటి ఓటర్ల జాబితాలో నమోదు సక్రమంగా లేదని సూచిస్తుందని తెలిపారు. ఎందుకంటే భారతీయ పౌరులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని ఆయన వాదించారు. పిటిషన్ పత్రాలను ఉటంకిస్తూ, ఆమెకు పౌరసత్వం మంజూరు చేయడానికి ముందు నకిలీ లేదా తప్పుడు పత్రాలను ఉపయోగించి ఓటర్ల జాబితాలో చేర్చి ఉండవచ్చని ఆరోపించారు. ఒక ప్రభుత్వ అధికారిని తప్పుదారి పట్టించారని, మోసం జరిగినట్లు కనిపిస్తోందని కోర్టుకు తెలిపారు. పోలీసుల విచారణకు అర్హమైన కేసు, అది నేరమని ఆయన చెప్పారు. ఢిల్లీ పోలీసులు, సీనియర్ అధికారులను సంప్రదించినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని, పిటిషనర్ కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని ఆయన వాదించారు. అందువల్ల, ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆరోపించిన నేరాలపై దర్యాప్తు కోసం దిశానిర్దేశం చేయాలని పిటిషనర్ కోరుతున్నట్లు తెలిపారు. 1985 అలహాబాద్ హైకోర్టు రాకేష్ సింగ్ వర్సెస్ సోనియా గాంధీ కేసులో ఇచ్చిన తీర్పుపై కూడా పిటిషన్ ఆధారపడి ఉందని చెప్పారు. 1983ఏప్రిల్ 30న రిజిస్ట్రేషన్ ద్వారా భారత పౌరురాలిగా మారిందని కోర్టు అప్పుడు తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రస్తుత పిటిషన్ ఆ తేదీకి ముందు జరిగిన ఓటరు నమోదు చట్టవిరుద్ధమని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాలను దర్యాప్తు చేయడానికి, రికార్డులను పరిశీలించడానికి పోలీసులను ఆదేశించాలని పిటిషనర్ కోర్టును కోరారు.

# వారు ఏకమవుతున్నారు.. సిద్ధంగా ఉండండి

## పెంటగాన్‌కు యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధినేత జోంగ్‌ఉన్ ఒకే వేదికపై కనపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీ స్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈ మేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం బీజింగ్‌లో విక్టరీ డే పెరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన తర్వాత ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

# ట్రంప్‌తో అలాస్కా చర్చలనే మోడీకి వివరించా..

## కారులో గుసగుసలపై స్పందించిన పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణిస్తూ మాట్లాడుకున్న విషయం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ ఏకాంత భేటీలో వారిద్దరూ ఏం చర్చించుకున్నారనే దానిపై నెలకొన్న ఉత్కంఠకు పుతిన్ తాజాగా తెరదించారు. ఆ సంభాషణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావన వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చైనా పర్యటన ముగించుకున్న అనంతరం పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి, మోడీతో కారులో జరిగిన సంభాషణ గురించి ప్రశ్నించగా, అందులో దాచిపెట్టాల్సిన రహస్యమేమీ లేదు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో నాకు జరిగిన చర్చల గురించి ప్రధాని మోడీకి వివరించానని పుతిన్ స్పష్టం చేశారు. ఇటీవల ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశంపై పుతిన్, ట్రంప్ అలాస్కాలో సమావేశమయ్యారు. ఆ భేటీ వివరాలను కూడా పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ కేవలం 30సెకన్ల పాటు బ్రోకెన్ ఇంగ్లీష్ లోనే జరిగిందని తెలిపారు. 'ట్రంప్‌ను ఆరోగ్యంగా చూసినందుకు సంతోషంగా ఉందని ఆయనతో చెప్పానని పుతిన్ పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సు సందర్భంగా పుతిన్ తన కాన్వాయ్‌తో వచ్చి, మోదీ కోసం దాదాపు పది నిమిషాలు వేచి చూశారు. అనంతరం మోదీని తన కారులోనే సదస్సు ప్రాంగణానికి తీసుకెళ్లారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇరువురు నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ వర్గాలు అప్పట్లో తెలిపాయి. ఈ ప్రయాణం తర్వాత మోడీకూడా వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో చర్చలు ఎప్పటిలాగే అద్భుతంగా సాగాయని పేర్కొన్నారు. అమెరికా సుంకాల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం గమనార్హం.

# సంక్షిప్తంగా..

## జిఎస్టీ తగ్గించేందుకు ఎనిమిదేళ్లు పట్టిందా?: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎనిమిదేళ్లు ఎందుకు పట్టిందంటూ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది ఎనిమిదేళ్ల ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. సోషల్‌మీడియా వేదికగా చిదంబరం స్పందిస్తూ ప్రస్తుత జీఎస్టీ విధానాన్ని, ఇప్పటిదాకా ఉన్న రేట్లను మొదట్లోనే ప్రవేశపెట్టి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. 2017లో జీఎస్టీని తీసుకొచ్చినప్పటి నుంచి తాము దీని డిజైన్, రేట్లపై హెచ్చరిస్తున్నా ప్రభుత్వం తమ మాటలను పెడచెవిన పెట్టిందని ఆయన ఆరోపించారు. ఇంతకాలం తర్వాత ప్రభుత్వం హఠాత్తుగా ఈ మార్పులు చేయడానికి గల కారణాలపై ఆయన పలు అనుమానాలు వ్యక్తంచేశారు. మందగించిన ఆర్థికవృద్ధి, పెరుగుతున్న కుటుంబ అప్పులు, పడిపోతున్న పొదుపు, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికలు లేదా అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి, వీటన్నింటిలో ఏదో ఒక కారణం ఉండి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రారంభించిన వెంటనే సముద్రంలో మునిగిన పర్యాటక నౌక



**అంకారా, సెప్టెంబరు 4:** తుర్కియేలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కొత్తగా నిర్మించి ప్రారంభించిన నిమిషాల్లోనే ఓ లగ్జరీ నౌక సముద్రంలో మునిగిపోయింది. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన జోంగుల్డక్ తీరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దాదాపు పది లక్షల డాలర్లతో ఈ లగ్జరీ నౌకను నిర్మించారు. దీని ఖరీదు భారత కరెన్సీలో దాదాపు 8.74 కోట్లన్నమాట. 24 మీటర్ల పొడవున్న ఈ లగ్జరీ నౌకకు 'డోల్స్ వెంటో' అని పేరు పెట్టారు. తుర్కియేలోని మెడ్ యిల్మాజ్ షిప్‌యార్డ్‌లో ఈ నౌకను గ్రాండ్‌గా ప్రారంభించారు. కొంత మంది ప్రయాణికులు, సిబ్బందితో నౌక సముద్రంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే ప్రారంభమైన 15 నిమిషాలకే ఈ నౌక సముద్రంలో మునిగి పోయింది. ఊహించని ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే సముద్రంలోకి దూకేశారు. అనంతరం సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. యజమాని, కెప్టెన్ కూడా సముద్రంలో దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.

# అమరత్వం,ఆయుష్షులపై జిన్‌పింగ్ పుతిన్‌ల ముచ్చట్లు

## అంతర్జాతీయ మీడియాలో వీరి చిట్‌చాట్ వైరల్



**బీజింగ్, సెప్టెంబరు 4:** ప్రపంచ రాజకీయాల్లో ఇద్దరు బలమైన నేతలుగా ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ చోటుచేసుకుంది. మనిషి ఆయుష్షు, అమరత్వం వంటి అంశాలపై వారిద్దరూ మాట్లాడుకోవడం చర్చనీయాంశం అయింది. చైనా రాజధాని బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో నిన్న జరిగిన సైనిక పరేడ్‌ను చూడటానికి వెళుతున్న సమయంలో ఈ ఇద్దరు నేతల మధ్య ఈ మాటామంతీ నడిచింది. ఈ సంభాషణలో పుతిన్ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ అభివృద్ధి వల్ల అవయవ మార్పిడులు సర్వసాధారణ మవుతాయని, దాని ద్వారా యవ్వనంగా ఉంటూ అమరత్వం సాధించవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి జిన్‌పింగ్ స్పందిస్తూ, ఈ శతాబ్దంలో మానవులు 150 ఏళ్ల వరకు జీవించగలరనే అంచనాలు ఉన్నాయని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వారిని చూసి నవ్వుతూ కనిపించినప్పటికీ, వారి సంభాషణలో పాలుపంచుకున్నారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఈ భారీ ఆయుధ ప్రదర్శనను నిర్వహించింది. దాదాపు 50 వేల మంది సందర్శకుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణులు, అత్యాధునిక డ్రోన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, ప్రపంచానికి యుద్ధం కావాలో, శాంతికావాలో తేల్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముందు జరిగిన షాంఘై సహకార సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు 20 దేశాల అధినేతలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే దిశగా 20 ఒప్పందాలపై సంతకాలు చేశారు. కృత్రిమ మేధ, గ్యాస్ పైప్‌లైన్ సహా పలు రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించారు.

# ఎనిమిదేళ్లకు మోడీ ప్రభుత్వానికి జ్ఞానోదయం


## ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను అనే నినాదాన్ని ఒకే దేశం, 9 పన్నులుగా మార్చేసిందన్నారు. సరళమైన పన్నుల విధానంతో జీఎస్టీ 2.0ను తాము 2019, 2024 మేనిఫెస్టోల లోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. 2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే ఎంఎస్‌ఎంఇరంగానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.


## టారిఫ్ వార్ నిలిపివేయకపోతే భారీ మూల్యం తప్పదు

### అమెరికాకు శశిథరూర్ హెచ్చరిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో అనుసరిస్తున్న సుంకాల యుద్ధాన్ని అమెరికా తక్షణమే విరమించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హెచ్చరించారు. ఒకప్పుడు చైనాను ఎవరు కోల్పోయారు అని వాషింగ్టన్‌లో చర్చ జరిగినట్టు, భవిష్యత్తులో భారత్‌ను ఎవరు కోల్పోయారని బాధపడే పరిస్థితిని తెచ్చుకోవద్దని అని ఆయన అమెరికాకు హితవు పలికారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలు ఇరు దేశాలకే కాక, ప్రపంచానికి కూడా మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రికలో రాసినవ్యాసంలో శశిథరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతులపై అమెరికా 50శాతం వరకు సుంకాలు విధించడం, ముఖ్యంగా రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకం వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

## నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులు చేస్తున్న పాక్



**కరాచి, సెప్టెంబరు 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న కీలకమైన నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులుచేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బతిన్న అన్ని ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా.


## లారీని ఢీకొన్న కారు: ఐదుగురు వ్యాపారులు మృతి



**పాట్నా, సెప్టెంబరు 4:** వేగంగా వెళ్తున్న కారు లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన ఐదుగురు వ్యాపారులు ఈ ప్రమాదంలో మరణించారు. ఈసంఘటన బీహార్‌లో జరిగింది. రాజధాని పాట్నాతో పాటు పరిసర జిల్లాల్లో పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్న వీరు బిజినెస్ పని కోసం ఫతుహాకు కారులోవెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాట్నాకు తిరిగి వస్తున్నారు. పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుయా మోర్ సమీపంలో జాతీయ రహదారి నంబర్ 83పై వేగంగా వెళ్తున్న ఆ కారు లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు చొచ్చుకెళ్లి ఇరుక్కు పోయింది. పెద్ద శబ్దం విన్న స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్లు, క్రేన్ సహాయంతో రెండు గంటలు శ్రమించిన తర్వాత మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు.

# భారత్, చైనాలపై యుఎస్ స్వరం సరికాదు

## రష్యా అధినేత పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీనిపై తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనాలపై అమెరికా చర్యలు సరైనవి కావన్నారు. ఎస్ఇఒ సదస్సు, మిలిటరీ పెరేడ్‌లో పాల్గొనేందుకు ఆయన చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రంప్ పరిపాలన ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులనూ అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తుందని ఆరోపించారు. భారత్-చైనాలు భాగస్వాములని పేర్కొంటూ వీరి ద్వైపాక్షికాన్ని ట్రంప్ బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. '1.5 బిలియన్ల మంది జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలు. ఆయా దేశాలకు ప్రత్యేక రాజకీయ వ్యవస్థలు, దేశీయ చట్టాలు ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నాలు చేస్తే అవి ఆ దేశ నాయకులను క్లిష్టతరంలోకి నెట్టేస్తాయి. ఈ క్రమంలో వారిలో ఎవరైనా బలహీనపడితే.. అతని రాజకీయ జీవితం ముగిసిపోతుంది. ఇరు దేశాల చరిత్రలో వలసవాదం వంటి కష్టతరమైన కాలం నడిచింది. వారి సార్వభౌమాధికారంపై చాలాకాలం పాటు పన్ను విధించారు. ఇప్పుడు వాటన్నింటికీ కాలం చెల్లింది. ఇంకా వాటిని అణగదొక్కేలా మాట్లాడటం సరైనది కాదు. భాగస్వాములతో మాట్లాడేప్పుడు సరైన పదాలు ఉపయోగించాలి' అని పుతిన్ పేర్కొన్నారు. కాగా ఈ ఉద్రిక్తతలు త్వరలో ముగుస్తాయన్నారు. మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ఈ క్రమంలో అమెరికాలోని కొందరు నాయకులు భారత్‌పై నోరు పారేసుకుంటున్నారు. దీంతో ఇరు దేశాల మధ్యసంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే, భారత్‌పై విధించింది సెకండరీ సుంకాల మాత్రమేనని ట్రంప్ అన్నారు. ఆ దేశంపై రెండు,మూడు విడతలు ఉన్నా యన్నారు. ఈ క్రమంలోభారత్‌తో కలిసే ఉన్నా మంటూనే ఆదేశం ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందని ఆరోపించారు.

05-09pg6exHMNWJQE 10_05-09pg6exHMNWJQE.qxd 9/5/2025 12:31 AM Page 1



# రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా సాగుతుందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక , మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు ప్రకటించారు."ఎక్స్" వేదికగా ఆయన చేసిన పోస్టులో ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని , వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని కూటమి ప్రభుత్వం అణిచివేత పనులు చేయదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు .యూరియా సరఫరా లో గత ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు.. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే... కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసాం.యూరియా సరఫరా, పంపిణీ పూర్తి పారదర్శకంగా అమలు చేస్తూ, గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ పనిచేస్తుందన్నారు.ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచాం. మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20 ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.2021- 22 నుండి 23 - 24 వరకు గత ప్రభుత్వం మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం (2025 26) లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామన్నారు.గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31 శాతం గతం కంటే ఎక్కువ..విజిలెన్స్, రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనికీలు ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా ఉందన్నారు.. ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో బఫే మాదిరిగా అన్న పదానికి వైసీసీ నేతలు వక్రభాష్యం పలకటం వారి చౌక బారుతనానికి నిదర్శనం..ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందన్నారు.

.ఇదే సమయానికి గత సంవత్సరాల కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు,.నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయంలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు గుర్తించాలన్నారు.

# టోక్యో అంతర్జాతీయ గిఫ్ట్ షోలో ఆంధ్ర హ్యాండ్లూమ్స్

**విజయవాడ సెప్టెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో ) జపాన్‌లోని అతిపెద్ద లైఫ్‌స్టైల్, గిఫ్ట్ ప్రదర్శన అయిన టోక్యో ఇంటర్నేషనల్ గిఫ్ట్ షోలో రాష్ట్ర చేనేత అద్భుత వారసత్వాన్ని ఆవిష్కరిస్తోంది. సెప్టెంబర్ 5 వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శనలో ఆప్కో ప్రత్యేకంగా మహిళల దుస్తులు (టాప్స్, డ్రెస్సులు, జాకెట్లు, స్విమ్‌గౌన్లు - పులగుర్త, ఇస్కపల్లి, పొందూరు), పురుషుల షర్టింగ్ మరియు వస్త్రాలు (ప్లెయిడ్స్, గింగం - ఎథముక్కల, యెమ్మింగన్నూరు, అంపోలు, ఇస్కపల్లి), గృహోపకరణాలు (కుషన్స్, కర్టెన్స్ - ఇస్కపల్లి), వంటింటి వస్త్రాలు (బ్లాక్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ టేబుల్‌క్లోత్‌లు, రన్నర్లు, ప్లేస్‌మ్యాట్స్ - ఇస్కపల్లి, అంపోలు) ప్రదర్శిస్తోంది. సాంప్రదాయ వీవర్లను శక్తివంతం చేసి, వారికి గ్లోబల్ మార్కెట్లతో అనుసంధానం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. ఈ అంతర్జాతీయ వేదికలో ఆంధ్రప్రదేశ్ చేనేతలను ప్రదర్శించడంలో చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, కమిషనర్ రేఖా రాణి కీలకపాత్ర పోషించారు.

# చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్‌తో కూడిన వీవర్ కార్డు

## - చేనేత మంత్రి సవిత



**విజయవాడ.సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత మరియు హస్తకళల ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025) ను గురువారం మంత్రి ఎస్. సవిత, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు దగ్గర నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్ కు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్స్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహనకు వస్తున్నారన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేతను ధరిస్తున్నారన్నారు.

# గుత్తి, తాడిపత్రి స్టేషన్లలో ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం

**అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం పార్లమెంట్ పరిధిలో గుత్తి , తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా, రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం అనంతపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రాబోయే రోజుల్లో రైళ్లు గుత్తి , తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది.గుత్తి రైల్వే స్టేషన్లో నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 16351) ఉదయం పూట 10.54 గంటలకు, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్ళు ఎక్స్‌ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 16352) తెల్లవారుజామున 2. 14 గంటలకు గుత్తి స్టేషన్ లో ఇకనుంచి నిలబడుతుంది అని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అదేవిధంగా తాడిపత్రి రైల్వే స్టేషన్లో ముంబై సి ఎస్ ఎం టి నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ (16352) హాల్ట్ కల్పించిన రైళ్లు: తెల్లవారుజామున 1.29 గంటలకు తాడపత్రి రైల్వే స్టేషన్లో ఇకనుంచి నిలబడుతుంది అని ఎంపీ తెలిపారు. ఉంటుంది. తిరుపతి నుంచి ఔరంగాబాద్ వెళ్లే వారాంతపు ఎక్స్‌ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 17622) 2.09 గంటలకు ఇకనుంచి తాడపత్రి లో నిలబడుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుంచి ఆమదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్) ట్రైన్ నెంబర్ (20953) ఉదయం పూట 4.39 గంటలకు తరపతి టు నిలబడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.అదేవిధంగా, అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎంపీ అంబికా గారు చేసిన మరిన్ని విజ్ఞప్తులు కూడా రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నాయి. వాటికి కూడా త్వరలో అనుకూలమైన నిర్ణయాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రజల అవసరాలు నెరవేర్చడం నా ధ్యేయం. రైల్వే హాల్ట్‌ల ద్వారా గుత్తి, తాడిపత్రి ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. మిగతా విజ్ఞప్తులపై కూడా త్వరలో శుభవార్త రాబోతుంది" అని పేర్కొన్నారు. అనంతపురం, రాయల చెరువు పలు రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్ట్ కి సంబందించిన ప్రతిపాదనలు అందించగా, రైల్వే శాఖ ఆమోదానికి సిద్ధంగా ఉంది ఆయన వెల్లడించారు..

# పారదర్శకతతో రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర

## - ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** నెల్లూరు బారాషాహీద్ దర్గా ఎదురుగా ఉన్న నెల్లూరు క్లబ్ సమావేశ మందిరంలో జిల్లాలోని ముఖ్యమైన తాసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ పాల్గున్నారు ఈ కార్యక్రమంలో, తాసిల్దార్లు ఎదుర్కొంటున్న, పలు సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకొని రాగా రాష్ట్ర అధ్యక్షులు రెవెన్యూ శాఖలో జవాబుతారీ వేగమంతపైన మరియు పారదర్శకతతో కూడిన రెవెన్యూ పాలన గురించి సుదీర్ఘం గా వివరించడం జరిగింది. రెవెన్యూ శాఖలో కీలకమైన తహసిల్దార్లు ప్రజల హక్కుల పరిరక్షణకు, భూసంబంధిత రికార్డుల నిష్పక్షపాత నిర్వహణకు, పారదర్శకతతో, సేవా నిబద్ధతతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందించేందుకు, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, విధుల పట్ల నిజాయితీతో, నిష్ఠతో పని చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మద్దతు గా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అందరు తహసిల్దారులతో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ నెల్లూరు నగరంలోని నెల్లూరు క్లబ్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జవాబుదారీ, వేగవంతమైన మరియు పారదర్శకత తో కూడిన రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర" పై పూర్తి స్థాయి లో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రెసిడెంట్ అల్లం పాటి పెంచల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్ పీటర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మురళితో పాటు పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా శీతారామన్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పిం చారు. వ్యవసాయ యంత్రాలు, పరిక రాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న ఈ జీఎస్టీ వల్ల ముఖ్యంగా చిన్న, సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతు న్నారన్నారు. అలాగే ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 నుంచి 16.5 కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని చెప్పారు. దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఎఫ్‌ఎఫ్‌బిఎస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. 2018లో ఉన్నట్లుగా 44 దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండడంతో పాటు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై 5 జీఎస్టీ విధించడం నేతన్నల ఉత్పత్తులు మార్కెట్లో పోటీ తట్టుకోలేని పరిస్థితిని తెచ్చిందని పేర్కొన్నారు.

# మద్యం సేవించి పాఠశాలకు ఉపాధ్యాయుడు!

## సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యాడు. పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపా ధ్యాయుడు తప్పటడుగులు వేయడం తో అధికారులు సస్పెండ్ చేసి చర్యలు తీసుకు న్నారు. ఆసిఫాబాద్ జిల్లా లోని జైనూరు మండల పరిధిలోని సుకుతు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇదే పాఠ శాలలో జే విలాస్ అనే వ్యక్తి ఉపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరవు తున్నాడు.



రైల్వే జీఎంకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

# దుర్గమ్మ ఆలయంలో తిరుమల తరహాలో భక్తులకు సేవలు

## - మంత్రి ఆనం రామనారాయణ

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జమ్మిదొడ్డి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజుల పాటు జరిగే దసరా ఉత్సవాల్లో తిరుమల తరహాలో భక్తుల రద్దీ నియంత్రణ, సేవలందించాలన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని దానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం ద్వారా భక్తులకు సేవలందించడానికి ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఉత్సవాల్లో ఎప్పటికప్పుడు సరైన సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నందున మహిళా భక్తులు పెరుగుతారని అంచనా వేస్తున్నామని ఆమేరకు వారికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలో రెవెన్యూ, దేవదాయ, హోం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ముందుకెళతామన్నారు ఈనెల 15లోగా అన్ని పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో అన్ని అనుమతులు త్వరితంగా ఇస్తున్నట్లు కమీషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు. భక్తుల సంఖ్య పెరిగే అవకావం వుండడంతో వెస్ట్ బైపాస్ వినియోగించుకుని ట్రాఫిక్ ఇబ్బంది అధిగమిస్తామన్నారు. ఈ సమీక్షలో విజయవాడ సిపి రాజశేఖర్ బాబు, దేవదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, ఇఓ వికె శీనా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రు.4,57,31,258ల నగదుతో పాటు 400 గ్రాముల బంగారం, 7కెజిల 650 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ 524 యుఎస్ఎ డాలర్లు, 70 ఇంగ్లాండ్‌పౌండ్లు, 52 సింగపూర్ డాలర్లు, 60 ఆస్ట్రేలియా డాలర్లు, 590 యుఎఇ దిర్హమ్స్, 300 ఓమన్ బైసాలు, 73 ఖతార్ రియాల్స్, 210 మలేషియా రింగట్స్, 115యురోలు, 6.1/3 కువైట్ దినార్లు, 10 న్యూజిలాండ్ కరెన్సీ, 100 హాంకాంగ్ డాలర్స్,

270 కెనడా డాలర్లు లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దుర్గమ్మవారి భక్తులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్, ఆలయ సిబ్బంది, దేవదాయ ఎశాఖ అదికారులు, సిబ్బంది పాల్గొనగా ఇఓ పర్యవేక్షించారు.

దుర్గమ్మవారిని దక్షిణమధ్య రైల్వే నూతన జిఎం సందీప్ మాధుర్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి

## కేంద్ర మంత్రి కుమారస్వామితో రామచంద్రయాదవ్ భేటీ



**ప్రభాతవార్త ప్రతినిధి పుంగనూరు, సెప్టెంబర్ 4** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల తరుపున బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పోరాటానికి సన్నద్ధమయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు తొలి అడుగు వేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామితో గురువారం భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని ఆయన కుమారస్వామి దృష్టికి తీసుకువచ్చారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల మనోవేదనను వినతిపత్రం రూపంలో కుమారస్వామికి అందజేశారు. రామచంద్రయాదవ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి కుమారస్వామి సానుకూలత వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న తాజా పరిణామాలతో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై వివరాలు కావాలని ఆయన వెంటనే అధికారులను ఆదేశించారు. కాగా,ఇటీవల రామచంద్రయాదవ్ విశాఖ పర్యటనలో భాగంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలు భేటీ అయ్యారు. తమ సమస్యను రామచంద్రయాదవ్ కు వివరించారు. తీసుకువచ్చారు. దీంతో అప్పుడే రామచంద్రయాదవ్ ఉద్యోగ సంఘ నాయకులకు మాట ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా బిసివై పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. అందులో భాగంగా ఆయన గురువారం కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపాలను విజ్ఞప్తి చేశారు. రామచంద్రయాదవ్ తీసుకుంటున్న చొరవ పట్ల స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెవిరెడ్డి ఇంట్లో కొనసాగిన సిట్ అధికారుల సోదాలు

## - ఆరు కంపెనీల రికార్డ్ స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు





మీడియాతో మాట్లాడుతున్న సిట్ అధికారి

**తిరుపతిరూరల్,సెప్టెంబర్04 ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్‌లో ఆరోఫణలు ఎదుర్కొని, రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంట్లో సిట్ అధికారుల బృందం సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి సిట్ అధికారుల బృందం దాదాపు 20మంది తుమ్మలగుంటలో ఉన్న చెవిరెడ్డి ఇంట్లో సోదాలు చేస్తున్నారు. మధ్యాహ్నం వరకు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు, తనయులు మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలను మౌఖికంగా ప్రశించినట్లు సమాచారం. అనంతరం రికార్డ్స్ పరిశీలించి, వ్యాపార లావాదేవీలకు సంబందించి రికార్డ్స్ పరిశీలించి, కొన్ని రికార్డ్సును స్వాధినం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిన్న చెవిరెడ్డి కంపెనీలలో సోదాలు నిర్వహించి, తుమ్మలగుంటలో కూడా సోదాలు నిర్వహించటానికి రాగా కుటుంబ సభ్యులు ఇంట్లో లేనందున సిట్ అధికారులు వెనుతిరిగిన విషయం తెల్సిందే. మద్యం కుంభకోణం కేసులో 38వ ముద్దాయిగా 79రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన ఆరు రకాల కంపెనీలకు సంబంధించిన రికార్డ్సును స్వాధీనం చేసుకుని సిట్ కార్యాలయానికి పంపుతామని సిట్ అధికారి తెలిపారు. తిరిగి ఎప్పుడు విచారణ చేస్తామనేది ఇంకా తెలియరాలేదన్నారు.

సిట్ అధికారులకు సహకరించాం : తుడ మాజీ ఛైర్మెన్ మోహిత్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంతో కష్టపడి ఒకస్థాయికి వచ్చాడని, మీడియాలో లేనివి ఉన్నట్లుగా చూపించడం బాధాకరమని తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వాపోయారు. సిట్ అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చామని, కొన్ని రికార్డ్స్ సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

# గణనాథునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన తిరుకళ్యాణం, అశ్వవాహనసేవ సందర్భంగా ఉభయదారులైన వేర్వేరు వంశస్థులచే వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు తిరుకళ్యాణం ఉభయదారులైన కాణిపాకం, తిరువణంపల్లె వణిగవంశస్థులు, అశ ్వవాహనసేవ ఉభయదారులైన బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాధుల గోనుగుంట బలిజ వంశస్థులు వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు. వీరు స్థానిక మణికంఠేశ్వరాలయం నుండి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ అష్టోత్తర శత కలశాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వుంచి ఊరేగింపుగా తీసుకువచ్చిన అష్టోత్తర శత కలశాలలోని పాలతో అభిషేకించారు. అలాగే పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి, అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈసందర్భంగా వేదపండితులు మంత్రపుష్పం గావించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.దీనితో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ధనపాల్, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు,స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలా సుధీర్‌లతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లలను హతమార్చి తండ్రి ఆత్మహత్య!





**కల్వకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కన్నబిడ్డలను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన ఆ తండ్రి.. ఆ చిన్నారులను పెట్రోల్ పోసి అతికిరాతకంగా కాల్చి చంపాడు. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసు కున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఎర్రగుంట పాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు(35)కు, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యతో గొడవపడిన గుత్తా వెంకటేశ్వర్లు కాలయముడిగా మారాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపం లోని చెరువు వద్ద వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకోవడం తో ఈ నెల 2న వెల్దండ ఎస్సై కురుమూర్తి సంఘటన స్థలాన్నికి చేరుకొని గుర్తుతెలియని శవంగా భావించి పంచా నామా నిర్వహించిన అనం తరం గుత్తా వెంకటేశ్వ ర్లుగా గుర్తించారు. ఈ క్రమంలో హాజీపూర్ నుంచి పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి అచ్చంపేట, ఉప్పు నుంతల, వెల్దండ పోలీసులు బృందాలుగా ఏర్పడి పిల్లల కోసం వెతికారు. అల్లారు ముద్దుగా చూసు కోవాల్సిన తన ముగ్గురు పిల్లలను కుటుంబ సమ స్యల కారణంగా గత నెల 3న వారితో దోర్నాల మీదుగా డిండికి బైక్‌పై వచ్చి వర్షిణి(6), శివధర్మ(4) లను అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం సూర్య తండా సమీపం లోని గుంటల ప్రాంతంలో తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. మరో కుమార్తె మోక్షిత(8)ను కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులో పెట్రోల్ పోసి హతమర్చాడు.

5-9P□g7exHMNWJQE 11_5-9P□g7exHMNWJQE.qxd 9/5/2025 12:25 AM Page 1



# వరద నష్ట నివేదికలు జాగ్రత్తగా సిద్ధం చేయండి

### నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం విధానాలకు అనుగుణంగా వరద నష్ట నివేదిక తయారించాలని ఏ మాత్రం పొరపాటు జరిగినా విపత్తు సహాయం బాధితులకు అందకుండా పోతుందని అధికారులను నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనలో క్షేత్రస్థాయిలో, జిల్లా సమీక్షా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని. చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్య మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని, పోచారం, నిజాంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు. జహీరాబాద్ ఎంపి సురేష్‌షెట్కార్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసి ప్రజల ప్రాణాల సంరక్షణ చేశారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కారనడం సరికాదు

### పద్మాదేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరంపై శాసనసభలో బిఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ దొంగతనాన్ని ఎండగట్టారని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సిఎం రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించిందని, హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కవిత రౌండ్‌టేబుల్ భేటీపెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదని, రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కవిత ఉన్నారని మండిపడ్డారు. కెసిఆర్ కుమార్తెగా కవిత గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని, కవిత తనకు తానే గొయ్యి తవ్వుకు న్నారని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇటి నర్సింహ

## రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలి

### ఎంపిలకు సిపిఐ నేత ఇటి నర్సింహ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను సమర్థించే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ విజ్ఞప్తి చేశారు. నిరంకుశ, నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలో అనుభవం ఉన్న వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి అన్ని విధాల అర్హుడని ఆయన చెప్పారు. గురువారం సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వ ర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని జరుగుతున్న పోరాటంలో నిజాయితీగా ఆయన తన బాధ్యతను నిర్వహి స్తారని, గతంలో ఆయన న్యాయ మూర్తిగా ఉన్న సందర్భంలో ప్రజాస్వామ్య దృక్పథం కలిగి రాజ్యాంగాన్ని, పౌరుల హక్కులను కాపాడటం కోసం తీర్పులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో అత్యంత విశిష్టమైన, ప్రగతిశీల న్యాయనిపుణులలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఒకరన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ రాష్ట్ర మహా సభలలో పార్టీ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.టి.నర్సింహను హైదరాబాద్ జిల్లా సమితి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించింది.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. జి.హరగోపాల్

## కాల్పుల విరమణతోపాటు మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

### ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఇప్పటికే 7,500 మంది ప్రముఖులు, పౌరులతో సంతకాలను సేకరించామని పలువురు ప్రజాస్వామిక వాదులు తెలిపారు. ఇంకా సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామన్నారు. పూర్వవిప్లవవిద్యార్థి వేదిక ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామికవాదులు మాట్లాడారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ బిజెపి కూటిమి తప్ప మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా మావోయిస్తులతో శాంతిచర్చలు జరపాలని కోరుతున్నాయన్నారు. మావోయిస్టులు లేవదీసిన సామాజిక సమస్యలను పరిష్కారించాలేగాని, అణిచివేత పరిష్కారం కాదన్నారు. తెలంగాణ పౌర సమాజం అభిప్రాయాన్ని కూడగట్టడానికి పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రెండు నెలల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టందని ఆయన వివరించారు. మావోయిస్టులపై కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపేతర ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కోరారు. దేశ పౌరులందరికి రాజ్యాంగం కలి ్పంచిన జీవించే హక్కును కాపాడటానికి కాల్పుల విరమణ ప్రకటించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు సజయ్, నాగయ్య, ఎ.కె.ప్రభాకర్, మేల్కో మార్గరేట్, దొంతం చరణ్, రెహెమాన్, ప్రహ్లాద్, విరహత్‌ఆలీ, నరేష్‌కుమార్, అనుశ్రీ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగంపైన ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, జీవించే హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.



## సజ్జనార్ ఎన్నో సంస్కరణలు చేపట్టారు!

### ఆర్టీసి ఎండిగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న ఆయనకు ఉన్నతాధికారుల సన్మానం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) వైస్ చైర్మన్, ఎండీగా విసి సజ్జనార్ పలు సంస్కరణలు తీసుకొచ్చారని ఆర్‌టిసి ఉన్నతాధి కారులు అన్నారు. సంస్కరణల మూలంగా ఆర్‌టిసి ముందుకు సాగుతోందని అన్నారు. సజ్జనార్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్, ఎండిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్‌టిసి ఉన్నతాధికారులు, అధికారులు గురువారం అభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురు వారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్, ఎండిగా సంస్థలో సజ్జనార్ ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలను ఉన్నతాధికారులు, అధికారులు గుర్తుచేసుకున్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 24వ ర్యాంక్

### ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి ప్రధాన కారణం

### ఉపకులపతి అల్దాస్ జానయ్య

**అత్తాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమవర్క్ -2025 గురు వారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో పీజెటీఏయూ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది. ఇప్పుడు పనితీరు మెరుగుపరుచుకుని 24 ర్యాంకు సాధించిందని పీజెటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో పీజెటీఏయూ నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పీజెటీఏయూ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ యేడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఖిఖిరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే వినూత్న కార్యక్రమాన్ని అమలుచేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్ర వేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ( ఐసీఏఆర్), ముఖ్యమంత్రి రేవంత్ ండ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.



ఉపకులపతి అల్దాస్ జానయ్య

## జిఎస్‌టి తగ్గింపు.. సామాన్యులకు ఎంతో ఊరట

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జిఎస్‌టి స్లాబ్‌లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జిఎస్‌టి ట్యాక్స్ తగ్గిస్తూ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. 12శాతం, 28శాతం పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసిందని, 12శాతం స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5శాతం స్లాబ్‌లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జిఎస్‌టి శాతం జీరోకు తగ్గించబడిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో, జిఎస్‌టి రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మోడీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆత్మనిర్భర అభివృద్ధి

పరచిన భారత్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తుందన్నారు. మోడీ తల్లిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి జిఎస్‌టి తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలోని భాగ్యనగరం గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు రానున్నారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నారని తెలిపారు. భారతదేశం అమెరికా, రష్యా వంటి దేశాలపై ఆధారపడే దేశం కాదు. అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియాను ముందుకు తీసుకుని జిఎస్‌టి రేట్లు తగ్గించిందన్నారు. తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తుందని, మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తుందని, రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోలేకపోతుందన్నారు.

## అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుచేయాలి

### సిఎంకు న్యాయవాదుల పోస్ట్‌కార్డుల ఉద్యమం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విన్నవించాలని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేరి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్ లు న్యాయవాద సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యక్ష సమా వేశంలో వారు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దౌర్జన్యాలు జరుపడమేగాక వారిని హత మారున్తున్నారని ఆవేదనను వ్యక్త పరిచారు. న్యాయవాద వృతిలో భాగంగా న్యా యం కోసం పోరాడుతున్న న్యాయవాదుల ప్రా ణాలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుపరచాలని డిమాండ్ చేశారు.




రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించిన ప్రత్యక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాదులు

## రూ.4 కోట్ల విలువైన ఇంటిని యాదగిరీశుడికి విరాళమిచ్చిన భక్తుడు

### దాత ముత్తినేని వెంకటేశ్వర్లును అభినందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తిలక్‌నగర్ లో నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ "రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాద గిరిగుట్ట ఇఒ వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ+3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సు లు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

## బాలికపై అత్యాచారం కేసులో 22 యేళ్ల జైలు, జరిమానా

**చండూరు రూరల్, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగిందిజ బాధితురాలు తల్లి తేది 18 /12/2016 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన నసీఆర్‌నెం:139/2016 ఎస్సీ. పీఓసీఎస్ నెం : 214/2018 యూ/ఎస్ 452,506,376(1)(ఎన్) ఐపీసీ సెక్షన్ 5(హెచ్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్2012 మరియు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా గురువారం రెండో అడిష నల్ కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు, అత్యాచారం, ఫోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, 1) సెక్షన్ ఐపీసీ ఫోక్సో చట్టం(సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012) ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా, 2) ఐపీసీ సెక్షన్ 4521 సంవత్సరం కారా గార శిక్ష మరియు రూ.5,000 జరినామ, 3) ఐపీసీ సెక్షన్ 506 (క్రిమినల్ ఇంటిమిడేషన్)కు గాను 1 సంవత్సరపు కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించగా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35,000/జారినామా బాధితురాలికి రూ.10 లక్షల రూపా యల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలు వడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ తెలిపారు.

ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన సీఐ రమేష్ కుమార్,ఎస్సై భాస్కర్‌రెడ్డి అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్లగొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ నర్సింగ్ వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ రామాంజనేయులు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



బిసి భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో రాజ్ కుమార్, నీల వెంకటేష్ తదితరులు

## ఫీజు బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వారం రోజుల్లో కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుం దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం బిసి భవన్‌లో 14 బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో మంత్రులు, ఎమ్మెల్యేలను ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి 14 బీసీ సంఘాలు ప్రతినిధుల సంతకాలతో లేఖ రాశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం తగదన్నారు. ఫీజులు కట్టాలని విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 20 నెలల్లో రూ.20లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఏపీలో 1500 కోట్లు విడుదల చేశారు. మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు రాజ్‌కుమార్, లాల్ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, మోడీ రాందేవ్, రేగుల మధుసూదన్ రావు, లింగయ్య యాదవ్, నిఖిల్ పటేల్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రజారాజ్యం కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

## కెసిఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

### టిపిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కేవలం మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్‌కుమార్‌పైనే ఆరోపణలు చేసిందని, కేటీఆర్, కెసిఆర్‌లు కూడా అవినీతి అక్రమాలలో భాగస్వాము లేనని ఆయన ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవితకు అవినీతి అక్రమాలు కనిపించలేదని, ఇప్పుడు నీతులు చెప్తుందని ఆయన ధ్వజం మెత్తారు. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు కెసిఆర్ పాలనలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్రదర్యాప్తు జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇసుక మాఫియాను నడిపించి ఎంతోమంది అమాయకుల ప్రాణాలు తీశారని దీనిపై కూడా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిజెపి నేతల భేటీ

### రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరుకావాలని కోరిన నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబరు 17న నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన రజాకార్ సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్‌లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కోరారు. గురువారం తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ సి. అంజి రెడ్డి నేతృత్వంలోని బృందం గవర్నర్‌ను కలిసారు. గవర్నర్‌ను కలిసిన వారిలో కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గూడూరు నారాయణ్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, పి. విక్రం రెడ్డి, నందకం దివాకర్, పాతూరి కరుణ పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని విమోచన కమిటీ చైర్మన్ అంజిరెడ్డి తెలిపారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యాక్రమాలు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పిలుపు ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ కోసం జన్మ ఇచ్చిన తల్లి కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, రక్తదాన శిబిరం వరకు అనేక సేవా కార్యక్రమాల గురించి వారికి వివరించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంస్థాగత చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, శాసనమండలి సభ్యులు మల్క కొమరయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, గీతామూర్తి, గణేష్ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

MN 12 ONG_05-09pg10exHMNWJQE.qxd 9/4/2025 11:51 PM Page 1




# వరల్డ్ నం.1 బుమ్రా



## బౌల్లర్ల ఐసిసి ర్యాంకింగ్స్ టాప్ లేపిన ముగ్గురు హీరోస్





**న్యూఢిల్లీ:** బౌలింగ్‌లో భారత్‌తో పాటు, వివిధ దేశాలకు ప్లేయర్లు టాప్ రేపారు. ఐసీసీ విడుదల చేసిన బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ముగ్గురు ప్లేయర్లు సత్తాచాటారు. ఈసారి మూడు ఫార్మాట్‌లు టెస్ట్, వన్డే, టీ20లలో ముగ్గురు వేర్వేరు బౌలర్లు ప్రపంచంలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు. టెస్టుల్లో భారత్‌కు చెందిన జస్ప్రీత్ బుమ్రా, వన్డేల్లో దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్, టీ20లో న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ అగ్రస్థానంలో ఉన్నారు. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. అతడి వద్ద 889 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బుమ్రా కెరీర్‌లో అత్యధికంగా 908 రేటింగ్ పాయిం ట్లను 2025లో ఆస్ట్రేలియాపై సిడ్నీ టెస్టులో సాధించాడు. తన స్పెషల్ బౌలింగ్ శైలి, పర్ఫెక్ట్ యార్కర్లకు బుమ్రా ప్రసిద్ధి. అతని బౌలింగ్‌తో ఎన్నోసార్లు మ్యాచ్‌ను మలుపు తిప్పి భారత్‌కు విజయాన్ని అందించాడు. ముఖ్యంగా విదేశీ పిచ్‌లపై అతడి ప్రదర్శన టీమిండియాకు పెద్ద బలంగా మారింది. ఇక వన్డేలో కేశవ్ మహారాజ్ సత్తా చూపించాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహారాజ్ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం అతనికి 671 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 741 రేటింగ్ పాయింట్లను 2023లో కోల్‌కతాలో ఆస్ట్రేలియాపై సాధించాడు. మహారాజ్ తన కంట్రోల్డ్ బౌలింగ్, బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి పెంచేందుకు పేరుగాంచాడు. వన్డే క్రికెట్‌లో తన ఖచ్చితత్వం, ఓర్పుతో అనేక కీలక మ్యాచ్‌లలో తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అలాగే టీ20లో నంబర్ 1 స్థానాన్ని జాకబ్ డఫీ కైవసం చేసుకున్నాడు. టీ20 అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ మొదటి స్థానానికి చేరుకున్నాడు. అతని ఖాతాలో 717 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 750 రేటింగ్ పాయింట్లను 2025లో హరారేలో దక్షిణాఫ్రికాపై సాధించాడు. డఫీ తన వేగవంతమైన బౌలింగ్, స్వింగ్, డెత్ ఓవర్లలో కంట్రోల్డ్ కు పేరుగాంచాడు. అతని బౌలింగ్‌లో వైవిధ్యం బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడుతోంది.

## వరల్డ్ నంబర్ 1గా షూటర్ సురుచి



**న్యూఢిల్లీ:** ప్రపంచ నంబర్ 1 మహిళా ఎయిర్ పిస్టల్ షూటర్‌గా 19 ఏళ్ల సురుచి సింగ్ నిలిచింది. తాజా ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ షూటర్‌గా రికార్డుకెక్కింది. ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, భారత యువ షూటర్ సురుచి తన కెరీర్‌లో తొలిసారిగా మహిళల ఎయిర్ పిస్టల్‌లో ఈ ర్యాంక్‌ను సాధించింది. 4162 పాయింట్లతో సురుచి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో ఉన్న ముగ్గురు చైనా షూటర్లను అధిగమించింది. ఈ సంవత్సరం ఆమె సీనియర్ అంతర్జాతీయ అరంగేట్రం చేసి వరుసగా 3వ్యక్తిగత ప్రపంచకప్ టైటిళ్లను గెలుచుకోవడంద్వారా తన కెరీర్‌కుఅద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ విజయం భారత షూటర్ సురుచికి తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుతుంది. ఇకపారిస్ ఒలింపిక్స్ పతక విజేత మనుభాకర్ ప్రస్తుతం మహిళల ఎయిర్ పిస్టల్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 1988 రేటింగ్‌తో ఆరో స్థానంలో ఉంది. అలాగే ఆసియా ఛాంపియన్ అయిన సిఫ్ట్ కౌర్ సమ్రా, మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న ఏకైక భారతీయ షూటర్. ఆమె ప్రస్తుతం 3034 రేటింగ్‌తో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. నార్వేకు చెందిన మ్యూనిచ్ ప్రపంచ కప్ ఛాంపియన్ జీనెట్ హెగ్ డ్యూస్టాడ్ తర్వాత ఆమె ఉంది.




## హాకీ ఆసియా కప్.. కొరియాతో భారత్ మ్యాచ్ డ్రా

**న్యూఢిల్లీ:** హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో కొరియాతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 2-2తో డ్రా చేసుకుంది. పురుషుల ఆసియా కప్ రాజ్‌గిర్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు విజయయాత్రకు అవాంతరం ఏర్పడింది. కొరియా తమ తొలి సూపర్ 4 గేమ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. భారత్ తరపున హార్దిక్ సింగ్ (8), మన్దీప్ సింగ్ (53) గోల్స్ సాధించగా, కొరియా తరపున జిహున్ యాంగ్ (12), హ్యెయోన్ హాంగ్ కిమ్ (14) గోల్స్ చేయడంతో, భారత్ ఒకే ఒక్క పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రెండవ మరియు ఏడవ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడం ద్వారా భారత్ ఆరంభాన్ని ఇచ్చింది.

8వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ మిడ్‌ఫీల్డ్‌లో బంతిని గెలిచి హార్దిక్ సింగ్ (8)కి ఆడాడు. కొరియా వరుసగా 2 గోల్స్ చేసి పోటీలో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. 12వ నిమిషంలో జుగ్‌రాజ్ సింగ్ చేసిన ఫౌల్ కారణంగా కొరియాకు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. జిహున్ యాంగ్ (12) షాట్‌తో కొరియా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. రెండవ క్వార్టర్ రెండు జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. 22వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ లాంగ్ పాస్ ఆడగా కొరియా గోల్ కీపర్ బలమైన సేవ్‌తో ఎదుర్కొన్నాడు. మూడవ క్వార్టర్ కూడా కొరియా స్వల్ప ఆధిక్యంలో నిలిచింది.

53వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ కొరియా రక్షణ ద్వారా మన్దీప్ సింగ్ (53) కు సరైన పాస్ ఇచ్చి ఆటను మళ్ళీ సమం చేశాడు. ఆ తర్వాత భారతదేశం మరియు కొరియా రెండింటికీ పెనాల్టీ కార్నర్లు వచ్చాయి, కానీ వారు విజయ గోల్ సాధించలేకపోయారు. రెండు జట్లు చాలా పోటీతత్వంతో నాలుగు క్వార్టర్ల తర్వాత డ్రాగా ముగించాయి.

## యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు బాంబ్రీ జంట



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో పురుషుల డబుల్స్ విభాగంలో యుకీ భాంబ్రీ-వీనస్ జోడీ తొలి గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో కలిసి భంబ్రీ అనుభవజ్ఞులైన ద్వయం నికోలా మెక్టిక్-రాజీవ్ రామ్‌లపై 6-3, 6-7, 6-3 తేడాతో మూడు సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇండో కివీ జంట నాల్గవ గేమ్‌లో తొలి బ్రేక్ సంపాదించి, ప్రత్యర్థులపై ప్రారంభంలోనే ఒత్తిడి పెంచడంతో మ్యాచ్‌కు మంచి ఆరంభం లభించింది. వారు మ్యాచ్‌లో తొలి బ్రేక్ పాయింట్‌ను వదులుకోవడంతో తదుపరి ఆటలోనే వారికి సవాలు ఎదురైంది, కానీ చివరికి వారు దానిని కాపాడుకుని తమ ఆధిక్యాన్ని కొనసాగించారు. తొమ్మిదవ గేమ్‌లో ఇండో కివీ జంట మరో బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కాపాడుకుంది. కొద్ది పోరాటం తర్వాత మ్యాచ్ యొక్క ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండు జతలు ఒక్కొక్క బ్రేక్ కోల్పోవడం, ఇతర సర్వింగ్ గేమ్‌లలో కూడా సుఖంగా కనిపించకపోవడంతో రెండవ సెట్‌లో కూడా సర్వ్‌లతో ఈ పోరాటం కొనసాగింది. అయితే, రెండు జతలు ఒకరి బలమైన రిటర్న్ గేమ్‌ను మరొకరు రద్దు చేసుకున్నారు మరియు రెండవ సెట్‌లో టైబ్రేక్‌ను బలవంతంగా సాధించారు, దీనిని రాజీవ్ మరియు మెక్టిక్ 8-6 తేడాతో గెలుచుకున్నారు. చివరి సెట్‌లో ఏడవ గేమ్ వరకు ఎటువంటి బ్రేక్‌లు ఇవ్వలేదు. కానీ, పరిస్థితులు మారిపోయాయి, ఇండోకివీ జంట చివరి సెట్‌ను గెలుచుకుని కీలకమైన 5-3 ఆధిక్యాన్ని సాధించింది, ఏడు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని చివరికి గేమ్‌ను కైవసం చేసుకుని చివరి నాలుగు స్థానాల్లో చోటు సంపాదించాడు.

## క్వాలిఫయర్స్‌లో విజయంతో ప్రారంభించిన భారత్

### 2-0 తేడాతో బహ్రెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23, ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ప్రచారాన్ని భారత్ విజయంతో ప్రారంభించింది. ఖతార్‌లోని దోహాలో గురువారం జరిగిన మ్యాచ్‌లో బహ్రెయిన్‌పై 2-0 తేడాతో భారత్ ఫుట్‌బాల్ జట్టు గెలుపొందింది. గ్రూప్ బీ యొక్క మొదటి ఆటలో భారత్ మూడు పాయింట్లను నమోదు చేయడంతో ముహమ్మద్ సుహైల్, చింగాంగ్‌బామ్ శివల్డో సింగ్ రెండు గోల్స్ చేశారు. 31వ నిమిషంలో సుహైల్ అద్భుతమైన సోలో స్ట్రైక్‌తో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, సయ్యద్ మహమూద్ అల్మూసావి ఆఫ్‌సైడ్ కారణంగా గోల్ చేయకపోవడంతో, బహ్రెయిన్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. చివరి నిమిషంలో శివల్డో చేసిన గోల్‌తో భారత్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. కాగా బ్లూ కోల్ట్స్ ఈ టోర్నమెంట్‌కు ఎప్పుడూ అర్హత సాధించలేకపోయింది. చరిత్ర సృష్టించే ప్రతిభ ఉన్న భారత జట్టుకు ఇది జీవితకాల అవకాశం. గ్రూప్ విజేతలు మరియు 11 గ్రూపుల నుండి ఉత్తమంగా రెండవ స్థానంలో నిలిచిన నాలుగు జట్లు ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ 2026కి అర్హత సాధిస్తాయి. సౌదీ అరేబియా ఇప్పటికే ఆతిథ్య దేశంగా టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో మిగిలిన 15 స్థానాల కోసం మొత్తం 44 జట్లు పోటీపడుతున్నాయి, ఒక్కొక్కటి నాలుగు గ్రూపులుగా విభజించబడ్డాయి.

## జీఎస్టీ మార్పులు రియాల్టీ, నిర్మాణరంగాలకు ఊతం!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ ప్రకటించిన రెండు శ్లాబుల నిర్ణయం రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని రియాల్టీ రంగ అంచనా. నిర్మాణరంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40నుంచి 45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని, దాంతో గృహాలను కొనుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హీరానందాని గ్రూప్, నరేడ్కో నేషనల్ చైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. 'అందరికీ గృహనిర్మాణం' అనే ప్రభుత్వ కల సాకారానికి ఊతమిస్తుందని తెలిపారు. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి దేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి అభిప్రాయలను వ్యక్తం చేస్తూ, నరేడ్కో జాతీయ అధ్యక్షుడు జీ హరిబాబు మాట్లాడుతూ జీఎస్టీ హేతుబద్ధీకరించడం రియల్ ఎస్టేట్,నిర్మాణరంగం, అనుబంధ రంగాల పరిశ్రమలకు ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు.

## మారుతి సరికొత్త 'విక్టోరిస్'

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త 'విక్టోరిస్' మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది.

## జీఎస్టీతో ఇవి కార్ల సేల్స్‌కు బూస్టప్..!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్‌శ్లాబ్‌ల హేతుబద్దీకరణతో విద్యుత్ కార్లకు మంచి మద్దతు లభించింది. దీనివల్ల ఇఎంఐల భారం కూడా తగ్గుతుందని, కార్ల మొత్తం విలువలపై విధించే జీఎస్టీ కూడా ఐదుశాతానికి కుదించడంతో దేశంలో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెంచే లక్ష్యంతోనే కేంద్రం ఈనిర్ణయం తీసుకుందని అంచనా. ప్రస్తుతం 18శాతం ఉన్న జీఎస్టీని ఇకపై ఐదుశాతానికి తెచ్చారు. అయితే చిన్న స్థాయి పెట్రోలు డీజిల్‌కార్లనుంచి పోటీ మాత్రం తప్పదన్న అంచనాలున్నాయి. ఈకార్లకు 18శాతం జీఎస్టీ అమలవుతోంది. జీఎస్టీ మండలి సమావేశానికి ముందు విద్యుత్‌కార్లు 20 లక్షలు, 40 లక్షలు పైబడిన వాటికి 18శాతం ఉంటుందని, 40లక్షల కార్లకు 28శాతం ఉంటుందన్న అంచనాలు వెలువడ్డాయి. అయితే అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూ ఈవీ పరిశ్రమకు మద్దతిస్తూ ఐదుశాతానికి తెచ్చింది. ఈవీకార్లపై ఐదుశాతం జీఎస్టీని వసూలు చేయడం అనేది కర్బన ఉద్గారాలను తగ్గించేదిశగా కేంద్రం వెళుతోందని తెలుస్తున్నదని, ఇది స్వాగతించాల్సిన తరుణమని టాటా ప్యాసింజర్‌విద్యుత్‌కార్ల విభాగం ప్రెసిడెంట్ శైలేష్‌చంద్ర అన్నారు. మహీంద్ర మహీంద్ర ఈడీ సిఇఒ రాజేష్ జెజూరికర్ మాట్లాడుతూ ఐదుశాతం జీఎస్టీ ఆమోదనీయ నిర్ణమని అన్నారు. భారత విద్యుత్ ఆటోమొబైల్ డివిజన్‌కు ఈ నిర్ణయం ఇపుడు ఎంతో అవసరం అని ప్రభుత్వం ఈదిశగానే నిర్ణయించిందన్నారు. నిజానికి టాటామోటార్స్,వమీంద్ర అండ్ మహీంద్రాలే దేశంలో ఈవీఇకార్ల ఉత్పత్తిలో ముందున్నాయి. అయితే లగ్జరీ కార్ల తయారీ సంస్థలు వోల్వో కార్ ఇండియా జ్యోతి మల్హోత్ర మాట్లాడుతూ ఈవీ విభాగంలో ఐదుశాతం జీఎస్టీ విధింపు అనేది విద్యుత్ ఇంధనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లయిందన్నారు.



వాణిజ్యం

## దీపావళి కొనుగోళ్లకు కేంద్రం జీఎస్టీ గిఫ్ట్!

**ముంబయి,సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణతో రానున్న దీపావళి సామాన్లు అందుబాటుధరల్లోకి వస్తాయని ట్రేడర్లఅంచనా. ఇక పండగ విక్రయాలు కొంతమేర ఊపందుకుంటాయని అంచనా. ప్రత్యేకించి మిఠాయి బాక్సులు, పూజా సామగ్రినుంచి ఆభరణాలు, వంటింటి సామాన్లు కార్లు ఇలా ఒకటేమిటి దీపావళి షాపింగ్‌కార్ట్‌లో అన్నీ కూడా కొంత ధరలు తగ్గుతాయని అంచనా. జీఎస్టీ మండలి ప్రకటించిన జీఎస్టీ 2.0 సంస్కరణలు పన్నుల వలయాన్ని మరింత సులభతరంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే దీపావళి గిఫ్ట్ అనే బడా పారిశ్రామికవేత్తలు కూడా పేర్కొంటున్నారు. కేవలం రెండే రెండు శ్లాబ్‌లు అంటే ఐదు, 18శాతం మాత్రమే ఉంటాయి. 40శాతం మాత్రం విలాసవస్తువులకోసం కొత్తశ్లాబ్ సృష్టించారు. దీపావళి బాస్కెట్‌లో మిఠాయిలు, పండుగ తినుబండారాలు మరింత చౌక అవుతాయి. యుహెచ్‌టి పాలు, పన్నీరుపై జీఎస్టీ తొలగించగా వెన్న, నెయ్యి, జున్ను వంటి వాటిని 14నుంచి ఐదుశాతానికి తెచ్చారు. ఇక తీపితినుబండారాలు, కన్ఫెక్షనరీ ఉత్పత్తులు,చాకొలేట్లు, కోకో ఆధారిత ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్‌లు గతంలో 18శాతం ఉంటే ఇపుడు ఐదుశాతానికి వచ్చాయి. ఐస్‌క్రీమ్, ఇతర శీతల ఉత్పత్తులుకూడా ఐదుశాతానికి వచ్చాయి. స్నాక్స్, నమ్‌కీన్స్ భుజియా, మిక్సర్లు, పాస్తా, బిస్కట్లు, కేకులు, పాస్ట్రీస్, బేకరీ ఉత్పత్తులు అన్నీ కూడా ఐదుశాతం కిందకే వచ్చాయి. డ్రైఫ్రూట్స్ అంటే ఆలమండ్స్, పిస్థాచియోస్, క్యాష్యూస్, డ్రైడ్ ఫిగ్స్, డేట్స్, సిట్రస్ పండ్లు 12శాతం కాకుండా ఐదుశాతానికి వచ్చాయి. పండ్ల రసాలు, జామ్‌లు, స్క్వాష్‌లు, కొబ్బరినీళ్లు వంటి కూడా ఐదుశాతానికి వచ్చాయి. కొవ్వొత్తులు, చేతితయారీ కొవ్వొత్తులు, హరికేన్ లాంటర్లు, ఇతర లైటింగ్ ఉత్పత్తులు కూడా ఐదుశాతానికి చేరాయి. చెక్క, రాయి, ఇత్తడి, సిరమిక్, గ్లాస్, ఇతర లోహ విగ్రహాలు, సుందరీకరణ ఉత్పత్తులుకూడా ఐదుశాతంలోనే ఉన్నాయి. ఇక కాస్మెటిక్స్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు సబ్బులు, షాంపూలు, హెయిరాయిల్, టూత్‌పేస్ట్, టాల్కమ్ పౌడర్, షేవింగ్‌క్రీమ్‌లపై ఐదుశాతం జీఎస్టీమాత్రమే ఉంటుంది.

## జీఎస్టీ మార్పులు స్వాగతించిన కార్పొరేట్ దిగ్గజాలు



**ముంబయి, సెప్టెంబరు 4:** ప్రధాని మోదీ ప్రకటించిన దీపావళి కానుక అద్భుతంగా ఉందని, ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి కానుక అని దిగ్గజ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కొనియాడారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి గిఫ్ట్. నిత్యావసర వస్తువులు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు చెందిన పరికరాలపై జీఎస్టీ తగ్గింది. ఇప్పుడు కిరాణ సామగ్రి తక్కువగా దొరుకుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చు చాలా వరకు తగ్గుతుంది. విద్య అందుబాటు ధరలో లభిస్తుంది. రైతులకు మద్దతు లభిస్తుంది. మొత్తంగా తదుపరి జీఎస్టీ అంటే జీవన సౌలభ్యం + ఆర్థిక వ్యవస్థకు ఊతం అని హర్ష్ గోయెంకా పోస్ట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సైతం స్పందించారు. వేగవంతమైన సంస్కరణల వినియోగం, పెట్టుబడులు వృద్ధికి మార్గాలు. వీటి ద్వారా ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తుంది. ప్రపంచ వేదికలపై భారత దేశ స్వరం ఎక్కువగా వినిపిస్తుంది. ఈ సందర్భంగా లే.. మేలుకో గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు అనే స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకోవాలి. దయచేసి మరిన్ని సంస్కరకణలు తీసుకురండి అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఆటోమొబైల్ రంగానికి మంచి ఊతం లభిస్తుందని, జీఎస్టీ తగ్గింపులతో విద్యుత్‌కార్ల కొనుగోళ్లకూడా పెరుగుతాయని మహీంద్ర అంచనావేసారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps